# మనస్పూర్వక జ్ఞాని లేదా స్నేహి అవ్వండి మరియు లీకేజీని బంద్ చేయండి .... 6-1-88

సదా యోగియై, సాధనా స్థితి ద్వారా సాధానాలను కార్యంలోకి తీసుకువచ్చే పరమాత్మ స్నేహి పిల్లలతో స్నేహ సాగరుడైన బాప్‌దాదా అన్నారు :-

ఈరోజు స్నేహ సాగరుడైన బాప్‌దాదా తన స్నేహి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈ ఆత్మిక స్నేహం, పరమాత్మ స్నేహం నిస్వార్ధమైన, సత్యమైన స్నేహం. సత్యమైన మనస్సు యొక్క స్నేహం మిమ్మలందరినీ కల్పమంతా స్నేహిగా చేస్తుంది. ఎందుకంటే పరమాత్మ స్నేహం ఆత్మిక స్నేహం మరియు అవినాశి స్నేహం - ఈ స్నేహమే బ్రాహ్మణ జీవితానికి పునాది. ఆత్మిక స్నేహం యొక్క అనుభూతి లేకపోతే బ్రాహ్మణ జీవితం యొక్క సత్యమైన ఆనందం ఉండదు. పరమాత్మ స్నేహం ఎటువంటి పతిత ఆత్మను అయినా పరివర్తన చేసే అయస్కాంతం అంటే పరివర్తన అవ్వడానికి సహజ సాధనం. అధికారిగా చేసేటందుకు, ఆత్మిక నషాను అనుభవం చేసేటందుకు సాధనం - స్నేహం. స్నేహం ఉంటే బ్రాహ్మణ జీవితం రమణీయంగా ఉంటుంది. స్నేహం లేకపోతే బ్రాహ్మణ జీవితం ఎండిపోయినట్లుగా, నీరసంగా, శ్రమగా ఉంటుంది. పరమాత్మ స్నేహం మనస్పూర్వక స్నేహం. లౌకిక స్నేహం మనస్సుని ముక్కముక్కలుగా చేస్తుంది ఎందుకంటే పంచబడుతుంది కనుక, అనేకులతో స్నేహం జోడించవలసి ఉంటుంది. కానీ అలౌకిక స్నేహం మనస్సు యొక్క అనేక ముక్కలను కలిపేది. ఒక్క బాబాతో స్నేహం చేస్తే సర్వుల సహయోగిగా స్వతహాగానే అయిపోతారు; ఎందుకంటే బాబా బీజం. బీజానికి నీరు వేయటం ద్వారా ప్రతి ఆకుకి స్వతహాగానే లభిస్తుంది, ఆకు ఆకుకి నీరు వేయవలసిన అవసరం లేదు అదేవిధంగా ఆత్మిక తండ్రితో స్నేహం జోడించటం అంటే సర్వుల స్నేహిగా అవ్వటం. అందువలన మనస్సు ముక్కముక్కలుగా అవ్వదు. స్నేహం ప్రతి కార్యాన్ని సహజం చేస్తుంది అంటే శ్రమ నుండి విడిపిస్తుంది. ఎక్కడ స్నేహం ఉంటుందో అక్కడ స్మృతి స్వతహాగా మరియు సహజంగానే వస్తుంది. స్నేహిని మర్చిపోవటం కష్టమనిపిస్తుంది, గుర్తు చేసుకోవటం కష్టం అనిపించదు. జ్ఞానం అనగా తెలివి ఎంతగా బుద్ధిలో ఉన్నా కానీ యధార్ధ జ్ఞానం అంటే స్నేహ సంపన్న జ్ఞానం. జ్ఞానం ఉండి స్నేహం లేకపోతే అది సారంలేని జ్ఞానం. స్నేహం సర్వ సంబంధాలను మనస్సుతో అనుభవం చేయిస్తుంది. కేవలం జ్ఞాని అయిన వారు బుద్ధితో జ్ఞాపకం చేస్తారు, స్నేహి అయిన వారు మనస్సుతో జ్ఞాపకం చేస్తారు. బుద్ధి ద్వారా జ్ఞాపకం చేసేవారికి స్మృతిలో, సేవలో, ధారణలో శ్రమ చేయవలసి ఉంటుంది. వీరు శ్రమ అనే ఫలాన్ని తింటారు, వారు ప్రేమ ఫలాన్ని తింటారు. ఎక్కడ స్నేహం ఉండదో, కేవలం బుద్ధి యొక్క జ్ఞానం మాత్రమే ఉంటుందో అక్కడ జ్ఞానం యొక్క విషయాలలో కూడా ఎందుకు, ఏమిటి, ఏవిధంగా... ఇలా బుద్ధి యుద్ధం చేస్తూ ఉంటుంది ఇలా తమతో తాము యుద్ధం చేస్తూనే ఉంటారు. వ్యర్ధ సంకల్పాలు ఎక్కువ నడుస్తాయి. ఎక్కడైతే ఎందుకు, ఏమిటి అనేవి ఉంటాయో అక్కడ ఎందుకు అనే విషయం యొక్క క్యూ ఉంటుంది. ఎక్కడ స్నేహం ఉంటుందో అక్కడ యుద్ధం ఉండదు; లవలీనమై ఉంటారు. ఎవరితో మనస్పూర్వక స్నేహం ఉంటుందో వారి యొక్క ఏ విషయంలోను ఎందుకు, ఏమిటి... అనే ప్రశ్నలు రావు. ఎలాఅయితే దీపపు పురుగు దీపం యొక్క స్నేహంలో బలిహారం అయిపోతుంది, ఎందుకు,

Created by Universal Document Converter

ఏమిటి అనదు. అలాగే పరమాత్మ స్నేహి ఆత్మలు స్నేహంలో లీనమై ఉంటారు. కొంతమంది పిల్లలు బాబాతో ఆత్మిక సంభాషణ చేస్తూ ఫిర్యాదు చేస్తున్నారు - బుద్ధిలో జ్ఞానం అయితే ఉంది, బ్రాహ్మణులుగా కూడా అయిపోయాం, బాబా యొక్క పూర్తి పరిచయాన్ని కూడా తెలుసుకున్నాం, సంబంధాల గురించి కూడా తెలుసు, రచయిత మరియు రచన యొక్క జ్ఞానం అంతా ఉంది అయినా కానీ స్మృతి సహజంగా ఎందుకు అనిపించటం లేదు? స్మృతి అనేది కష్టంగా ఎందుకు వస్తుంది? స్మృతి నిరంతరం ఎందుకు ఉండటం లేదు? మాటిమాటికి స్మృతిని ఎందుకు మర్చిపోతున్నాం? దీనికి కారణం - జ్ఞానం కేవలం బుద్ధి వరకే ఉంది, జ్ఞానంతో పాటు మనస్సు యొక్క స్నేహం తక్కువగా ఉంది. బుద్ధి పూర్వక స్నేహిలు. నేను బాబా సంతానాన్ని, బాబా తండ్రి, దాత, విధాత... ఇలా బుద్ధి పూర్వక జ్ఞానం ఉంది. కానీ జ్ఞానం మనస్సులో లీనం అయినప్పుడు జ్ఞానం మరియు స్నేహం కలిసిపోతాయి. స్నేహానికి గుర్తుగా దేనిని చూపిస్తారు? హృదయాన్ని చూపిస్తారు. జ్ఞానం అనేది బీజం కానీ స్నేహం అనేది నీరు. బీజానికి నీరు అందకపోతే ఫలాన్నివ్వదు. అదేవిధంగా జ్ఞానం ఉంది కానీ మనస్సు యొక్క స్నేహం లేకపోతే ప్రాప్తి అనే ఫలం లభించదు. అందువలనే శ్రమ అనిపిస్తుంది. స్నేహం అంటే సర్వ ప్రాప్తుల యొక్క, సర్వ అనుభవాల యొక్క సాగరంలో మునిగిఉండటం. లౌకిక ప్రపంచంలో కూడా చూడండి - స్నేహంతో ఇచ్చిన చిన్న బహుమతి కూడా ఎంత ప్రాప్తిని అనుభవం చేయిస్తుంది! స్వార్ధ సంబంధంతో ఇచ్చి పుచ్చుకుంటే కోటి రూపాయలు ఇచ్చినా కానీ కోటి లభించినా కానీ సంతుష్టత ఉండదు. ఇది అవ్వాలి, అలా చేయాలి అని ఏదో లోటు అనిపిస్తుంది. ఈరోజుల్లో చాలా ఖర్చు పెట్టి ఎంత షో చేస్తున్నారు అయినా కానీ స్నేహం సమీపంగా వస్తుందా లేక దూరం అయిపోతుందా? కోటి రూపాయలు ఇచ్చి పుచ్చుకోవటం కూడా ఇంత సుఖాన్ని అనుభవం చేయించలేదు. కానీ మనస్సు యొక్క స్నేహంతో కూడిన చిన్న వస్తువు కూడా ఎంత సుఖాన్ని అనుభవం చేయిస్తుంది? ఎందుకంటే మనస్పూర్వక స్నేహంలో లెక్కలఖాతా ఉండదు. దానిలో అయితే లెక్కలఖాతా ఎక్కువ ఉంటుంది. మనస్పూర్వక స్నేహం వెనుకటి లెక్కలఖాతాను పూర్తి చేస్తుంది. స్నేహం అనేది ఇటువంటి విశేష అనుభూతి. కనుక మిమ్మల్ని మీరు అడగండి - జ్ఞానంతో పాటు మనస్సు యొక్క స్నేహం కూడా ఉందా? మనస్సులో లీకేజ్ లేదు కదా? లీకేజ్ ఉంటే ఏమవుతుంది? ఒక్క బాబాతో తప్ప దేనితోనైనా సంకల్పమాత్రంగానైనా స్నేహం ఉంటే అంటే వ్యక్తితో లేదా వైభవంతో అయినా, వ్యక్తి అంటే శరీరంతోనైనా, వారి విశేషత వలన అయినా, హద్దులోని ప్రాప్తి ఆధారంగా అయినా స్నేహం ఉండకూడదు. అసలు ఆ విశేషత ఇచ్చినది ఎవరు? ప్రాప్తినిచ్చినది ఎవరు? ఏ రకంగానైనా స్నేహం అంటే తగుల్పాటు సంకల్పమాత్రంగా లేదా వాణి మాత్రంగా లేదా కర్మమాత్రంగా ఉన్నా దానినే లీకేజ్ అని అంటారు. కొంతమంది పిల్లలు చాలా అమాయకత్వంతో అంటున్నారు - తగుల్పాటు లేదు కానీ మంచిగా అనిపిస్తుంది, కోరుకోవటం లేదు కానీ గుర్తు వస్తున్నారు. తగుల్పాటుకి గుర్తు ఏమిటంటే సంకల్పం, మాట మరియు కర్మలో లొంగుపాటు. ఈ లీకేజ్ కారణంగానే శక్తి పెరగటం లేదు. శక్తిశాలిగా లేని కారణంగా బాబాని స్మృతి చేయడానికి శ్రమ పడుతున్నారు. శ్రమిస్తున్న కారణంగా సంతుష్టత ఉండటం లేదు. ఎక్కడైతే సంతుష్టత లేదో అక్కడ ఇప్పుడిప్పుడే స్మృతి యొక్క అనుభూతిలో నిమగ్నమై ఉంటారు, ఇప్పుడిప్పుడే మరలా బలహీనం అయిపోతారు. ఎందుకంటే లీకేజ్ కారణంగా శక్తి కొద్దికాలానికి నిండుతుంది, సదా ఉండటం లేదు. అందువలన సహజ నిరంతర యోగి

Created by Universal Document Converter

కాలేకపోతున్నారు. కనుక పరిశీలించుకోండి - ఏ వ్యక్తి లేదా వైభవంపై తగుల్పాటు లేదు కదా? అంటే లీకేజ్ లేదు కదా? ఈ లీకేజ్ లవలీన స్థితిని అనుభవం చేయించదు. వైభవాలను ఉపయోగించుకోండి కానీ యోగియై ఉపయోగించుకోండి. వేటినైతే మీరు విశ్రాంతి సాధనాలుగా భావిస్తున్నారో అవి మీ మనస్సుని అవిశ్రాంతిగా చేయకూడదు. ఎందుకంటే కొంతమంది పిల్లలు వైభవాలకు వశం అయిపోయి మనస్సు యొక్క తగుల్పాటుని తెలుసుకోలేకపోతున్నారు. మనం హఠయోగులం కాదు కదా, రాజయోగులం అని రాయల్‌గా చెప్తున్నారు. సహజ యోగిగా అవ్వటం మంచిదే కానీ యోగులేనా? మరయితే అవి బాబా స్మృతిని అలజడిలోకి తీసుకువస్తుంటే అంటే తమ వైపుకి ఆకర్షించుకుని, లొంగదీసుకుంటుంటే యోగియై ఉపయోగించుకున్నట్లు కాదు కదా! ఎందుకంటే బాబా వారిగా అయిన కారణంగా సమయానుసారంగా ప్రకృతి దాసి అయిపోతుంది అంటే వైభవాల యొక్క, సాధనాల యొక్క ప్రాప్తి పెరిగిపోతూ ఉంది. 18-19 సం॥ల నుండి ఎన్ని ప్రాప్తించాయి! విశ్రాంతి సాధనాలు ఉన్నీ పెరిగిపోతున్నాయి. కానీ బాబా వారిగా అయిన దానికి ఫలంగా లభించిన ప్రాప్తులు ఇవి; కనుక ఫలాన్ని తింటూ బీజాన్ని మర్చిపోకూడదు. మరి కొంచెం సమయం ఈ సాధనాలు పెరుగుతాయి కానీ విశ్రాంతిగా ఉంటూ రాముడిని మర్చిపోకండి. సత్యమైన సీతగా ఉండాలి. మర్యాద అనే రేఖ నుండి సంకల్పమాత్రంగా వ్రేలు అయినా బయటకి రాకూడదు. ఎందుకంటే సాధన లేకుండా ఈ సాధనాలను ఉపయోగించుకుంటే ఇవి బంగారు జింక వలె అయిపోతాయి. అందువలన వ్యక్తి మరియు వైభవం యొక్క తగుల్పాటు మరియు లొంగుబాటు నుండి సదా మిమ్మల్ని మీరు రక్షణగా ఉంచుకోవాలి. లేకపోతే బాబాకి స్నేహిగా అవ్వడానికి బదులు, సహజయోగిగా అవ్వడానికి బదులు ఒకొక్కసారి సహయోగి, ఒకొక్కసారి సహజయోగి ఒకొక్కసారి వియోగి ఇలా రెండింటినీ అనుభవం చేసుకుంటారు. ఇప్పుడే స్మృతి, ఇప్పుడే ఫిర్యాదు ఇలాంటి అనుభూతిలో ఉంటారు మరియు ఫిర్యాదులు కూడా ఎప్పుడూ పూర్తి అవ్వవు. వ్యక్తి మరియు వైభవాలపై తగుల్పాటుకి గుర్తు ఒకటి చెప్పాను అది ఏమిటంటే ఒకొక్కసారి సహజయోగి, ఒకొక్కసారి యోగి, ఒకొక్కసారి ఫిర్యాదు. మరొక గుర్తు ఏమిటంటే ఇటువంటి ఆత్మకి అన్నీ ప్రాప్తిస్తాయి, సాధనాలు, సహయోగం, స్నేహం అన్నీ లభిస్తాయి కానీ లీకేజ్ గల ఆత్మ అవన్నీ ప్రాప్తిస్తున్నా కానీ ఎప్పుడూ కూడా సంతుష్టంగా ఉండదు. వారి నోటి నుండి సదా ఏదొక రకమైన అసంతుష్టత యొక్క మాటలు అనుకోకుండానే వచ్చేస్తూ ఉంటాయి. వీరికి చాలా లభించింది, వీరిలా మరెవ్వరికీ లభించలేదు అని వారిని చూసి ఇతరులు అనుకుంటారు కానీ ఆ ఆత్మ మాత్రం సదా స్వయం యొక్క అప్రాప్తి, దుఃఖాన్ని వర్ణిస్తూ ఉంటుంది. వీరిలాంటి సుఖీలు ఎవరూ లేరు అని ఇతరులు అంటారు కానీ వారు మాత్రం నాలాంటి దుఃఖీలు ఎవరూ లేరు అని అంటారు. ఎందుకంటే వారు గ్యాస్ బుడగ లాంటివారు. గ్యాస్ నిండుగా ఉన్నప్పుడు పైకి ఎగురుతూ ఉంటారు గ్యాస్ అయిపోతే పడిపోతారు. అలా ఎగరటం చూస్తే చాలా అందంగా ఉంటుంది కానీ అల్పకాలికంగానే. వారు ఎప్పుడూ కూడా తమ భాగ్యంతో సంతుష్టంగా ఉండరు. సదా ఏదొక దానిని తమ భాగ్యం యొక్క అప్రాప్తికి నిమిత్తంగా చేస్తూ ఉంటారు. వీరు ఇలా చేస్తున్నారు, వారు అలా చేస్తున్నారు అందువలనే నాకు భాగ్యం లేదు అని అంటారు. భాగ్యాన్ని తయారు చేసేవారు స్వయం భాగ్యవిధాత. ఎక్కడైతే భాగ్యవిధాత భాగ్యాన్ని తయారు చేస్తున్నారో ఆ పరమాత్మ శక్తి ముందు ఆత్మ యొక్క శక్తి భాగ్యాన్ని కదపలేదు. ఇవన్నీ సాకులు. ఎగిరే కళ

Created by Universal Document Converter

యొక్క ఆట రాదు కానీ సాకులు మాత్రం చాలా చెప్తారు. దీనిలో అందరూ తెలివైనవారు. అందువలన పరిశీలించుకోండి - స్నేహంతో తగుల్పాటు ఉన్నా లేక లెక్కలఖాతా పూర్తి చేసుకునే కారణంగా తగుల్పాటు ఉన్నా పరిశీలించుకోండి.

ఎవరిపైనైనా ఈర్ష్య లేదా అసూయ ఉంటే అక్కడ కూడా తగుల్పాటు ఉంటుంది. మాటిమాటికీ వారే గుర్తు వస్తూ ఉంటారు. బాబాని జ్ఞాపకం చేయడానికి యోగంలో కూర్చుంటారు కానీ అసూయ, ఈర్ష్య ఉన్న ఆత్మ గుర్తు వస్తూ ఉంటుంది. నేను స్వదర్శన చక్రధారిని అని అనుకుంటారు కానీ తిరిగేది పరదర్శనచక్రం. కనుక రెండు రకాల తగుల్పాటు కూడా క్రిందకి తీసుకువచ్చేస్తుంది. అందువలన రెండింటినీ పరిశీలించుకోండి. మామూలుగా అయితే నేను చాలా మంచివాడిని, కేవలం ఈ ఒక్క విషయమే ఇలా ఉంది, దీనిని నీవే తొలగించు అని బాబా ముందు కోరుతూ ఉంటారు. లెక్కలఖాతా తయారుచేసుకుంది మీరు, దానిని పూర్తి చేయాల్సింది నేనా అని బాప్‌దాదా నవ్వుకుంటూ ఉంటారు. పూర్తి చేయించు అనటం సరైనదే కానీ పూర్తి చేయి అనే విషయం సరైనది కాదు. తయారు చేసుకునే సమయంలో బాబాని మర్చిపోయారు కానీ సమాప్తం చేసుకునే సమయంలో బాబా, బాబా అని అంటున్నారు. చేసి చేయించేవారు చేయించేటందుకు బంధింపబడి ఉన్నారు కానీ చేయాల్సింది మాత్రం మీరే. అయితే విన్నారా, పిల్లల యొక్క ఏమేమి సమాచారాలు బాప్‌దాదా చూస్తూ ఉంటారో! సారం ఏమయ్యింది? నిస్సారమైన జ్ఞానిగా అవ్వకండి, బుద్ధి పూర్వక జ్ఞానిగా అవ్వకండి. మనస్పూర్వక జ్ఞానిగా మరియు స్నేహిగా అవ్వండి మరియు లీకేజ్‌ని పరిశీలించుకోండి. అర్థమైందా? జనవరి 18 రాబోతుంది కదా! అందువలన ముందుగానే స్మృతి ఇప్పిస్తున్నాను అప్పుడు జనవరి 18 రోజుని సమర్థరోజుగా జరుపుకోగలరు. అర్థమైందా? కేవలం బ్రహ్మాబాబా యొక్క జీవిత చరిత్ర చెప్పి జరుపుకోవటం కాదు సమాన జీవితాన్ని తయారుచేసుకునే విధంగా జరుపుకోవాలి. మంచిది.

**సదా వ్యక్తి మరియు వైభవాల తగుల్పాటు నుండి అతీతంగా ఉండేవారికి, బాబా స్నేహంలో లీనమైపోయిన వారికి, సదా యథార్థ జ్ఞానం మరియు మనస్పూర్వక స్నేహం రెండింటి యొక్క కంబైండ్ స్థితిని అనుభవం చేసుకునేవారికి, సదా యోగియై సాధనా స్థితిలో స్థితులై సాధానాలను ఉపయోగించుకునేవారికి, సదా స్నేహి, మనస్సులో లీనం అయిపోయిన పిల్లలకు మనోభిరాముడైన బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మననం చేసే విధి మరియు మననశక్తిని పెంచుకునే యుక్తులు....10-1-88

**ప్రతి ఒక బిడ్డ యొక్క బుద్ధి రూపి జోలెను జ్ఞానరత్నాలతో నింపే సాగరుడైన బాప్‌దాదా తన జ్ఞానీ ఆత్మలైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-**

ఈరోజు సాగరుడు అయిన బాప్‌దాదా తన అమూల్య రత్నాలను కలుసుకునేటందుకు వచ్చారు, ప్రతి ఒక శ్రేష్టాత్మ ఎన్ని జ్ఞానరత్నాలను జమ చేసుకున్నది అంటే జీవితంలో ధారణ చేసింది? అనేది చూస్తున్నారు. ఒక్కొక్క జ్ఞానరత్నం కోటానుకోట్ల కంటే ఎక్కువ విలువైనది. కనుక

Created by Universal Document Converter

ఆలోచించండి! ఆది నుండి ఇప్పటి వరకు ఎన్ని జ్ఞానరత్నాలు లభించాయి! సాగరుడైన బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క బుద్ధి రూపి జోలెలో అనేకానేక రత్నాలను నింపేశారు. పిల్లలందరికీ ఒకేసారి, ఒకేవిధంగా జ్ఞానరత్నాలను ఇచ్చారు. కానీ ఈ జ్ఞానరత్నాలను ఎంతగా స్వయం పట్ల లేదా ఇతరాత్మల పట్ల కార్యంలో ఉపయోగిస్తారో అంతగా ఈ రత్నాలు వృద్ధి అవుతాయి. బాప్‌దాదా చూస్తున్నారు - బాబా అయితే అందరికీ సమానంగా ఇచ్చారు కానీ కొంతమంది పిల్లలు రత్నాలను పెంచుకున్నారు మరికొంతమంది  పెంచుకోలేదు. కొందరు నిండుగా ఉన్నారు, కొంతమంది తరగని సంపన్నులుగా ఉన్నారు, కొంతమంది సమయానుసారం కార్యంలో ఉపయోగిస్తున్నారు, కొంతమంది సదా కార్యంలో ఉపయోగించి ఒకటికి కోటానుకోట్ల రెట్లు పెంచుకుంటున్నారు, కొంతమంది ఎంతగా కార్యంలో ఉపయోగించాలని అనుకుంటున్నారో అంతగా ఉపయోగించలేక పోతున్నారు. అందువలన రత్నాల విలువను ఎంతగా గ్రహించాలో అంతగా గ్రహించలేకపోతున్నారు. లభించిన వాటిని బుద్ధిలో అయితే ధారణ చేసారు కానీ కార్యంలోకి తీసుకురావటం ద్వారా ఏదైతే సుఖం, సంతోషం, శకి,శాంతి మరియు నిర్విఘ్నస్థితి యొక్క ప్రాప్తి యొక్క అనుభూతి అవ్వాలో అది అవ్వటం లేదు. దీనికి కారణం - మననశక్తి యొక్క లోపం. ఎందుకంటే మననం చేయటం అంటే జీవితంలో నింపుకోవటం, ధారణ చేయటం. మననం చేయకపోవటం అంటే కేవలం బుద్ధి వరకే ధారణ చేయటం. వారు జీవితంలో ప్రతి కార్యంలో, ప్రతి కర్మలో  స్వయం పట్ల అయినా లేదా ఇతరాత్మల పట్ల అయినా ఉపయోగిస్తారు. కానీ రెండవవారు కేవలం బుద్ధిలో స్మృతి ఉంచుకుంటారు అంటే ధారణ చేస్తారు.

ఎలా అయితే ఏ స్థూల ఖజానాను అయినా కేవలం ఇనుప పెట్టెలో లేదా లాకర్‌లో పెట్టేసి సమయానికి లేదా సదా వాటిని ఉపయోగించకపోతే సంతోషం అనేది ఉండదు. మా దగ్గర ఉన్నాయి అని కేవలం మనస్సులో ధైర్యంగా ఉంటుంది. వృద్ధి ఉండదు, అనుభూతి ఉండదు. అదేవిధంగా జ్ఞానరత్నాలను కూడా కేవలం బుద్ధిలో ధారణ చేసారు, స్మృతి ఉంచుకున్నారు,  పాయింట్ చాలా బావుంది అని నోటితో వర్ణన చేసారు, ఇలా కొద్ది సమయం మంచి పాయింట్ యొక్క మంచి నషా ఉంటుంది కానీ జీవితంలోకి లేదా ప్రతి కర్మలోకి ఆ జ్ఞానరత్నాలను తీసుకురావాలి. ఎందుకంటే జ్ఞానం అంటే రత్నాలు  జ్ఞానం అంటే ప్రకాశం, జ్ఞానం అంటే శక్తి కూడా అందువలన ఈ విధితో కర్మలోకి తీసుకురాకపోతే అది పెరగదు మరియు అనుభూతి అవ్వదు. జ్ఞానం అంటే చదువు కూడా, జ్ఞానం అంటే యుద్ధంలో ఉపయోగపడు శ్రేష్ఠ శస్త్రం కూడా! ఇదీ జ్ఞానం యొక్క విలువ. విలువను తెలుసుకోవటం అంటే కార్యంలో ఉపయోగించటం మరియు ఎంతెంతగా కార్యంలో ఉపయోగిస్తారో అంత శక్తిని అనుభవం చేసుకుంటారు. ఎలా  అయితే  శస్త్రాన్ని  సమయానికి ఉపయోగించకపోతే ఆ శస్త్రం పనికిరాకుండా పోతుంది అంటే దానికి ఎంత విలువ ఉండాలో అంత విలువ ఉండదు. అలాగే జ్ఞానం కూడా శస్త్రం. ఒకవేళ మాయాజీత్ అయ్యే సమయంలో ఈ శస్త్రాన్ని కార్యంలో ఉపయోగించకపోతే దానికి ఉన్న విలువని తక్కువ చేసినట్లే ఎందుకంటే దాని ద్వారా లాభం పొందలేదు. లాభం పొందటం అంటే  విలువనివ్వటం. జ్ఞానరత్నాలు అందరి దగ్గర ఉన్నాయి ఎందుకంటే అధికారులు. కానీ నిండుగా ఉండటంలో నెంబర్‌వారీగా ఉన్నారు. ముఖ్య కారణం చెప్పాను కదా - మననశక్తి యొక్క లోపం. మననశక్తి బాబా యొక్క ఖజానాను మన ఖజానాగా అనుభవం చేయించడానికి ఆధారం. ఎలా అయితే స్థూల ఖజానాన్ని

Created by Universal Document Converter

అరిగించుకోవటం ద్వారానే రక్తం తయారవుతుంది. ఎందుకంటే భోజనం అనేది వేరు, దానిని మీరు ఎప్పుడైతే అరిగించుకుంటారో అది రక్తం రూపంలో మీదిగా అయిపోతుంది. అలాగే మననశక్తి ద్వారా బాబా ఖజానా మీ ఖజానాగా – ఇది మన అధికారం, మన ఖజానా అని అనుభవం అవుతుంది. బాప్‌దాదా మొదటి నుండి చెప్తూ వచ్చారు – మీరు త్రాగితేనే నషా ఎక్కుతుంది అంటే బాబా యొక్క ఖజానాను మననశక్తి ద్వారా కార్యంలో ఉపయోగించి ప్రాప్తులను అనుభవం చేసుకుంటే నషా ఎక్కుతుంది. వినే సమయంలో నషా ఉంటుంది కానీ సదా ఎందుకు ఉండటంలేదు? దీనికి కారణమేమిటంటే – సదా మననశక్తి ద్వారా మీ సొంతం చేసుకోలేదు. మననశక్తి అంటే సముద్రం యొక్క లోతులకి వెళ్ళి అంతర్ముఖి అయ్యి ప్రతి జ్ఞానరత్నం యొక్క గుహ్యతలోకి వెళ్ళాలి. కేవలం తిరిగి చెప్పటం కాదు (రిపీట్ చేయటం కాదు) కానీ ప్రతి వాక్యం యొక్క రహస్యం ఏమిటి మరియు ప్రతి వాక్యాన్ని ఏ సమయంలో, ఏ విధి ద్వారా కార్యంలో ఉపయోగించాలి, మరియు ప్రతి వాక్యాన్ని ఇతరాత్మల పట్ల సేవలో ఏ విధి ద్వారా కార్యంలో ఉపయోగించాలి – ఇలా నాలుగు రకాలుగా ప్రతి వాక్యాన్ని మననం చేయండి. మననం చేయటంతో పాటు వెనువెంట ప్రత్యక్షంలో ఆ రహస్యం యొక్క రసనలోకి వెళ్ళిపోండి. నషా యొక్క అనుభూతిలోకి రండి. మాయ యొక్క రకరకాల విఘ్నాల సమయంలో లేదా ప్రకృతి యొక్క రకరకాల పరిస్థితుల సమయంలో ఈ పరిస్థితి లేదా విఘ్నాన్ని అనుసరించి నేను మననం చేసిన జ్ఞానరత్నాలు ఉపయోగించి మాయాజీత్‌గా అవుతున్నానా లేదా చేయగలుగుతున్నానా అని చూస్కోండి. ఆ జ్ఞాన రత్నాలు ప్రత్యక్షంలోకి వచ్చాయా అంటే మాయాజీత్ అయ్యారా? లేదా మాయను జయించగలము అని అనుకున్నారే కానీ ఆ సమయంలో శ్రమ చేయవలసి వచ్చిందా లేదా సమయం వ్యర్థంగా పోయిందా? అనేది చూసుకోండి. ఒకవేళ అలా జరిగితే దాని ద్వారా రుజువు అయ్యింది ఏమిటంటే విధి యథార్థంగా లేదు అందువలనే సిద్ధి లభించలేదు. ఉపయోగించే పద్ధతి రావాలి మరియు అభ్యాసం కూడా ఉండాలి. ఎలా అయితే వైజ్ఞానికులు కూడా చాలా శక్తిశాలి బాంబులు తీసుకువెళ్తారు, వీటితో మేము విజయం పొందేస్తాము అని అనుకుంటారు కానీ ఉపయోగించే వారికి ఉపయోగించే పద్ధతి రాకపోతే బాంబు శక్తివంతమైనది అయినప్పటికీ అవి ఎక్కడెక్కడో పడితే వ్యర్థం అయిపోతాయి. దానికి కారణం ఏమి అయ్యింది? ఉపయోగించే పద్ధతి సరిగా లేదు; అదేవిధంగా ఒక్కొక్క జ్ఞానరత్నం చాలా విలువైనది. జ్ఞానరత్నాలు లేదా జ్ఞానశక్తి ముందు పరిస్థితి లేదా విఘ్నం నిలబడలేవు అయినా కానీ విజయీ అవ్వటంలేదంటే ఉపయోగించే విధి రాలేదు అని అర్థం చేస్కోండి. రెండవ విషయం – మననశక్తి యొక్క అభ్యాసం సదా చేయకపోవటం వలన; అభ్యాసం లేకుండా అకస్మాత్తుగా సమయానికి కార్యంలో ఉపయోగించ డానికి ప్రయత్నిస్తున్నారు అందువలన మోసపోతున్నారు. జ్ఞానం బుద్ధిలో ఉండనే ఉంది కనుక సమయానికి ఉపయోగించేస్తాము అనే నిర్లక్ష్యం వచ్చేస్తుంది. కానీ సదాకాలిక అభ్యాసం మరియు చాలా సమయం యొక్క అభ్యాసం కావాలి. లేకపోతే ఆ సమయంలో ఆలోచించేవారికి ఏమి బిరుదు ఇస్తారు? కుంభకర్ణులు. అతను నిర్లక్ష్యంగా ఎలా ఉన్నాడు? రానివ్వండి, వస్తే కనుక విజయం పొందుతాను అని అనుకున్నాడు; అదేవిధంగా సమయానికి తయారైపోతాము అని సోమరిగా ఆలోచిస్తే సమయానికి అది మోసం చేస్తుంది. అందువలన ప్రతి రోజు మననశక్తిని పెంచుకుంటూ వెళ్ళండి.

Created by Universal Document Converter

మననశక్తిని పెంచుకునేటందుకు రివైజ్ కోర్సు లేదా అవ్యక్తమురళీ ఏదైతే వింటున్నారో దానిలో ఏదొక విశేష వాక్యాన్ని రోజూ బుద్ధిలో ధారణ చేయండి మరియు ఇంతకు ముందు ఏవైతే 4 విషయాలు చెప్పారో, ఆ విధితో వాటిని అభ్యాసం చేయండి. నడుస్తూ, తిరుగుతూ, ప్రతి కర్మ చేస్తూ - స్థూల పని చేస్తున్నా, సేవాకార్యం చేస్తున్నా కానీ మొత్తం రోజంతా మననం జరుగుతూ ఉండాలి. వ్యాపారం చేస్తున్నా, లేదా ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నా లేదా సేవాకేంద్రంలో సేవ చేస్తున్నా కానీ ఏ సమయంలో అయినా బుద్ధికి కొంచెం తీరిక దొరికితే ఆ సమయంలో మీ మననశక్తి యొక్క అభ్యాసాన్ని మాటిమాటికి చేయండి. కొన్ని పనులు ఎలా ఉంటాయంటే ఆ పని చేస్తూ కూడా ఇతర విషయాలు ఆలోచించవచ్చు. చాలా తక్కువ సమయాలలో కొన్ని పనులు ఉంటాయి అవి ఎలా ఉంటాయంటే బుద్ధి యొక్క ధ్యాస అంతా దానిపై పెట్టవలసి ఉంటుంది. అలాంటి పనులు కాకపోతే బుద్ధిని రెండు వైపుల ఉపయో గించవచ్చు. మీ దినచర్యలో ఇటువంటి సమయాన్ని గమనించుకుంటే మధ్యమధ్యలో మననం కొరకు సమయం దొరుకుతుంది. మననశక్తి కొరకు విశేష సమయం దొరికితేనే అభ్యాసం చేయాలి అని లేదు, నడుస్తూ. తిరుగుతూ కూడా చేయవచ్చు; ఒకవేళ ఏకాంతంగా ఉండే సమయం దొరికితే చాలా మంచిది, మరింత లోతులకి వెళ్ళి ప్రతి వాక్యం యొక్క స్పష్టీకరణలోకి వెళ్ళండి, ఆ వ్యాక్యాన్ని విస్తారంలోకి తీసుకువస్తే చాలా మజా వస్తుంది కానీ మొదట ఆ వాక్యం యొక్క నషాలో స్థితులవ్వాలి అప్పుడు బోర్ అనిపించదు. అలా లేకపోతే కేవలం వాక్యాన్ని రిపీట్ చేసుకుని మననం అయిపోయింది, ఇప్పుడిక ఏమి చేయాలి అంటారు.

స్వదర్శనచక్రం గురించి కొందరు హాస్యంగా అంటారు - ఈ చక్రం త్రిప్పటం అయిదు నిమిషాలలో పూర్తి అయిపోతుంది, ఇంకేమి త్రిప్పాలి అంటారు. అంటే స్థితిని అనుభవం చేసుకోవటం రాదు, కేవలం పాయింట్స్ రిపీట్ చేస్తారంతే అంటే సత్యయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం, ఇన్ని జన్మలు, ఇంత ఆయుష్షు, ఇంత సమయం.....అంతే పూర్తయిపోయింది అంటారు. కానీ స్వదర్శన చక్రధారిగా అవ్వటం అంటే జ్ఞానసాగర స్థితిని మరియు శక్తిశాలి స్థితిని అనుభవం చేసుకోవటం. వాక్యం యొక్క నషాలో స్థితులవ్వటం, రహస్యంలో రాజయుక్తంగా అవ్వటం - ప్రతి వాక్యాన్ని ఈవిధంగా అభ్యాసం చేయండి. ఇప్పుడు కేవలం ఒక స్వదర్శచక్రం యొక్క విషయమే చెప్పాను. ఇదేవిధంగా జ్ఞానం యొక్క ప్రతి వాక్యాన్ని మననం చేయండి మరియు మధ్యమధ్యలో అభ్యాసం చేయండి. అరగంట మననం చేసాను అనటం కాదు, సమయం దొరకగానే బుద్ధి మననం యొక్క అభ్యాసంలోకి వెళ్ళిపోవాలి. మననశక్తి ద్వారా బుద్ధి బిజీగా ఉంటుంది కనుక స్వతహాగా సహజంగా మాయాజీత్ అయిపోతారు. మీ బిజీ చూసి మాయ తనంతట తానే తొలగిపోతుంది. మాయ రావటం మరియు యుద్ధం చేయటం, పారద్రోలటం, అప్పుడప్పుడు విజయం పొందటం, అప్పుడప్పుడు ఓడిపోవటం అనేది చీమ మార్గం యొక్క పురుషార్థం. ఇప్పుడు తీవ్రపురుషార్థం చేసే సమయం, ఎగిరే సమయం. అందువలన మననశక్తితో బుద్ధిని బిజీగా ఉంచుకోండి. ఈ మననశక్తి ద్వారా స్మృతిశక్తిలో నిమగ్నమయ్యే అనుభవం సహజం అవుతుంది. మననం అనేది మాయాజీత్‌గా మరియు వ్యర్థసంకల్పాల నుండి కూడా ముక్తుల్ని చేస్తుంది. ఎక్కడ వ్యర్థం, విఘ్నాలు ఉండవో అక్కడ సమర్థస్థితి లేదా సంలగ్నతలో నిమగ్నమయ్యే స్థితి స్వతహాగానే ఉంటుంది.

Created by Universal Document Converter

బీజరూపస్థితి లేదా శక్తిశాలి స్మృతి యొక్క స్థితి తక్కువగా ఉంటుంది లేదా చాలా ధ్యాస పెట్టిన తర్వాత అనుభవం అవుతుంది అని కొందరు అనుకుంటున్నారు. దీనికి కారణం క్రితంసారి కూడా చెప్పాను, లీకేజ్ ఉంది. బుద్ధిని వ్యర్థం వైపుకి వెళ్ళిపోతుంది. అప్పుడప్పుడు వ్యర్థసంకల్పాలు, అప్పుడప్పుడు సాధారణ సంకల్పాలు వస్తాయి. ఏ పనైతే చేస్తున్నారో ఆ సంకల్పంలోనే బుద్ధి బిజీగా ఉంచటాన్ని సాధారణ సంకల్పం అని అంటారు. స్మృతి శక్తి లేదా మననశక్తి ఏదైతే ఉండాలో అది ఉండటంలేదు. ఈరోజు ఏ పాపకర్మ చేయలేదు, వ్యర్థంగా పోలేదు, ఎవరికి దు:ఖం ఇవ్వలేదు అని స్వయాన్ని సంతోషపరుచుకుంటున్నారు. కానీ సమర్థ సంకల్పం, సమర్థ స్థితి, శక్తిశాలి స్మృతి ఉందా? ఒకవేళ లేకపోతే దానిని సాధారణ సంకల్పం అంటారు. కర్మ చేసారు కానీ కర్మ మరియు యోగం రెండూ వెనువెంట లేవు అంటే కర్మకర్తగా అయ్యారు కానీ కర్మయోగిగా కాలేదు. అందువలన కర్మ చేస్తూ కూడా, మననశక్తి లేదా మగ్నస్థితి రెండింటిలో ఒక అనుభూతి అయినా సదా ఉండాలి. ఈ రెండు స్థితులు శక్తిశాలి సేవ చేయించడానికి ఆధారం. మననం చేసేవారు అభ్యాసం ఉన్న కారణంగా ఏ సమయంలో ఏ స్థితి కావాలంటే ఆ స్థితిని తయారుచేసుకోగలరు. బాబాతో లింక్ (సంబంధం) ఉండటం ద్వారా లీకేజ్ సమాప్తి అయిపోతుంది మరియు ఏ సమయంలో ఏ అనుభూతి కావాలంటే ఆ అనుభూతి అంటే బీజరూపిస్థితి లేదా ఫరిస్తారూపం ఇలా ఏది కావాలంటే అది సహజంగా అనుభవం చేసుకోగలరు ఎందుకంటే ఎప్పుడైతే జ్ఞానం యొక్క స్మృతి ఉంటుందో ఆ జ్ఞానస్మరణ ద్వారా జ్ఞానదాత యొక్క స్మృతి స్వతహాగానే ఉంటుంది. మననం ఎలా చేయాలో అర్థమైందా? మననం గురించి తర్వాత చెప్తాను అని గతంలో అన్నాను కదా, కనుక ఈరోజు మననం యొక్క విధి వినిపించాను.మాయా విఘ్నాల నుండి సదా విజయీగా అయ్యేటందుకు, సదా సేవలో సఫలతను అనుభవం చేసుకునేటందుకు ఆధారం - మననశక్తి. అర్థమైందా? మంచిది.

జ్ఞాన సాగరుని యొక్క జ్ఞానీఆత్మలైన పిల్లలందరికీ, సదా మననశక్తి ద్వారా సహజంగా మాయాజీత్‌గా అయ్యే శ్రేష్టాత్మలకు, సదా మననశక్తి యొక్క అభ్యాసాన్ని పెంచుకునేవారికి, మననం ద్వారా మగ్నస్థితిని అనుభవం చేసుకునేవారికి, సదా జ్ఞానరత్నాల విలువని తెలుసుకునేవారికి, సదా ప్రతి కర్మలో జ్ఞానశక్తిని కార్యంలో తీసుకువచ్చేవారికి, ఇలా సదా శ్రేష్టస్థితిలో ఉండే విశేషమైన లేదా అమూల్య రత్నాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఉదాశీనత రావటానికి కారణం - చిన్న చిన్న అవాజ్ఞలు.....14-1-88

తన పిల్లల మనస్సు యొక్క పరిస్థితి విని సదా తేలికగా ఉండే యుక్తి చెప్తూ ఉన్నతోన్నతమైన బాబా అన్నారు :-

ఈరోజు బేహద్ ఉన్నతోన్నత బాబా, ఉన్నతోన్నతంగా తయారుచేసే తండ్రి తన నలువైపుల ఉన్న పిల్లలలో విశేషంగా ఆజ్ఞాకారి పిల్లలను చూస్తున్నారు. అందరు తమని తాము ఆజ్ఞాకారి పిల్లలుగా భావిస్తున్నారు కానీ నెంబర్‌వారీ. కొంతమంది సదా ఆజ్ఞాకారి మరియు కొంతమంది ఆజ్ఞాకారియే కానీ సదా కాదు. ఆజ్ఞాకారి అనే జాబితాలోకి అయితే పిల్లలందరు వచ్చేస్తారు కానీ తప్పకుండా తేడా ఉంటుంది. ఆజ్ఞ ఇచ్చే బాబా పిల్లలందరికీ ఒకే సమయంలో ఒకే ఆజ్ఞ ఇస్తున్నారు

Created by Universal Document Converter

వేర్వేరుగా, రకరకాల ఆజ్ఞలను ఇవ్వటం లేదు అయినప్పటికీ నెంబర్‌వారీ ఎందుకు అవుతున్నారు? ఎందుకంటే ఎవరైతే సదా ప్రతి సంకల్పం లేదా ప్రతి కర్మ చేస్తూ బాబా ఆజ్ఞ యొక్క సహజ స్మృతిస్వరూపంగా అవుతారో వారు స్వతహాగానే ప్రతి సంకల్పం, మాట మరియు కర్మలో ఆజ్ఞానుసారం నడుస్తారు మరియు ఎవరైతే స్మృతి స్వరూపంగా అవ్వరో వారికి మాటిమాటికి స్మృతి ఇప్పించవలసి వస్తుంది. అప్పుడప్పుడు స్మృతి కారణంగా ఆజ్ఞాకారి అయ్యి నడుస్తారు మరియు అప్పుడప్పుడు నడిచిన తర్వాత ఆజ్ఞని స్మృతి చేస్తారు. ఎందుకంటే ఆజ్ఞ యొక్క స్మృతిస్వరూపంగా లేరు. శ్రేష్ఠకర్మకు ఏదైతే ప్రత్యక్షఫలం లభిస్తుందో ఆ ప్రత్యక్షఫలం యొక్క అనుభూతి లేని కారణంగా కర్మ జరిగిపోయిన తర్వాత ఈ ఫలితం ఎందుకు వచ్చింది అని స్మృతి వస్తుంది. కర్మ అయిపోయిన తర్వాత పరిశీలించుకుంటున్నారు లేదా అనుకుంటున్నారు – బాబా యొక్క ఆజ్ఞ ఏది ఎలా ఉందో అలా నడవని కారణంగా ప్రత్యక్షఫలం యొక్క అనుభవం అవ్వలేదు అని. అంటే ఆజ్ఞ యొక్క స్మృతిస్వరూపంగా లేరు; కర్మ యొక్క ఫలాన్ని చూసి స్మృతి వచ్చింది. మొదటి నెంబర్ – సహజంగా, స్వతహాగా స్మృతిస్వరూప ఆజ్ఞాకారి మరియు రెండవ నెంబర్ – అప్పుడప్పుడు స్మృతితో కర్మ చేసేవారు మరియు అప్పుడప్పుడు కర్మ తర్వాత స్మృతిలోకి వచ్చేవారు. మూడవ నెంబర్ వారి విషయమే వదిలేయండి. రెండు మాలలు ఉన్నాయి. మొదటిది చిన్నమాల, రెండవది పెద్దమాల. మూడవవారి మాల లేనే లేదు. అందువలన ఇద్దరి విషయమే చెప్తున్నాను.

మొదటి నెంబర్ – ఆజ్ఞాకారి అంటే సదా అమృతవేళ నుండి రాత్రి వరకు రోజంతటి దినచర్య యొక్క ప్రతి కర్మలో ఆజ్ఞానుసారం నడుస్తారు కనుక ప్రతి కర్మలో శ్రమను అనుభవం చేసుకోరు; ఆజ్ఞాకారి అయినందుకు విశేష ఫలంగా బాబా ఆశీర్వాదాలను అనుభూతి చేసుకుంటారు. ఎందుకంటే ఆజ్ఞాకారిబిడ్డపై ప్రతి అడుగులో బాప్‌దాదా యొక్క హృదయపూర్వక ఆశీర్వాదాలు వెంట ఉంటాయి ఇలా మనస్సు యొక్క అశార్వాదాలు కారణంగా ప్రతి కర్మ ఫలదాయకంగా ఉంటుంది. ఎందుకంటే కర్మ అనేది బీజం; ఆ బీజం ద్వారా ఏదైతే ప్రాప్తిస్తుందో అది ఫలం. కనుక మొదటి నెంబర్ ఆజ్ఞాకారి ఆత్మ యొక్క ప్రతి కర్మ రూపి బీజం శక్తిశాలిగా ఉంటుంది కనుక ప్రతి కర్మకి సంతుష్టత మరియు సఫలత యొక్క ఫలం లభిస్తుంది. స్వయంతో స్వయం కూడా సంతుష్టం అవుతారు మరియు కర్మ యొక్క ఫలితంతో కూడా సంతుష్టం అవుతారు మరియు ఇతరాత్మల సంబంధ, సంపర్కాలతో కూడా సంతుష్టం అవుతారు. నెంబర్‌వన్ ఆజ్ఞాకారి ఆత్మలకు ఈ మూడు రకాల సంతుష్టత స్వతహాగా మరియు సహజంగా అనుభవం అవుతుంది. కొన్నిసార్లు కొంతమంది పిల్లలు; నేను చాలా బాగా విధిపూర్వకంగా కర్మ చేసాను అని స్వయంతో సంతుష్టం అవుతారు కానీ అక్కడ సఫలత అనే ఫలం స్వయం ఎంతగా కోరుకుంటారో అంత కనిపించదు అంటే అక్కడ స్వయం సంతుష్టంగా ఉంటారు, ఫలం ద్వారా కూడా సంతుష్టంగా ఉంటారు కానీ సంబంధ సంపర్కాల ద్వారా సంతుష్టత ఉండటం లేదు. అటువంటి వారిని మొదటి నెంబరు ఆజ్ఞాకారి అని అనరు. నెంబర్‌వన్ ఆజ్ఞాకారి అయిన వారు మూడు విషయాలలోను సంతుష్టతను అనుభవం చేసుకుంటారు.

వర్తమాన సమయాన్ని అనుసరించి కొంతమంది శ్రేష్ఠ ఆజ్ఞాకారి పిల్లల ద్వారా అప్పుడప్పుడు కొంతమంది ఆత్మలు స్వయాన్ని అసంతుష్టంగా కూడా అనుభవం చేసుకుంటున్నారు. అందరూ సంతుష్టం అయ్యే విధంగా ఎవరూ ఉండరు, ఎవరో ఒకరు అసంతుష్టం అవుతారు అని

Created by Universal Document Converter

మీరు అనుకుంటారు. కానీ దానికి చాలా కారణాలు ఉంటాయి. 1. కారణాన్ని అర్థం చేసుకోని కారణంగా అపార్థం చేసుకుంటారు. 2. తమ బుద్ధిని అనుసరించి పెద్దవారి నుండి కోరిక లేదా కామన చాలా పెట్టుకుంటారు కానీ ఆ కోరిక పూర్తి కానప్పుడు అసంతుష్టం అయిపోతారు. 3. కొంతమంది ఆత్మల వెనుకటి స్వభావ, సంస్కారాల కారణంగా మరియు కర్మలఖాతా కారణంగా కూడా సంతుష్టం అవ్వరు. దీని కారణంగా నెంబర్‌వన్ ఆజ్ఞాకారి ఆత్మ లేదా శ్రేష్ఠాత్మల ద్వారా సంతుష్టత లభించకపోవటం అనేది ఉండదు కానీ తమ కారణాలతో తామే అసంతుష్టంగా ఉంటారు. అందువలన ప్రతి ఒక్కరితో ఎవరో ఒకరు అసంతుష్టంగా ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ దీనిలో కూడా చాలావరకు 95% సంతుష్టంగా ఉంటారు. 5% అసంతుష్టత కనిపిస్తుంది. నెంబర్‌వన్ ఆజ్ఞాకారి ఆత్మ చాలావరకు మూడు రూపాలతో సంతుష్టతను అనుభవం చేసుకుంటారు మరియు సదా ఆజ్ఞానుసారంగా శ్రేష్ఠకర్మ చేస్తారు కనుక ప్రతి కర్మ చేసిన తర్వాత సంతుష్టంగా ఉంటారు కనుక సరిగ్గా చేశానా? లేదా? అని ఆ కర్మ మాటిమాటికి బుద్ధిని, మనస్సుని విచలితం చేయదు. రెండవ నెంబర్ వారికి కర్మ చేసిన తర్వాత కొన్నిసార్లు సరిగ్గా చేశానో, లేదో అని మనస్సులో సంకల్పాలు నడుస్తాయి. దీనినే మీరు మీ భాషలో మంచిగా చేయలేదని మనస్సు తినేస్తుంది అని అంటారు. నెంబర్‌వన్ ఆజ్ఞాకారి ఆత్మకు ఎప్పుడు మనస్సు తినదు, ఆజ్ఞానుసారం నడుస్తారు కనుక సదా తేలికగా ఉంటుంది. ఎందుకంటే కర్మబంధన యొక్క బరువు ఉండదు. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా – 1. కర్మ సంబంధంలోకి రావటం 2. కర్మబంధనకు వశం అయ్యి కర్మ చేయటం. నెంబర్‌వన్ ఆత్మ కర్మ సంబంధంలోకి వస్తుంది కనుక సదా తేలికగా ఉంటుంది. నెంబర్‌వన్ ఆత్మకు ప్రతి కర్మలో బాప్‌దాదా ద్వారా విశేష ఆశీర్వాదాలు ప్రాప్తిస్తాయి అందువలన ప్రతి కర్మ చేస్తూ ఆశీర్వాదాల ఫలస్వరూపంగా సదా ఆంతరంగిక ఆత్మికశక్తిని అనుభవం చేసుకుంటుంది. సదా అతీంద్రియసుఖం యొక్క అనుభవం చేసుకుంటుంది. సదా స్వయాన్ని నిండుగా అంటే సంపన్నంగా అనుభవం చేసుకుంటుంది.

అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు బాబా ముందు తమ మనస్సు యొక్క పరిస్థితిని వినిపిస్తూ ఏమంటున్నారంటే – ఎందుకో తెలియదు, ఈరోజు ఎందుకో ఖాళీగా అనిపిస్తుంది, ఏ విషయం కూడా జరగలేదు కానీ సంపన్నత లేదా సుఖం యొక్క అనుభూతి ఉండటం లేదు అని. కొన్నిసార్లు ఆ సమయంలో ఏ వ్యతిరేక కార్యం లేదా చిన్న చిన్న పొరపాటు కూడా జరగటం లేదు కానీ నడుస్తూ, నడుస్తూ అమాయకత్వం లేదా సోమరితనంతో సమయానుసారం ఆజ్ఞానుసారం కర్మ చేయటంలేదు. గత సమయంలో చేసిన అవాజ్ఞ యొక్క భారం ఏదో సమయంలో తన వైపుకి లాక్కుంటుంది. ఎలా అయితే వెనుకటి జన్మల యొక్క కఠిన సంస్కారాలు, స్వభావాలు అనుకోనప్పటికీ ఆర్షించుకుంటాయి కదా అదేవిధంగా ఏదో సమయంలో చేసిన అవాజ్ఞల భారం అప్పుడప్పుడు తన వైపు ఆకర్షించుకుంటుంది. అది వెనుకటి కర్మలఖాతా, ఇది వర్తమాన జీవితం యొక్క ఖాతా. ఎందుకంటే వెనుకటి కర్మలఖాతా అయినా, ఈ జన్మ యొక్క ఖాతా అయినా ఏ ఖాతా అయినా కానీ సంలగ్నత యొక్క అగ్ని స్వరూప స్థితి లేకుండా భస్మం అవ్వదు. సదా అగ్నిస్వరూప స్థితి అంటే శక్తిశాలి స్మృతి యొక్క స్థితి, బీజరూప స్థితి, లైట్‌హౌస్, మైట్‌హౌస్ స్థితి సదా లేని కారణంగా కర్మలఖాతాను భస్మం చేసుకోలేకపోతున్నారు. అందువలన అలా మిగిలిపోయిన ఖాతా తన వైపు ఆకర్షించుకుంటుంది. ఆ సమయంలో ఏ పొరపాటు చేయటంలేదు

Created by Universal Document Converter

కానీ వెనుకటి భారం బుద్ధిని, మనస్సుని క్రిందికి తీసుకువచ్చేస్తుంది. అందువలనే ఏమైందో తెలియదు అని అనుకుంటారు. అప్పుడప్పుడు స్మృతిలో, సేవలో మనస్సు వెళ్ళదు లేదా అప్పుడప్పుడు ఉదాశీనత యొక్క అల ఉంటుంది. ఒకటి - జ్ఞానం ద్వారా శాంతిని అనుభవం చేసుకోవటం, రెండు - సంతోషం లేకుండా, ఆనందం లేకుండా మౌనంగా ఉండటం, ఇటువంటి శాంతిలో ఏ రసం ఉండదు. ఎక్కడికైనా ఒంటరిగా వెళ్ళిపోవాలి, కూర్చోవాలి అని మనస్సుకి అనిపిస్తుంది. ఇవన్నీ ఏదొక అవాజ్ఞకు గుర్తులు. కర్మభారం లాగుతుంది.

అవాజ్ఞ అంటే 1. పాపకర్మ చేయటం లేదా ఏదోక పెద్ద పొరపాటు చేయటం మరియు 2. చిన్న, చిన్న అవాజ్ఞలు కూడా ఉంటాయి. ఉదాహరణకి బాబా యొక్క ఆజ్ఞ - అమృతవేళ శక్తిశాలి స్మృతిలో ఉండండి. కానీ అమృతవేళ ఒకవేళ ఈ ఆజ్ఞానుసారం నడవకపోతే వారిని ఏమంటారు? ఆజ్ఞాకారి అంటారా లేదా అవాజ్ఞ అని అంటారా? ప్రతి కర్మ కర్మయోగి అయ్యి చేయండి, నిమిత్తభావంతో చేయండి, నిర్మాణంగా చేయండి ఇవి ఆజ్ఞలు. ఇలా చాలా పెద్ద జాబితా ఉంటుంది కానీ ఉదాహరణగా చెప్తున్నాను - దృష్టి, వృత్తి అన్నింటికీ ఆజ్ఞ ఉంది. ఈ అన్ని ఆజ్ఞలలో ఏ ఆజ్ఞనైనా విధిపూర్వకంగా పాలన చేయకపోతే వాటినే చిన్న చిన్న అవాజ్ఞలు అని అంటారు. ఈ ఖాతా ఇలా జమ అవుతూ ఉంటే అది తప్పక తన వైపు అకర్షించుకుంటుంది కదా! అందువలనే ఎంత ఉండాలో అంత ఉండటంలేదు అంటున్నారు. బాగా నడుస్తున్నారా అని అడిగితే అందరు అవును అనే అంటారు. మరలా ఎంత ఉండాలో అంత ఉందా అని అడిగితే ఆలోచిస్తారు. ఇన్ని సైగలు లభిస్తున్నా, జ్ఞానసాగరులుగా ఉన్నప్పటికి ఎంత ఉండాలో అంత ఉండటం లేదు; కారణం ఏమిటి? వెనుకటి లేదా వర్తమానం యొక్క భారం డబల్‌లైట్‌గా అవ్వనివ్వటంలేదు. అప్పుడప్పుడు డబల్‌లైట్‌గా అవుతున్నారు, అప్పుడప్పుడు భారం క్రిందికి తీసుకువచ్చేస్తుంది. సదా అతీంద్రియసుఖం లేదా సంతోషంతో నిండిన శాంతి అనుభవం చేసుకోవటంలేదు. బాప్‌దాదాకి ఆజ్ఞాకారి అవ్వటం ద్వారా విశేష ఆశీర్వాదాల సహాయం యొక్క ప్రాప్తి అనుభవం అవ్వటంలేదు. అందువలన ఒకానొక సమయంలో సహజం అనిపిస్తుంది, ఒకానొక సమయంలో శ్రమ అనిపిస్తుంది. నెంబర్‌వన్ ఆజ్ఞాకారుల గుర్తులు స్పష్టంగా విన్నారు. ఇక రెండవనెంబర్ ఎవరు? ఎవరిలో అయితే ఈ విశేషతలు లోపంగా ఉంటాయో వారే రెండవనెంబర్ మరియు రెండవ నెంబర్ మాలలోని వారు అయిపోతారు. మొదటి మాలలోకి రావాలి కదా? కష్టమేమి లేదు. ప్రతి అడుగుకి ఆజ్ఞ స్పష్టంగా ఉంది. దాని ప్రకారం నడవటం సహజం అవుతుందా లేదా కష్టమనిపిస్తుందా? ఆజ్ఞయే బాబా యొక్క అడుగు. అడుగుపై అడుగు వేయటం సహజమే కదా! అలాగే అందరు సత్యమైన సీతలు, ప్రేయసిలు. ప్రేయసులు అడుగుపై అడుగు వేస్తారు కదా? ఇది విధి కదా! కనుక కష్టమేముంది! పిల్లవాని సంబంధంతో కూడా చూడండి - బిడ్డ అంటే తండ్రి యొక్క అడుగుపై అడుగు వేయాలి. బాబా ఏది చెప్తే అలా చేసారు. తండ్రి చెప్పటం మరియు పిల్లలు చేయటం వీరినే నెంబర్‌వన్ ఆజ్ఞాకారి అని అంటారు. కనుక పరిశీలించుకోండి మరియు పరివర్తన చేసుకోండి. మంచిది!

**నలువైపుల ఉన్న సర్వ అజ్ఞాకారి శ్రేష్టాత్మలకు, సదా బాబా ద్వారా లభించిన ఆశీర్వాదాల అనుభవం చేసుకునే విశేషాత్మలకు, సదా ప్రతి కర్మలో సంతుష్టత, సఫలత అనుభవం చేసుకునే మహానాత్మలకు, సదా అడుగుపై అడుగు వేసే ఆజ్ఞాకారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# స్నేహం మరియు శక్తి యొక్క సమానత......18-1-88

**నష్టోమోహ కర్మాతీతభవ అనే పాఠాన్ని చదివించే వరదాత బాప్‌దాదా తన స్నేహి పిల్లలకు క్రొత్తదేమీ కాదు (నతింగ్ న్యూ) అనే స్మృతితో సమర్ధంగా అయ్యే ప్రేరణ ఇస్తూ చెప్పారు :-**

ఈరోజు స్మృతిస్వరూపంగా తయారుచేసే సమర్ధ బాబా నలువైపుల ఉన్న స్మృతిస్వరూప సమర్ధ పిల్లలను చూస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా యొక్క స్నేహంలో లీనం అయిపోవటంతో పాటు వెనువెంట స్నేహము మరియు సమర్ధత రెండింటి సమాన స్థితిని అనుభవం చేసుకునే రోజు. స్మృతిదినోత్సవం అంటే స్నేహము మరియు సమర్ధత రెండింటి సమానత యొక్క వరదాన దినోత్సవం. ఎందుకంటే ఏ తండ్రి యొక్క స్మృతిలో, స్నేహంలో లీనమౌతున్నారో ఆ బ్రహ్మాబాబా స్నేహం మరియు శక్తి యొక్క సమానతకు శ్రేష్ట గుర్తు. ఇప్పుడిప్పుడే అతి స్నేహి మరియు ఇప్పుడిప్పుడే అతి శక్తిశాలిగా ఉండేవారు.స్నేహం ద్వారా ప్రతి బిడ్డను సదా శక్తిశాలిగా తయారుచేసారు. కేవలం స్నేహం ద్వారా తన వైపు ఆకర్షితం చేసుకోలేదు కానీ స్నేహం ద్వారా శక్తిసేనగా తయారుచేసి విశ్వం ముందు సేవార్ధం నిమిత్తం చేసారు. సదా 'స్నేహిభవ' తో పాటు ' నష్టోమోహ కర్మాతీతభవ ' అనే పాఠాన్ని చదివించారు. అంతిమం వరకు పిల్లలకు సదా అతీతం మరియు ప్రియం అనే వరదానాన్ని నయనాల యొక్క దృష్టి ద్వారా ఇచ్చారు.

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలు రకరకాల స్వరూపాలతో, రకరకాల సంబంధాలతో, స్నేహం ద్వారా మరియు బాబా సమానంగా అయ్యే స్థితి యొక్క అనుభూతితో కలయిక జరుపుకుంటూ బాప్‌దాదా యొక్క వతనానికి వచ్చారు. కొంతమంది బుద్ధి ద్వారా వచ్చారు, మరికొంతమంది దివ్యదృష్టి ద్వారా వచ్చారు. బాప్‌దాదా పిల్లలందరి యొక్క స్నేహం మరియు సమానస్థితి యొక్క ప్రియస్మృతులను హృదయపూర్వకంగా స్వీకరించారు మరియు వాటికి జవాబుగా పిల్లలందరికి ' బాప్‌దాదా సమాన భవ' అనే వరదానం ఇచ్చారు మరియు ఇస్తున్నారు. పిల్లలకు బ్రహ్మాబాబాపై చాలా స్నేహం ఉంది అని బాప్‌దాదాకి తెలుసు,. సాకారంలో పాలన పొందినా లేక అవ్యక్తరూపంలో పాలన పొందినా కానీ మహా తల్లి అయిన కారణంగా తల్లితో పిల్లలకు స్వతహాగానే ప్రేమ ఉంటుంది. అందువలన బ్రహ్మా తల్లిని చాలా జ్ఞాపకం చేస్తున్నారు అని బాబాకి తెలుసు, కానీ స్నేహం యొక్క ప్రత్యక్షస్వరూపం - సమానంగా అవ్వటం. పిల్లల మనస్సులో ఎంతెంత మనస్పూర్వకమైన సత్యమైన ప్రేమ ఉందో అంతగానే తండ్రిని అనుసరించాలి అనే ఉత్సాహ, ఉల్లాసాలు కనిపిస్తున్నాయి. ఈ అలౌకిక తల్లి యొక్క అలౌకిక ప్రేమ వియోగిగా చేసేది కాదు. సహజయోగిగా, రాజయోగిగా అంటే రాజుగా తయారుచేసేది. నా యొక్క ప్రతి బిడ్డ రాజుగా అవ్వాలి అని అలౌకిక తల్లికి తన పిల్లలపై అలౌకిక మమకారం ఉంది. అందరూ రాజా పిల్లలుగా అవ్వాలి కానీ ప్రజలుగా కాదు అని అనుకుంటారు. ప్రజలను తయారుచేసుకునేవారు కానీ ప్రజలుగా అయ్యేవారు కాదు.

ఈరోజు వతనంలో తల్లి తండ్రి మధ్య ఆత్మికసంభాషణ జరుగుతుంది. శివబాబా; బ్రహ్మా తల్లిని అడిగారు - పిల్లల యొక్క విశేష స్నేహం యొక్క రోజున ఏమి స్మృతి వస్తుంది? మీకు కూడా విశేషంగా స్మృతి వస్తుంది కదా! ప్రతి ఒక్కరికి తమ తమ స్మృతులు వస్తున్నాయి మరియు ఆ స్మృతులలో లీనమైపోతున్నారు. ఈరోజు విశేషంగా అలౌకిక స్మృతులే ప్రపంచంగా అనిపిస్తుంది.

Created by Universal Document Converter

ప్రతి అడుగులో విశేషంగా సాకార స్వరూపం యొక్క చరిత్రలు స్వతహాగానే స్మృతి వస్తాయి. పాలన యొక్క స్మృతి, ప్రాప్తుల యొక్క స్మృతి, వరదానాల యొక్క స్మృతి స్వతహాగానే వస్తాయి. బాబా కూడా బ్రహ్మాబాబాను ఇదే అడిగారు అప్పుడు బ్రహ్మాబాబా ఏమి చెప్పారో తెలుసా? పిల్లలే ప్రపంచం అని. బ్రహ్మాబాబా అన్నారు – అమృతవేళ మొదట ' సమాన పిల్లలు ' స్మృతి వచ్చారు. స్నేహి పిల్లలు మరియు సమాన పిల్లలు స్మృతి వచ్చారు. స్నేహి పిల్లలకు సమానంగా అవ్వాలనే కోరిక మరియు సంకల్పం ఉంది కానీ కోరికతో పాటు, సంకల్పంతో పాటు సదా సమర్థత ఉండటం లేదు. అందువలన సమానంగా అవ్వటంలో నెంబరు ముందుకి వెళ్ళడానికి బదులు వెనుక ఉండిపోతుంది. స్నేహం ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకువస్తుంది కానీ సమస్యలు స్నేహం మరియు శక్తి రూపం యొక్క సమానస్థితిని తయారుచేసుకోవటంలో బలహీనంగా చేసేస్తున్నాయి. సమస్యలు సదా సమానంగా అయ్యే స్థితి నుండి దూరం చేసేస్తున్నాయి. స్నేహం కారణంగా బాబాని మర్చిపోలేకపోతున్నారు కూడా, అవ్వడానికి పక్కా బ్రాహ్మణులే, వెనుకకి వెళ్ళేవారు కూడా కాదు, అమరులు. కానీ కేవలం సమస్యను చూసి ఆ సమయంలో కొంచెంసేపు భయపడిపోతున్నారు. అందువలన నిరంతరంస్నేహం మరియు శక్తి యొక్క సమానస్థితిని అనుభవం చేసుకోలేకపోతున్నారు.

ఇప్పటి సమయాన్ని అనుసరించి జ్ఞానసాగరులుగా, శక్తిశాలిగా, విజయీస్థితి యొక్క చాలాకాల అనుభవీగా అయిపోయారు. మాయ యొక్క, ప్రకృతి యొక్క లేదా ఆత్మల ద్వారా వచ్చే సమస్యలతో కూడా అనేకసార్లు అనుభవీ ఆత్మలుగా అయిపోయారు. క్రొత్త విషయం కాదు. త్రికాలదర్శులు. సమస్యల ఆది, మధ్య, అంత్యం మూడు కాలాలు తెలుసు. అనేక కల్పాల విషయం వదిలేయండి కానీ ఈ కల్పంలోని బ్రాహ్మణజీవితంలో కూడా సమస్యను బుద్ధి ద్వారా తెలుసుకుని విజయీగా అవ్వటంలో లేదా వాటిని దాటి అనుభవీ అవ్వటంలో క్రొత్తవారు కాదు, దీనిలో పాతవారు అయిపోయారు. ఒక సంవత్సరం నుండి జ్ఞానంలో ఉన్నవారైనా కానీ ఈ అనుభవంలో పాతవారే. ' క్రొత్తదేమి కాదు ' అనే పాఠాన్ని కూడా చదువుకుని ఉన్నారు. అందువలన వర్తమాన సమయానుసారంగా ఇప్పుడు సమస్యలకు భయపడటంలో సమయం పోగొట్టుకోకూడదు. సమయం పోగొట్టుకోవటం ద్వారా నెంబర్ వెనుకకి వెళ్ళిపోతుంది.

బ్రహ్మా తల్లి అన్నారు – విశేష స్నేహిపిల్లలు ఒకరు, మరియు సమానంగా అయ్యే పిల్లలు ఒకరు, ఇలా రెండు రకాలైన పిల్లలను చూసి ఏమి సంకల్పం వచ్చిందంటే వర్తమాన సమయానుసారం ఎక్కువమంది పిల్లలను సమానస్థితికి సమీపంగా చూడాలనుకుంటున్నారు. సమానస్థి గల వారు కూడా ఉన్నారు కానీ ఎక్కువమంది సమానస్థితికి సమీపంగా చేరాలి, అమృతవేళ పిల్లలను చూసి సమానంగా అయ్యే రోజు స్మృతి వస్తూ ఉంది. మీరు స్మృతిదినోత్సవాన్ని స్మృతి చేస్తున్నారు మరియు బ్రహ్మా తల్లి సమానంగా అయ్యే దినోత్సవాన్ని స్మృతి చేస్తున్నారు. ఈ శ్రేష్ఠ సంకల్పాన్ని పూర్తి చేయటం అంటే స్మృతిదినోత్సవాన్ని సమర్థ దినోత్సవంగా చేసుకోవటం. స్నేహం యొక్క ఈ ప్రత్యక్షఫలాన్నే తల్లి, తండ్రి చూడాలనుకుంటున్నారు. పాలనకు లేదా బాబా యొక్క వరదానాలకు శ్రేష్ఠఫలం ఇదే. తల్లి, తండ్రికి ప్రత్యక్షఫలం చూపించే శ్రేష్ఠ పిల్లలు మీరు. ఇంతకు ముందు కూడా చెప్పాను – అతి స్నేహానికి గుర్తు ఏమిటంటే, స్నేహి అయిన వారు తన స్నేహితుని లోపాన్ని చూడలేరు. అందువలన ఇప్పుడు తీవ్రమైన వేగంతో సమానస్థితికి సమీపంగా రండి. ఇదే తల్లి యొక్క స్నేహం. ప్రతి అడుగులో తండ్రిని అనుసరిస్తూ నడవండి. విశేషాత్మ

Created by Universal Document Converter

అయిన బ్రహ్మ ఒక్కరికే సాకారంలో తల్లి, తండ్రి రెండు పాత్రలు నిర్ణయించబడి ఉన్నాయి. కనుక విచిత్ర పాత్రధారి మహానాత్మ యొక్క డబల్ స్వరూపం పిల్లలకు తప్పక స్మృతి వస్తుంది. కానీ బ్రహ్మ తల్లి లేదా తండ్రి యొక్క మనస్సులోని శ్రేష్ట ఆశ ఏమిటంటే అందరూ సమానంగా అవ్వాలి అని; దీనిని కూడా స్మృతి చేయండి. అర్ధమైందా? ఈనాటి స్మృతిదినోత్సవం యొక్క శ్రేష్టసంకల్పం – సమానంగా అవ్వవటసిందే. సంకల్పంలో, మాటలో, సంబంధ సంపర్కంలో సమానంగా అంటే నిరక్ష్యం అవ్వకూడదు. క్రొత్తదేమికాదు అనే మాటను నిర్లక్ష్యంగా కూడా ఉపయో గిస్తున్నారు. కానీ అనేకసార్లు విజయీ అవ్వటంలో క్రొత్తదేమికాదు అని అనుకోవాలి. ఈ విధి ద్వారా సదా సిద్ధిని పొందుతూ ఉండండి. మంచిది. అందరు చాలా ఉత్సాహంతో స్మృతిదినోత్సవాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. మూడు అడుగుల స్థలం ఇచ్చినవారు కూడా వచ్చారు. మూడు అడుగుల స్థలం ఇచ్చి మూడు లోకాలకు యజమాని అయ్యారంటే అది ఇచ్చినట్లు అయ్యిందా? సేవ ద్వారా పుణ్యాన్ని జమ చేసుకోవటంలో తెలివైనవారు అయ్యారు. కనుక ఆ తెలివికి శుభాకాంక్షలు. ఒకటి ఇచ్చి లక్ష పొందే విధిని ఉపయోగించే ధైర్యం చేశారు. కనుక విశేషంగా ఈ స్మృతిదినోత్సవానికి అటువంటి శక్తివంతమైన పిల్లలను పిలిపించాను. బాబా రమణీయంగా సంభాషిస్తున్నారు. స్థానం ఇచ్చినవారిని విశేషంగా పిలిచారు. బాబా కూడా మీకు స్థానం ఇచ్చారు కదా! స్థానం ఇచ్చిన వారి జాబితాలో బాబా పేరు కూడా ఉంది కదా! ఏ స్థానం ఇచ్చారు? అటువంటి స్థానాన్ని ఎవరూ ఇవ్వలేరు. బాబా తన హృదయసింహాసనాన్ని ఇచ్చారు. ఎంత గొప్ప స్థానం ఇది! ఈ అన్ని స్థానాలు దానిలో వచ్చేస్తాయి కదా! దేశ, విదేశాల సేవాస్థానాలు అన్నింటినీ కలిపినా కానీ పెద్ద స్థానం ఏది అవుతుంది? పాత ప్రపంచంలో ఉన్న కారణంగా ఇటుకలతో కట్టిన ఇంటిని మీరు ఇచ్చారు కానీ బాబా అయితే సింహాసనం ఇచ్చారు; ఆ సింహాసనంలో సదా నిశ్చింతాచక్రవర్తిగా కూర్చుంటారు. అయినప్పటికీ ఏ రకమైన సేవ అయినా, స్థానం ద్వారా సేవ చేసినా, స్థితి ద్వారా సేవ చేసినా ఏ సేవకు అయితే గొప్పతనం స్వతహాగానే ఉంటుంది. స్థానం ఇచ్చిన సేవకు చాలా గొప్పతనం ఉంటుంది. ఎవరితోనైనా అలాగే అంటూ, ఎవరినైనా ముందు మీరు అంటూ చేసే సేవకు గొప్పతనం ఉంటుంది. కేవలం ఉపన్యాసం చెప్పటమే సేవ కాదు. ఏ విధితో సేవ చేసినా అంటే మనసా, వాచా, కర్మణా ద్వారా, చివరికి సామానులు శుభ్రపరిచే సేవకు కూడా గొప్పతనం ఉంది. ఉపన్యాసం చెప్పేవారు ఎంతటి పదవి పొందుతారో అంతగానే యోగయుక్త, యుక్తీయుక్త స్థితిలో స్థితులై సామానులు శుభ్రం చేసేవారు కూడా శ్రేష్ట పదవిని పొందగలరు. ఉపన్యాసం నోటితో చెప్తారు, ఇది స్థితితో చేస్తారు. కనుక సదా ప్రతి సమయం సేవావిధి యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని గొప్పవారిగా అవ్వండి. ఏ సేవకు అయినా ఫలం లభించకపోవటమనేది ఉండదు కానీ సత్యమైన మనస్సుకే యజమాని రాజీ అవుతారు. దాత, వరదాత రాజీ అయిపోతే ఇక లోటు ఏమి ఉంటుంది! వరదాత, భాగ్యవిధాత, జ్ఞానదాత అయిన భోళాబాబాని రాజీ చేసుకోవటం చాలా సహజం. భగవంతుడిని రాజీ చేసుకుంటే ధర్మరాజు శిక్షల నుండి కూడా రక్షించబడతారు, మాయ నుండి కూడా రక్షించబడతారు. మంచిది.

నలువైపుల ఉన్న స్నేహం మరియు శక్తి యొక్క సమానస్థితిలో ఉండేవారందరికి, సదా తల్లి, తండ్రి యొక్క శ్రేష్ట ఆశను పూర్తి చేసే ఆశాదీపాలకు, సదా ప్రతి విధి ద్వారా చేసే సేవ యొక్క గొప్పతనాన్ని తెలుసుకునేవారికి, సదా ప్రతి అడుగులో తండ్రిని అనుసరించే వారికి, తల్లి, తండ్రికి స్నేహం మరియు శక్తి ద్వారా సమానంగా అయ్యే ఫలం చూపించేవారికి, ఈవిధమైన స్మృతిస్వరూప సర్వ సమర్థ పిల్లలకు సమర్థబాబా యొక్క సమర్థదినోత్సవ ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# ధైర్యం యొక్క తొలి అడుగు - సమర్పణత......22-1-88

## (బ్రహ్మాబాబా జీవితకథ)

నిశ్చింతాచక్రవర్తిగా తయారుచేసే స్నేహసాగరుడైన బాప్‌దాదా సదా శుభచింతకులైన తన పిల్లలతో అన్నారు :-

ఈరోజు స్నేహసాగరుడైన బాప్‌దాదా తన స్నేహి పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక స్నేహి ఆత్మకు ఒకే సంతగ్నత లేదా శ్రేష్టసంకల్పం ఉంది, అది ఏమిటంటే మేమందరం బాబా సమానంగా అవ్వాలి, స్నేహంలో లీనమైపోవాలి. స్నేహంలో లీనమవ్వటం అంటే బాబా సమానంగా అవ్వటం. బాప్‌దాదా ద్వారా ప్రాప్తించిన స్నేహానికి, శక్తిశాలి పాలనకు మరియు లభించిన తరగని, అవినాశి ఖజానాలకు మేము తప్పక బదులు ఇవ్వాలి అని అందరి మనస్సులో ఇదే ధృఢసంకల్పం ఉంది,. బదులుగా ఏమి ఇస్తారు? మనస్సు యొక్క స్నేహం తప్ప మరేదైనా మీ దగ్గర ఉందా? ఏది ఉన్నా అది కూడా బాబా ఇచ్చిందే కనుక ఇంకేమి ఏమి ఇస్తారు? బాబా సమానంగా అవ్వటమే బదులు ఇవ్వటం మరియు ఇది అందరు చేయగలరు.

బాప్‌దాదా చూస్తున్నారు - ఈరోజుల్లో అందరి మనస్సులో విశేషంగా బ్రహ్మాబాబా యొక్క స్మృతి ఎక్కువగా ప్రత్యక్షంగా ఉంది. శరీరం యొక్క స్మృతి కాదు కానీ చరిత్ర యొక్క మరియు విశేషతల యొక్క స్మృతి ఉంది. ఎందుకంటే అలౌకిక బ్రాహ్మణ జీవితం జ్ఞానస్వరూప జీవితం, జ్ఞానస్వరూపులు కనుక దేహస్మృతి కూడా దు:ఖపు అలను తీసుకురాదు. అజ్ఞాని జీవితంలో అయితే ఎవరినైనా గుర్తు చేసుకుంటే దేహమే ఎదురుగా వస్తుంది, దేహ సంబంధం ఉంటుంది కనుక దు:ఖం అనుభవం అవుతుంది. కానీ బ్రాహ్మణ పిల్లలలైన మీకు బాబా యొక్క స్మృతి వస్తూనే; మేము కూడా బాబా సమానంగా అవ్వాల్సిందే అని సమర్ధత వస్తుంది. అలౌకిక తండ్రి యొక్క స్మృతి సమర్ధతను అంటే శక్తిని ఇప్పిస్తుంది. కొంతమంది పిల్లలు మనస్సు యొక్క స్నేహాన్ని నయనాల యొక్క ముత్యాల ద్వారా కూడా ప్రకటిస్తున్నారు కానీ అవి దు:ఖం యొక్క, వియోగం యొక్క కన్నీళ్ళు కాదు, స్నేహం యొక్క ముత్యాలు. మనస్పూర్వక కలయిక యొక్క స్నేహం. వియోగులు కాదు, రాజయోగులు. ఎందుకంటే మనస్పూర్వకమైన సత్యమైన స్నేహం అనేది త్వరత్వరగా మొదట నేను బాబాకు బదులు ఇవ్వాలి అని శక్తిని ఇప్పిస్తుంది. బదులు ఇవ్వటం అంటే సమానంగా అవ్వటం. ఈ విధి ద్వారా మీ స్నేహి బాప్‌దాదాతో కలిసి మధుర ఇంటికి తిరిగి వెళ్ళిపోతారు అంటే బాబా వెంట వెళ్ళిపోతారు. బదులు ఇవ్వాలి కూడా మరియు బాబా వెంట తిరిగి వెళ్ళిపోవాలి కూడా! అందువలన మీ యొక్క స్నేహం లేదా స్మృతి ప్రపంచానికి అతీతంగా మరియు బాబాకి ప్రియంగా తయారుచేసేది.

పిల్లల యొక్క సమర్ధంగా తయారయ్యే సంకల్పం, సమానంగా అయ్యే ఉల్లాసం బాప్‌దాదా చూస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క విశేషతలను చూస్తున్నారు. ఒకవేళ బ్రహ్మాబాబా యొక్క విశేషతలను వర్ణన చేస్తే ఎన్ని ఉంటాయి? ప్రతి అడుగులో విశేషత ఉండేది. సంకల్పంలో కూడా ప్రతి సమయం అందరినీ విశేషంగా తయారుచేయాలనే ఉత్సాహ, ఉల్లాసాలు ఉండేవి. తన వృత్తి ద్వారా ప్రతి ఆత్మను ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకువచ్చే విశేషత సదా ప్రత్యక్షరూపంలో చూసారు. మాట ద్వారా సదా ధైర్యం ఇప్పించేవారిగా, నిరాశలో ఉన్నవారిని ఆశలోకి తీసుకువచ్చేవిధంగా, నిర్బల

Created by Universal Document Converter

ఆత్మను ఎగిరేకళ యొక్క విధి ద్వారా ఎగిరింపచేసే విధంగా, సేవకు యోగ్యంగా చేసేదిగా ఉండేది. ప్రతి మాట అమూల్యంగా, మధురంగా, యుక్తియుక్తంగా ఉండేది. అలాగే కర్మలో పిల్లలతో పాటు ప్రతి కర్మలో సహయోగి అయ్యి కర్మయోగిగా చేసారు. కేవలం సాక్షి అయ్యి చూసేవారిగా ఉండేవారు కాదు కానీ స్థూలకర్మ యొక్క గొప్పతనం పిల్లలకు తెలియచేయటం కొరకు కర్మలో కూడా తోడుగా అయ్యారు. సదా కర్మ ద్వారా ఏ కర్మ నేను చేస్తానో నన్ను చూసి పిల్లలు స్వతహాగానే చేస్తారు అనే పాఠాన్ని చదివించారు. సంబంధ, సంపర్కంలో చిన్న పిల్లల సంబంధంలో తను కూడా పిల్లవాడి వలె అయ్యి వారిని సంతోషపరిచేవారు. వానప్రస్థీలను కూడా వానప్రస్థీ రూపంతో అనుభవీ అయ్యి సంబంధ, సంపర్కాల ద్వారా సదా ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకువచ్చారు. బాలలతో బాల రూపం, యువకులతో యువకుని రూపంతో మరియు వృద్ధులతో వృద్ధునిగా అయ్యి సదా ముందుకు తీసుకువెళ్ళేవారు. సంబంధ, సంపర్కాల ద్వారా సదా ప్రతి ఒక్కరికి నా వారు అని అనుభవం చేయించారు. చిన్న పిల్లవాడు కూడా బాబా నన్ను ఎంతగా ప్రేమిస్తున్నారో అంతగా ఎవరినీ ప్రేమించరు అనేవాడు. ప్రతి ఒక్కరికి ఎంత ప్రేమ ఇచ్చారంటే ప్రతి ఒక్కరు బాబా నా వాడు అనుకునేవారు. ఇదే సంబంధ, సంపర్కం యొక్క విశేషత. చూసే విషయంలో ప్రతి ఆత్మ యొక్క విశేషతను లేదా గుణాన్ని చూసేవారు. ఆలోచించటంలో కూడా, వీరు మాలలో చివరి నెంబర్ పూస అని తెలిసినప్పటికీ అటువంటి ఆత్మల పట్ల కూడా సదా ముందుకు వెళ్ళాలి అనుకుని ప్రతి ఆత్మ పట్ల శుభచింతన ఉండేది. ఈ విశేషతలన్నింటినీ పిల్లలందరు అనుభవం చేసుకున్నారు. ఈ అన్ని విషయాలలో సమానంగా అవ్వటం అంటే తండ్రిని అనుసరించటం. ఇలా అనుసరించడం ఏమైనా కష్టమా? దీనినే స్నేహం, దీనినే బదులు ఇవ్వటం అంటారు.

ప్రతి ఒక బిడ్డ ఇప్పటి వరకు ఎంత బదులు ఇచ్చారు? అని బాప్‌దాదా చూస్తున్నారు. లక్ష్యం అయితే అందరికీ ఉంది కానీ ప్రత్యక్షజీవితంలోనే నెంబర్ ఉంది. అందరు మొదటి నెంబర్‌గా అవ్వాలనుకుంటున్నారు, రెండు, మూడు నెంబర్లుగా అవ్వడానికి ఎవరు ఇష్టపడరు. ఇలా లక్ష్యం శక్తిశాలిగా బాగా పెట్టుకున్నారు కానీ లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా అవ్వటమే - సమానంగా అవ్వటం. బ్రహ్మాబాబా ధైర్యంతో తొలి అడుగు ఏమి వేసారు? ఆ అడుగు ద్వారానే ఆది నుండి స్వయాన్ని కోటానుకోట్ల భాగ్యవంతులుగా అనుభవం చేసుకున్నారు, ఆ అడుగు ఏమిటి? ధైర్యం యొక్క తొలి అడుగు - అన్ని విషయాలలో సమర్పణ అవ్వటం. అన్నింటిని సమర్పణ చేసారు. ఏమౌతుందో, ఎలా అవుతుందో అని ఏమీ ఆలోచించలేదు. ఒక సెకనులో బాబా యొక్క శ్రేష్ట సలహానుసారంగా బాబా సైగ చేసారు, బాబా సైగ చేయగానే బ్రహ్మాబాబా కర్మ చేసారు లేదా అడుగు వేసారు. దీనినే ధైర్యం యొక్క మొదటి అడుగు అంటారు. తనువుని కూడా సమర్పణ చేసారు. మనస్సుని కూడా సదా మన్మనాభవ యొక్క విధి ద్వారా సిద్ధిస్వరూపంగా చేసుకున్నారు. అందువలన మనస్సు అంటే ప్రతి సంకల్పంలో సిద్ధి అంటే సఫలతా స్వరూపంగా అయ్యారు. ధనాన్ని కూడా భవిష్యత్తు యొక్క చింత ఏదీ లేకుండా నిశ్చింతగా ధనాన్ని కూడా సమర్పణ చేసారు ఎందుకంటే ఇది ఇవ్వటం కాదు కానీ కోటానుకోట్లు పొందటం అనే నిశ్చయం ఉండేది. అలాగే సంబంధాన్ని కూడా సమర్పితం చేసారు అంటే లౌకిక సంబంధాలను అలౌకిక సంబంధంలోకి పరివర్తన చేసుకున్నారు. వదలలేదు, కళ్యాణం చేసారు, పరివర్తన చేసారు. నా బుద్ధి అనే దానిని, అభిమానం యొక్క బుద్ధిని సమర్పణ చేసారు. అందువలన తనువు, మనస్సు,

Created by Universal Document Converter

బుద్ధి ద్వారా సదా నిర్మలంగా, శీతలంగా, సుఖదాయిగా అయిపోయారు. లౌకిక పరివారం నుండి మరియు ప్రపంచం యొక్క అజ్ఞాని ఆత్మల నుండి పరిస్థితులు వచ్చాయి కానీ సంకల్పంలో కానీ, స్వప్నంలో కానీ ఎప్పుడూ సంశయం యొక్క సూక్ష్మ స్వరూపం రాలేదు, సంకల్పమాత్రంగా కూడా అలజడిలోకి రాలేదు. బ్రహ్మాబాబా యొక్క విశేష అద్భుత విషయం ఏమిటంటే, మీ అందరి ఎదురుగా సాకార రూపంలో బ్రహ్మాబాబా ఉదాహరణగా ఉన్నారు కానీ బ్రహ్మాబాబా ఎదురుగా ఏ సాకార ఉదాహరణ లేదు. కేవలం స్థిరమైన నిశ్చయం మరియు బాబా శ్రీమతమే ఆధారం. మీకైతే చాలా సహజం, తర్వాత వచ్చేవారికి ఇంకా సహజం. ఎందుకంటే అనేకాత్మల పరివర్తన యొక్క శ్రేష్టజీవితం మీ ఎదురుగా ఉదాహరణగా ఉంటుంది. ఇది చేయాలి, ఇలా తయారవ్వాలి అని స్పష్టంగా ఉంటుంది. అందువలన మీకు ఎందుకు?, ఏమిటి?అనే ప్రశ్నలు వచ్చే అవకాశమే లేదు, అన్నీ చూస్తున్నారు. కానీ బ్రహ్మాబాబాకి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. ఏమి చేయాలి, ఇక ముందు ఏమౌతుందో, ఒప్పు చేస్తున్నానా లేదా తప్పు చేస్తున్నానా ఇలా సంకల్పాలు రావటం సంభవం కానీ సంభవాన్ని అసంభవంగా చేసారు. ఒకే బలం, ఒకే నమ్మకం వీటి ఆధారంగా నిశ్చయబుద్ధి నెంబర్‌వన్ విజయీగా అయిపోయారు. ఈ సమర్పణత కారణంగానే బుద్ధి సదా తేలికగా ఉండేది, బుద్ధిపై ఏ భారం ఉండేది కాదు. మనస్సు నిశ్చింతగా ఉంది. ముఖంలో సదా నిశ్చింతాచక్రవర్తి యొక్క గుర్తులు స్పష్టంగా చూసారు. ఆదిలో ఒకసారి 350 మంది పిల్లలకి రొట్టెలు చేయడానికి పిండి లేదు మరియు సమయానికి పిల్లలకు భోజనం పెట్టాలి! ఆలోచించండి, అటువంటి సమయంలో ఎవరైనా నిశ్చింతగా ఉండగలరా? ఒంటి గంటకు గంట మ్రోగించాలి, 11 గంటల వరకు పిండి లేదు, అలాంటి సమయంలో ఎవరు నిశ్చింతగా ఉండగలరు? అటువంటి పరిస్థితిలో కూడా బ్రహ్మాబాబా హర్షితంగా, అచంచలంగా ఉన్నారు. ఇది బాబా బాధ్యత, నాది కాదు, నేను కూడా బాబా బిడ్డను, బాబా వాడిని, నేను నిమిత్తుడను ఇలా నిశ్చయంగా మరియు నిశ్చింతగా ఎవరు ఉండగలరు? మనస్సు, బుద్ధితో సమర్పితం అయిన ఆత్మ ఉండగలదు. ఏమౌతుందో తెలియదు, అందరు ఆకలితో ఉండిపోరు కదా, అది అవ్వదు కదా, అలా అవ్వదు కదా ఇలా వ్యర్ధసంకల్పాలు లేదా సంశయసంకల్పాలు వచ్చే అవకాశం ఉన్నప్పటికి బాబా రక్షకుడు, కళ్యాణకారి అని సమర్ధ సంకల్పాలే నడిచాయి. ఇదే సమర్పణ యొక్క విశేషత. ఎలా అయితే బ్రహ్మాబాబా సమర్పణ యొక్క ధైర్యం యొక్క తొలిఅడుగు వేసారో అలాగే తండ్రిని అనుసరించండి. నిశ్చయానికి విజయం తప్పక లభిస్తుంది. అప్పుడు సమయానికి పిండి వచ్చేసింది, గంట కూడా మ్రోగించారు మరియు పాస్ అయిపోయారు. దీనినే ప్రశ్నార్ధకం అంటే వంకర మార్గానికి వెళ్ళకుండా కళ్యాణం యొక్క బిందువు పెట్టడం అంటారు. బిందువు పెట్టాలి. ఈ విధి ద్వారానే పరిస్థితి సహజం అవుతుంది మరియు సిద్ధి కూడా ప్రాప్తిస్తుంది. బ్రహ్మాబాబా యొక్క అద్భుతం ఇదే. ఈరోజు మొదటి ఒక అడుగు చెప్పాను.చింత యొక్క బరువు నుండి నిశ్చింత అయిపోండి. దీనినే స్నేహానికి బదులు ఇవ్వటం అంటారు. మంచిది!

సదా ప్రతి అడుగులో బాబాని అనుసరించేవారికి, ప్రతి అడుగులో స్నేహానికి బదులు ఇచ్చేవారికి, సదా నిశ్చయబుద్ధి అయ్యి నిశ్చింత చక్రవర్తిగా ఉండేవారికి, మనసా, వాచా, కర్మణా, సంబంధంలో బాబా సమానంగా అయ్యేవారికి, సదా శుభచింతకులకు, సదా ప్రతి ఒక్కరిలో విశేషతను చూసేవారికి, ప్రతి ఆత్మను సదా ముందుకు తీసుకువెళ్ళేవారికి, ఈవిధమైన బాబా సమానమైన పిల్లలకు స్నేహి బాబా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# సంగమయుగంలో నెంబర్‌వన్ పూజ్యులుగా అయ్యే అలౌకిక విధి......26-1-88

పరమశిక్షకుడైన బాప్‌దాదా తన పిల్లలకు ప్రతి ఆత్మలో విశేషతను చూసే ప్రేరణ ఇస్తూ మాట్లాడుతున్నారు :-

ఈరోజు అనాది తండ్రి మరియు ఆది తండ్రి తన పిల్లలను అనాది సాలిగ్రామాలుగా మరియు ఆది బ్రాహ్మణ పిల్లలుగా రెండు రూపాలతో చూస్తున్నారు. సాలిగ్రామ రూపంలో కూడా పరమపూజ్యులు మరియు బ్రాహ్మణుల నుండి దేవతగా అయ్యే రూపంలో కూడా మహిమ మరియు పూజాయోగ్యులు. ఆది మరియు అనాది తండ్రులు ఇద్దరు రెండు రూపాలుగా పూజ్యులైన ఆత్మలను చూసి హర్షిస్తున్నారు. అనాది తండ్రి ఆదిపిత సహితంగా అంటే బ్రహ్మాబాబా మరియు బ్రాహ్మణ పిల్లలను తన కంటే కూడా ఎక్కువగా రెండు రూపాలతో పూజ్యులుగా తయారు చేసారు. అనాది తండ్రి యొక్క పూజ అయితే కేవలం ఒక నిరాకార రూపంలోనే జరుగుతుంది కానీ బ్రహ్మాతో పాటు బ్రాహ్మణ పిల్లల పూజ నిరాకారం మరియు సాకారం రెండు రూపాలతో జరుగుతుంది. అంటే బాబా తన పిల్లలను తన కంటే కూడా ఎక్కువగా రెండు రూపాలతో మహాన్‌గా తయారుచేస్తున్నారు.

ఈరోజు బాప్‌దాదా పిల్లల విశేషతలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క విశేషత ఎవరిది వారిది. కొంతమంది బాబా యొక్క మరియు సర్వ బ్రాహ్మణాత్మల విశేషతలను తెలుసుకుని స్వయంలో సర్వ విశేషతలను ధారణ చేసి శ్రేష్టంగా అంటే విశేషాత్మగా అయ్యారు. మరికొంతమంది విశేషతలను తెలుసుకుని మరియు చూసి సంతోషిస్తారు కానీ స్వయంలో ఆ విశేషతలను ధారణ చేసే ధైర్యం లేదు; ఇంకొందరు ప్రతి ఆత్మలో లేదా బ్రాహ్మణ పరివారంలో విశేషత ఉన్నప్పటికీ కూడా విశేషత యొక్క గొప్పతనంతో చూడటంలేదు, ఒకరినొకరు సాధారణ రూపంతో చూస్తున్నారు. విశేషతను చూసే లేదా తెలుసుకునే అభ్యాసం లేదు, గుణాలను గ్రహించే బుద్ధి లేని కారణంగా విశేషత అంటే గుణాన్ని తెలుసుకోలేకపోతున్నారు. ప్రతి ఒక బ్రాహ్మణాత్మలో ఏదోక విశేషత తప్పకుండా నిండి ఉంది. 16 వేల మాలలోని చివరి పూస అయినా కానీ వారిలో కూడా ఏదోక విశేషత ఉంటుంది అందువలనే బాబా యొక్క దృష్టి ఆ ఆత్మపై పడుతుంది. భగవంతుని దృష్టి పడింది లేదా భగవంతుడు తనవారిగా చేసుకున్నారు అంటే తప్పక ఏదో విశేషత ఉంటుంది. అందువలనే ఆ ఆత్మ బ్రాహ్మణుల జాబితాలోకి వచ్చింది. కానీ సదా ప్రతి ఒక్కరి విశేషతను చూడటం మరియు తెలుసుకోవటంలో నెంబర్‌వారీ అవుతున్నారు. బాప్‌దాదాకి తెలుసు - జ్ఞానం యొక్క ధారణలో, సేవలో లేదా స్మృతిలో బలహీనంగా ఉన్నా కానీ బాబాని తెలుసుకునే మరియు బాబా వారిగా అయ్యే విశాలబుద్ధి, బాబాని చూసే దివ్యదృష్టి అనే విశేషత అయితే ఉంటుంది. ఈరోజుల్లో ప్రసిద్ధ విద్వాంసులు కూడా తెలుసుకోలేకపోతున్నారు, గ్రహించలేకపోతున్నారు కానీ ఆ ఆత్మలు తెలుసుకున్నారు. కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అనే జాబితాలోకి అయితే వచ్చేసారు కదా! అందువలన కోట్లలో విశేష ఆత్మలుగా అయిపోయారు కదా! విశేషమైనవారు ఎందుకు అయ్యారు? ఎందుకంటే ఉన్నతోన్నతమైన తండ్రి వారిగా అయ్యారు. సర్వ ఆత్మలలోకెల్లా బ్రాహ్మణాత్మలు విశేషమైనవారు. కొంతమంది తమ విశేషతను కార్యంలో

Created by Universal Document Converter

ఉపయోగిస్తున్నారు అందువలన ఆ విశేషత వృద్ధి అవుతూ ఉంటుంది మరియు ఇతరులకు కూడా కనిపిస్తుంది మరికొంతమందిలో విశేషత అనే బీజమైతే ఉంది కానీ కార్యంలోకి తీసుకురావటం అంటే బీజాన్ని భూమిలో నాటడం. ఎప్పటి వరకు బీజాన్ని భూమిలో నాటరో అంత వరకు చెట్టు పైకి రాదు, విస్తారాన్ని పొందదు. మరికొంతమంది పిల్లలు విశేషత అనే బీజాన్ని విస్తారంలోకి కూడా తీసుకువస్తున్నారు అంటే వృక్ష రూపంలో వృద్ధిని కూడా పొందుతున్నారు, ఫలాన్ని కూడా పొందుతున్నారు కానీ ఫలం ఎప్పుడైతే వస్తుందో ఆ ఫలాన్ని తినడానికి పక్షులు కూడా వస్తాయి. అంటే ఫలం వచ్చేసరికి నేను విశేషాత్మను, ఇది నా విశేషత అని ఈ రూపంలో మాయ వచ్చేస్తుంది. బాబా ద్వారా ప్రాప్తించిన విశేషత ఇది అని అనుకోరు. విశేషత నింపింది బాబా. బ్రాహ్మణులుగా అయ్యారు కనుకే విశేషత వచ్చింది. బ్రాహ్మణజీవితం యొక్క వరం, బాబా ఇచ్చిన వరం. అందువలన ఫలం తర్వాత అంటే సేవలో సఫలత వచ్చిన తర్వాత ఈ విషయం యొక్క ధ్యాస పెట్టుకోవటం చాలా అవసరం. లేకపోతే మాయ అనే పక్షి ఫలాన్ని ఎంగిలి చేసేస్తాయి లేదా క్రింద పడేస్తాయి. ఖండితమూర్తులకు పూజ జరగదు, ఇది విగ్రహం అని బావిస్తారు కానీ పూజించరు. అలాగే బ్రాహ్మణాత్మలు కూడా సేవాఫలం అంటే సేవలో సఫలతను పొందుతున్నారు కానీ నేను అనే బావం పక్షి రూపంలో ఫలాన్ని ఖండితం చేసేసింది కనుక వీరు సేవ చాలా బాగా చేస్తారు, మహారథీలు, సేవాధారులు అని బావిస్తారు కానీ సంగమయుగంలో కూడా సర్వ బ్రాహ్మణ పరివారం యొక్క మనస్సులో స్నేహానికి పాత్రులుగా లేదా పూజ్యులుగా కాలేరు.

సంగమయుగంలో హృదయపూర్వక స్నేహాన్ని, హృదయపూర్వక గౌరవాన్ని పొందటమే పూజ్యులుగా అవ్వటం. ఫలం వచ్చిన తర్వాత నేను అనే భావంలోకి వచ్చేవారు ఇటువంటి పూజ్యులుగా కాలేరు. 1. హృదయపూర్వకంగా ఉన్నతమైనవారిగా అంగీకరించటం, ఉన్నతమైనవారిని పూజ్యులు అని అంటారు. ఈరోజుల్లో ప్రపంచంలో కూడా తండ్రి ఉన్నతమైనవాడు కనుక పిల్లలు పూజ్యులైన తండ్రి గారు అని పిలుస్తారు లేదా వ్రాస్తారు. ఇలా హృదయపూర్వకంగా ఉన్నతంగా అంగీకరించటం అంటే హృదయపూర్వకంగా గౌరవం ఇవ్వటం. 2. బాహ్యంగా మర్యాదానుసారం గౌరవం ఇవ్వవలసి ఉంటుంది. హృదయపూర్వకంగా ఇవ్వటంలో మరియు ఇవ్వాలి కదా అని ఇవ్వటంలో ఎంత తేడా ఉంటుంది! పూజ్యులుగా అవ్వటం అంటే హృదయంతో అందరు అంగీకరించాలి, ఎక్కువమంది అంగీకరించాలి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా – 5% మంది అయితే మిగిలిపోతారు కానీ ఎక్కువమంది హృదయంతో అంగీకరించాలి; సంగమయుగంలో పూజ్యులుగా అవ్వటం అంటే ఇదే. పూజ్యులుగా అయ్యే సంస్కారం ఇప్పటి నుండే నింపుకోవాలి. కానీ భక్తి మార్గంలో పూజ్యులుగా అవ్వటంలో మరియు ఇప్పటి పూజ్యులుగా అవ్వటంలో తేడా ఉంది. ఇప్పుడు మీ శరీరానికి పూజ జరగదు, ఎందుకంటే అంతిమ పాత శరీరం మరియు తమోగుణి తత్వాలతో తయారైన శరీరం కనుక ఇప్పుడు పూలహారం వేయరు, భక్తిమార్గంలో అయితే దేవతలకు పూలహారం వేస్తారు కదా! పూజకు గుర్తు – అగరువత్తి వెలిగించటం, దండ వేయటం, హారతి ఇవ్వటం, కీర్తన చేయటం, తిలకం పెట్టటం. సంగమయుగంలో ఈ స్థూల విధి ఉండదు. కానీ సంగమయుగంలో సదా హృదయంతో ఆ పూజ్యాత్మల పట్ల సత్యమైన స్నేహం అనే హారతిని త్రిప్పుతూ ఉంటారు. ఆత్మల ద్వారా సదా ఏదోక ప్రాప్తి యొక్క కీర్తన చేస్తూ ఉంటారు. సదా ఆ ఆత్మల పట్ల శుభభావన అనే అగరువత్తి లేదా

Created by Universal Document Converter

దీపాన్ని వెలిగిస్తూ ఉంటారు. ఆ ఆత్మలు ఎలా అయితే బాబాకి బలిహారం అయిపోయారో అలాగే వారిని చూసి ఇతరాత్మలలో కూడా బాబాకి బలిహారం అవ్వాలనే ఉల్లాసం వస్తుంది. అంటే బాబాపై బలిహారం అయ్యే హారం ఆ ఆత్మలకు స్వతహాగానే ప్రాప్తిస్తుంది. అటువంటి ఆత్మలు సదా స్మృతిస్వరూప తిలకధారిగా ఉంటారు. ఈ అలౌకిక విధి ద్వారా ఈ సమయంలో పూజ్యాత్మలుగా అవుతున్నారు.

భక్తిమార్గంలో పూజ్యులుగా అవ్వటం కంటే ఇప్పటి పూజయే శ్రేష్టమైనది. ఎలా అయితే భక్తిమార్గం యొక్క పూజ్యాత్మల దగ్గర ఉన్నది రెండు ఘడియలే అయినా కానీ ఆ మూర్తి ఎదురుగా వెళ్ళటం ద్వారా ఆ రెండు ఘడియలు అయినా శాంతి, శక్తి, సంతోషం యొక్క అనుభవం అవుతుంది అదేవిధంగా సంగమయుగి పూజ్యాత్మల ద్వారా ఇప్పుడు కూడా రెండు ఘడియలు లేదా ఒక ఘడియ అయినా దృష్టి లభించటం ద్వారా సంతోషం, శాంతి మరియు ఉల్సాహ, ఉల్లాసాల శక్తి అనుభవం అవుతాయి. ఇటువంటి పూజ్యాత్మలు అంటే నెంబర్‌వన్ విశేషాత్మలు. రెండు, మూడు నెంబరు వారి గురించి అయితే చెప్పాను వారి గురించి ఏమి విస్తారం చేయను! అందరు విశేషాత్మల జాబితాలో ఉన్నారు కానీ ఒకటి, రెండు, మూడు ఇలా నెంబర్‌వారీగా ఉన్నారు. లక్ష్యం అయితే అందరికీ నెంబర్‌వన్ అవ్వాలి అని. ఇటువంటి పూజ్యులుగా అవ్వండి. ఎలా అయితే బ్రహ్మాబాబా యొక్క గుణాల పాటలు పాడతారు కదా! పూజ్యులు అయిన వారి ఈ విశేషతలన్నీ లేదా నెంబర్‌వన్ విశేషాత్మ అయిన వారి గుర్తులు అన్నీ బ్రహ్మాబాబాలో చూసారు లేదా విన్నారు కదా! సాకార బ్రహ్మ యొక్క ఆత్మ నెంబర్‌వన్ సంగమయుగీ పూజ్యులు నుండి భవిష్యత్తులో నెంబర్‌వన్ పూజ్యులుగా అవుతుంది లక్ష్మీ,నారాయణులు నెంబర్‌వన్ పూజ్యులు కదా! అలాగే మీరందరు కూడా ఆవిధంగా తయారవ్వవచ్చు.

ఎలా అయితే శివబాబాతో పాటు బ్రహ్మాబాబా యొక్క అద్భుతం గురించి పాడతారో అదేవిధంగా మీరందరు కూడా సదా అద్భుతమైన సంకల్పం. మాట లేదా కర్మ చేయండి. అద్భుతం జరిగితే గొడవ ఏదీ ఉండదు. అద్భుతం చేయకపోతే గొడవ చేస్తారు. సంకల్పాల యొక్క గొడవ, వాణీ ద్వారా గొడవ చేస్తున్నారు. సంకల్పాలలో కూడా వ్యర్థసంకల్పాలు వస్తే అది గొడవే కదా! గొడవ కాదు, అద్భుతం చేయాలి. ఎందుకంటే ఆదిపిత బ్రహ్మ యొక్క బ్రాహ్మణపిల్లలు సదా పూజ్యులుగా కీర్తించబడతారు. ఇప్పుడు అంతిమ జన్మలో కూడా చూడండి! అన్నింటికంటే ఉన్నతవర్ణంగా దేనికి మహిమ జరుగుతుంది? బ్రాహ్మణవర్ణం ఉన్నతవర్ణం అని అంటారు కదా! ఉన్నతమైన పేరు మరియు ఉన్నతమైన పని కొరకు కూడా బ్రాహ్మణులనే పిలుస్తారు, ఎవరి కళ్యాణం కోసమైనా కానీ బ్రాహ్మణులనే పిలుస్తారు. ఇలా అంతిమజన్మ వరకు కూడా బ్రాహ్మణాత్మల నామం మరియు కర్తవ్యం ఉన్నతమైనవిగా ప్రసిద్ధమయ్యాయి, ఇది పరంపరగా వస్తుంది. కేవలం పేరుతోనే పని అయిపోతుంది. పని మీది కానీ మీ పేరు పెట్టుకున్న వారి ద్వారా కూడా పని అయిపోతుంది. దీని ద్వారా చూడండి, సత్యమైన బ్రాహ్మణాత్మలకు ఎంత మహిమ ఉంటుందో మరియు ఎంత మహాన్‌గా ఉంటుందో! బ్రాహ్మణులు అనే పేరు కూడా అవినాశి అయిపోయింది. అవినాశి ప్రాప్తి గల జీవితం అయిపోయింది. బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత – శ్రమ తక్కువ, ప్రాప్తి ఎక్కువ. ఎందుకంటే ప్రేమ ఉంటే శ్రమ అనిపించదు. బ్రాహ్మణులు ఇప్పుడు అంతిమ జన్మలో కూడా శ్రమ చేయటంలేదు, విశ్రాంతిగా తింటున్నారు. మీ పేరు ద్వారా పని చేసినా కానీ ఆకలితో ఉండరు. ఈ సమయంలోని

Created by Universal Document Converter

బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతలకు గుర్తులు ఈవిధంగా ఇప్పటి వరకు చూస్తున్నారు. ఇంత శ్రేష్ట విశేషాత్మలు. అర్ధమైందా!

వర్తమాన సమయంలో పూజ్యులే భవిష్య పూజ్యులు. వీరినే విశేషాత్మలు, నెంబర్‌వన్ అని అంటారు. కనుక పరిశీలించుకోండి. బ్రహ్మాబాబా యొక్క కథ చెప్తున్నాను కదా! ఇప్పుడు ఇంకా కూడా మిగిలిపోయింది. బ్రహ్మాబాబా యొక్క ఈ విశేషతను సదా ఎదురుగా ఉంచుకోండి. ఇతర ఏ విషయాలలోకి వెళ్ళకండి, విశేషతలను చూడండి మరియు వర్ణన చేయండి. ప్రతి ఒక్కరికి విశేషత యొక్క గొప్పతనాన్ని వినిపించి విశేషంగా తయారుచేయండి. తయారుచేయటం అంటే స్వయం విశేషంగా అవ్వటం. అర్ధమైందా? మంచిది.

**నలువైపుల ఉన్న నెంబర్‌వన్ విశేషాత్మలందరికీ, బ్రాహ్మణజీవితం యొక్క విశేషాత్మలందరికీ, సదా బ్రహ్మాబాబాను ఎదురుగా ఉంచుకుని సమానంగా అయ్యే పిల్లలకు, అనాది తండ్రి, ఆది తండ్రి రెండు రూపాల ద్వారా సర్వ సాలిగ్రామాలకు మరియు సాకారి బ్రాహ్మణాత్మలకు స్నేహపూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ధైర్యం యొక్క రెండవ అడుగు - సహనశీలత....30-1-88

**(బ్రహ్మాబాబా యొక్క జీవితకథ)**

సర్వుల స్నేహి, సర్వశక్తివంతుడైన బాబా తన మహావీరులైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు సర్వశక్తివంతుడైన బాబా తన మొదటి శ్రేష్ట రచనను చూస్తున్నారు. మొదటి రచన బ్రాహ్మణుల రచన. ఆ మొదటి రచనలో బ్రహ్మాని మొదటి నెంబర్ అని అంటారు. మొదటి రచనలో మొదటి నెంబర్ అయిన కారణంగానే బ్రహ్మాను ఆదిదేవుడు అని అంటారు. ఆదిదేవ్ అనే పేరుతో ఈ ఆబూ పర్వతంపై స్మృతిచిహ్నాం కూడా ఉంది. ఆదిదేవుడు అంటే ఆదిరచయిత అని కూడా అంటారు మరియు ఆదిదేవుడు అంటే నూతన సృష్టి ఆదిలో మొదటి నెంబర్ దేవుడు అని అర్ధం. శ్రీ కృష్ణుని రూపంలో మొదటి దేవాత్మగా బ్రహ్మాయే అవుతారు. అందువలన నూతన సృష్టి ఆది యొక్క ఆదిదేవుడు అని అంటారు. సంగమయుగంలో కూడా ఆది రచన యొక్క మొదటి నెంబర్ అంటే ఆదిదేవుడు అని అనండి లేదా బ్రాహ్మణాత్మల రచయిత బ్రహ్మా అని అయినా అనండి ఎలాగైనా కానీ ఈ సంగమయుగం మరియు సృష్టి యొక్క ఆది - రెండు సమయాలలో ఆది ఆత్మ కనుక ఆదిదేవుడు అని అంటారు.

బ్రహ్మాయే మొదటగా కర్మాతీతఫరిస్తా అవుతారు. బ్రహ్మా నుండి ఫరిస్తా మరియు ఫరిస్తా నుండి దేవత. ఇలా అన్నింటిలో నెంబర్‌వన్. ఇలా నెంబర్‌వన్ ఎందుకు అయ్యారు? ఏ విధి ద్వారా నెంబర్‌వన్ సిద్ధిని పొందారు? బ్రాహ్మణాత్మలైన మీరందరు కూడా బ్రహ్మానే అనుసరించాలి. ఏమి అనుసరించాలి? బ్రహ్మా యొక్క మొదటి అడుగు - సమర్పణత అని ఇంతకు ముందు చెప్పాను. మొదటి అడుగులో కూడా అన్ని రూపాలతో సమర్పణ అయ్యి చూపించారు. రెండవ అడుగు - సహనశీలత. సమర్పణ అయ్యారు కనుక బాబా ద్వారా శ్రేష్ట వారసత్వం అయితే లభించింది కానీ ప్రపంచం వారి ద్వారా ఏమి లభించింది? అందరికంటే ఎక్కువగా నిందలు

Created by Universal Document Converter

వర్షం ఎవరిపై పడింది? ఆత్మలైన మీకు కూడా నిందలు వచ్చాయి లేదా హత్యాచారం జరిగింది కానీ ఎక్కువ క్రోధం లేదా నిందలు బ్రహ్మాబాబాపైనే వేసారు. లౌకిక జీవితంలో ఎప్పుడూ కూడా ఒక అశుద్ధ మాట కూడా వినలేదు కానీ బ్రహ్మగా అయిన తర్వాత అశుద్ధమాటలు(తిట్లు) వినటంలో కూడా నెంబర్‌వన్‌గా అయ్యారు. అందరికంటే ఎక్కువగా సర్వులతో స్నేహి జీవితాన్ని గడిపారు కానీ లౌకిక జీవితంలో ఎంతగా సర్వులకు స్నేహిగా ఉన్నారో అంతగా ఈ అలౌకిక జీవితంలో సర్వులకు శత్రువు అయ్యారు. పిల్లలపై హత్యాచారం జరిగింది అంటే పరోక్షంగా బాబాపై కూడా హత్యాచారం జరిగినట్లే కదా! కానీ సహనశీలతా గుణం ద్వారా లేదా సహనశక్తి యొక్క ధారణ ద్వారా సదా నవ్వుతూ ఉండేవారు, ఎప్పుడూ వాడిపోలేదు.

ఎవరైనా ప్రశంసిస్తే నవ్వుతూ ఉండటాన్ని సహనశీలత అని అనరు. కానీ శత్రువుగా అయ్యి, క్రోధితులుగా అయ్యి తిట్ల వర్షం కురిపించినా కానీ ఆ సమయంలో కూడా సదా నవ్వుతూనే ఉండాలి. సంకల్పమాత్రంగా కూడా వాడిపోయే గుర్తులు ముఖంలో ఉండకూడదు. దీనినే సహనశీలత అని అంటారు. శత్రువు అయిన ఆత్మను కూడా దయాభావనతో చూడటం, మాట్లాడటం, సంపర్కంలోకి రావడాన్నే సహనశీలత అని అంటారు. స్థాపనాకార్యంలో, సేవాకార్యంలో అప్పుడప్పుడు చిన్న, అప్పుడప్పుడు పెద్ద తుఫానులు వచ్చాయి. పెద్ద పర్వతాన్ని కూడా చేతితో ఒక చిన్న బంతి వలె తీసుకువచ్చాడు అని స్మృతిచిహ్న శాస్త్రాలలో మహావీర్ హనుమంతుని గురించి చూపిస్తారు కదా! అలాగే ఎంత పెద్ద పర్వతంలాంటి సమస్య అయినా, తుఫాను అయినా, విఘ్నం అయినా కానీ పర్వతం అంటే పెద్ద విషయాన్ని చిన్న ఆటబొమ్మగా చేసుకుని ఆట వలె దాటేశారు మరియు పెద్ద విషయాన్ని సదా తేలికగా చేసుకుని స్వయం కూడా తేలికగా ఉన్నారు మరియు ఇతరులను కూడా తేలికగా చేసారు. దీనినే సహనశీలత అంటారు. చిన్న రాయిని పర్వతంగా కాదు కానీ పర్వతాన్ని బంతిగా చేసుకున్నారు. విస్తారాన్ని సారంలోకి తీసుకురావటమే సహనశీలత. విఘ్నాలను, సమస్యలను స్వయం యొక్క మనస్సులో లేదా ఇతరుల ముందు విస్తారం చేయటం అంటే పర్వతంగా చేసుకోవటం. విస్తారంలోకి వెళ్ళకుండా క్రొత్తదేమీ కాదు అని బిందువు పెట్టి బిందువుగా అయ్యి ముందుకు వెళ్ళాలి దీనినే విస్తారాన్ని సారంలోకి తీసుకురావటం అని అంటారు. బ్రహ్మాబాబా సమానంగా సహనశీల శ్రేష్ఠాత్మ సదా జ్ఞానం, యోగం యొక్క సారంలో స్థితులై విస్తారాన్ని, సమస్యలను, విఘ్నాలను కూడా సారంలోకి తీసుకువస్తుంది. ఎలా అయితే సుదూర మార్గంలో వెళ్ళటంలో సమయం, శక్తులు సమాప్తి అయిపోతాయి అంటే ఎక్కువ ఖర్చు అవుతాయి. అలాగే విస్తారం అంటే సుదూర మార్గంలో వెళ్ళటం; సారం అంటే అడ్డదారిలో వెళ్ళటం. ఇద్దరూ వెళ్తారు కానీ అడ్డదారిలో వెళ్ళేవారికి సమయం, శక్తులు రక్షించబడతాయి కనుక నిరాశ పడరు, బలహీనం అవ్వరు, సదా మజాలో నవ్వుతూ దాటేస్తారు దానినే సహనశీలత అని అంటారు.

సహనశీలశక్తి ఉన్నవారు ఏమిటి ఇలా కూడా జరుగుతుందా! అని ఎప్పుడూ భయపడరు. సదా సంపన్నంగా ఉన్న కారణంగా జ్ఞానం యొక్క, స్మృతి యొక్క లోతులకి వెళ్తారు. భయపడేవారు ఎప్పుడు లోతులకు వెళ్ళలేరు. సారంలో ఉండేవారు సదా నిండుగా ఉంటారు, అందువలన నిండుగా, సంపన్నంగా ఉండే వస్తువు లోతుగా ఉంటుంది. విస్తారం గలవారు ఖాళీగా ఉంటారు అందువలన ఖాళీ ఉన్న వస్తువు సదా ఊగుతూ, తొణుకుతూ ఉంటుంది. అదేవిధంగా విస్తారం

Created by Universal Document Converter

చేసేవారు ఇది ఎందుకు, ఇది ఏమిటి, ఇలా కాదు అలా, ఇలా అవ్వకూడదు……ఇలా సంకల్పాలలో కూడా తొణుకుతూ ఉంటారు మరియు మాటలో కూడా అందరి ముందు ఊగుతూ ఉంటారు. ఎవరైతే హద్దుమీరి ఊగిపోతూ ఉంటే ఏమౌతుంది? ఆవేశపడతారు, ఇలా స్వయమే ఊగుతారు, స్వయమే ఆవేశపడతారు మరియు స్వయమే మరలా అలసిపోతారు. సహనశీలత ఉన్నవారు ఈ అన్ని విషయాల నుండి రక్షించబడతారు. అందువలన సదా మజాలో ఉంటారు, ఊగరు, ఎగురుతారు.

రెండవ అడుగు - సహనశీలత. ఇలా బ్రహ్మాబాబా నడిచి చూపించారు. సదా స్థిరంగా, అచంచలంగా, సహజస్వరూపంలో మజాలో ఉండేవారు, శ్రమతో కాదు. దీని అనుభవం 14 సంవత్సరాలు తపస్సు చేసిన పిల్లలు చేసుకున్నారు. 14 సం॥లు 14 సంవత్సరాలుగా అనిపించాయా లేదా కొన్ని ఘడియలుగా అనిపించాయా? మజాగా ఉన్నారా లేక శ్రమ అనిపించిందా? స్థూల శ్రమ యొక్క పరీక్షలు కూడా చాలా పెట్టాకరు. గారంగా పెరిగి వచ్చిన వారు ఎక్కడ మరియు పేడతో పిడకలు కూడా చేసేవారు ఎక్కడ! మెకానిక్‌గా కూడా చేశారు, చెప్పులు కుట్టే మాదిగలుగా కూడా చేశారు, తోటమాలిగా కూడా చేసారు. కానీ శ్రమ అనిపించిందా లేదా మజాగా అనిపించిందా? అన్నింటినీ దాటారు కానీ సదా మజా జీవితంగా అనుభవం చేసుకున్నారు. అయోమయం అయిన వారు పారిపోయారు మరియు ఎవరైతే మజాలో ఉన్నారో వారు అనేకులకు మజా జీవితాన్ని అనుభవం చేయిస్తున్నారు. ఇప్పుడు కూడా ఆ 14 సంవత్సరాలు రిపీట్ చేస్తే ఇష్టమే కదా! ఇప్పుడైతే సేవాకేంద్రంలో ఒకవేళ కొద్దిగా స్థూలపని చేయాల్సి వస్తే; దీని కోసమే సన్యాసం చేసానా, మేము ఈ పని కోసమే ఉన్నామా? అని అనుకుంటారు. మజాతో జీవించడాన్నే బ్రాహ్మణజీవితం అంటారు. స్థూల సాధారణ పని అయినా, వేల మంది సభలో వేదికపై ఉపన్యాసం చెప్పవలసి వచ్చినా రెండూ మజాతో చేయాలి. దీనినే మజా జీవితాన్ని జీవించటం అంటారు. అయోమయం అవ్వకూడదు. సమర్పణ అవ్వటం అంటే ఇవన్నీ చేయాల్సి ఉంటుందని నేను అనుకోలేదు, నేను టీచర్ అయ్యి వచ్చాను, ఈ స్థూల పని కోసం సన్యాసం చేసానా, బ్రహ్మాకుమారీ జీవితం అంటే ఇదేనా? ఇలా అనుకోవటాన్నే అయోమయ జీవితం అంటారు.

బ్రహ్మాకుమారి అవ్వటం అంటే మనస్సు యొక్క మజాలో ఉండటం, స్థూల మజాలలో ఉండటం కాదు. మనస్సు యొక్క మజా ద్వారా ఏ పరిస్థితిలోనైనా, ఏ కార్యంలోనైనా అయోమయం అవ్వడాన్ని మజాలోకి మార్చుకుంటారు మరియు మనస్సులో అయోమయం అయ్యేవారు శ్రేష్టసాధనాలు ఉన్నప్పటికీ, స్పష్టమైన విషయం అయినప్పటికీ సదా స్వయం అయోమయంలో ఉంటారు కనుక స్పష్ట విషయాన్ని కూడా అయోమయం చేసేస్తారు. మంచి సాధనాలు ఉన్నప్పటికీ సాధనాల ద్వారా మజా పొందలేరు. ఇది ఎలా అవుతుంది, ఇలా కాదు, అలా అవుతుంది - ఇలా స్వయం కూడా అయోమయం అవుతారు, ఇతరులను కూడా అయోమయం చేసేస్తారు. అయోమయమే సూత్రం అయితే అన్నీ కష్టంగానే అనిపిస్తాయి అని అంటారు కదా! అదేవిధంగా ఇటువంటి వారు మంచి విషయాలలో కూడా అయోమయం అయిపోతారు మరియు భయపడే విషయాలలో కూడా అయోమయం అయిపోతారు. ఎందుకంటే వృత్తి అయోమయం అయిపోయింది, మనస్సు అయోమయం అయితే వృత్తి యొక్క ప్రభావం స్వతహాగానే దృష్టిపై పడుతుంది మరియు దృష్టి కారణంగా సృష్టి కూడా అయోమయంగా కనిపిస్తుంది. బ్రహ్మాకుమారీ జీవితం అంటే

Created by Universal Document Converter

బ్రహ్మాబాబా సమానంగా ఆనందకర జీవితం. కానీ దీనికి ఆధారం సహనశీలత. సహనశీలతకు ఇంత విశేషత ఉంది. ఈ విశేషత కారణంగానే బ్రహ్మాబాబా సదా స్థిరంగా, అచంచలంగా ఉన్నారు.

రెండు రకాలైన సహనశీలత యొక్క పరీక్షల గురించి చెప్పాను. మొదటి పరీక్ష – ప్రజల ద్వారా తిట్లు మరియు హత్యాచారం. రెండవ పరీక్ష – యజ్ఞ స్థాపనలో రకరకాలుగా వచ్చిన విఘ్నాలు. మూడవ పరీక్ష – కొంతమంది బ్రాహ్మణ పిల్లలు కూడా ట్రైటర్‌గా (అక్కడ మాటలు ఇక్కడ, ఇక్కడి మాటలు అక్కడ చెప్పేవారు) అవ్వటం, మరియు చిన్న చిన్న విషయాలలో అసంతుష్టతను ఎదుర్కోవలసి రావటం. కానీ వీటిలో కూడా సదా అసంతుష్టతను సంతుష్టం చేసే భావన ద్వారా వారిని పరవశులుగా భావించి సదా కళ్యాణకారి భావన ద్వారా, సహనశీలత యొక్క శాంతిశక్తి ద్వారా ప్రతి ఒక్కరిని ముందుకు తీసుకువెళ్ళారు. ఎదుర్కొనేవారిని కూడా మధురత మరియు శుభబావన, శుభకామన ద్వారా సహనశీలత యొక్క పాఠాన్ని చదివించారు. దాని ద్వారా ఈరోజు ఎదుర్కునేవారు, రేపు క్షమించమని అడిగేవారు. వారి నోటి నుండి కూడా బాబా అంటే బాబాయే అనే మాట వచ్చేది. దీనినే సహనశీలత ద్వారా ఫెయిల్ అయిన వారిని కూడా పాస్ చేసి విఘ్నాలను దాటడం అని అంటారు. రెండవ అడుగు ఏమిటో విన్నారా? వినటం ఎందుకు? అడుగుపై అడుగు వేసేటందుకు. తండ్రిని అనుసరించడం అంటే బాబా సమానంగా అవ్వటం అని దీనినే అంటారు. సమానంగా తయారవ్వాలా లేక కేవలం దూరం నుండే చూడాలా? వీరులు కదా? పంజాబ్ మరియు మహారాష్ట్ర ఇద్దరు వీరులు కదా? అందరు వీరులు. దేశ,విదేశాల వారందరు స్వయాన్ని మహావీరులు అంటున్నారు. ఎవరినైనా కానీ కాలిబలం అని అంటే ఒప్పుకుంటారా? అంటే అందరు స్వయాన్ని మహావీరులుగా అనుకుంటున్నారు అని రుజువైంది. మహావీరులు అంటే బాబా సమానంగా అవ్వటం. అర్థమైందా? మంచిది.

**దేశ, విదేశాలలో బాబా సమానంగా అయిన వారికి, సదా బుద్ధి ద్వారా సమర్పితం అయిన ఆత్మలకు, సదా ప్రతి పరిస్థితిలో ప్రతి వ్యక్తితో సహనశీలిగా అయ్యి ప్రతి పెద్ద విషయాన్ని చిన్నదిగా చేసుకుని సహజంగా దాటేవారికి, సదా విస్తారాన్ని సారరూపం ద్వారా సారంలోకి తీసుకువచ్చేవారికి, సదా బ్రాహ్మణజీవితం యొక్క మజా జీవితం జీవించేవారికి, ఇలా బాబా సమానంగా అయ్యే మహావీర్ శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క సమానభవ యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బ్రహ్మాతల్లి - తండ్రికి తన బ్రాహ్మణపిల్లలపై ఉన్నరెండు శుభ ఆశలు......3-2-88

**సర్వుల యొక్క సర్వ ఆశలను పూర్తి చేసే బాప్‌దాదా తన శుభ ఆశాదీపాలైన పిల్లలకు హృదయపూర్వక స్నేహం యొక్క గొప్పతనం తెలియచేస్తూ అన్నారు –**

ఈరోజు విశ్వంలోని సర్వాత్మల యొక్క సర్వ ఆశలను పూర్తి చేసే బాప్‌దాదా తన శుభ ఆశల యొక్క ఆత్మిక దీపాలను చూస్తున్నారు. ఎలా అయితే బాబా సర్వుల యొక్క శుభ ఆశలను పూర్తి చేసేవారో అలాగే పిల్లలు కూడా బాబా యొక్క శుభ ఆశలను పూర్తి చేసేవారు. బాబా పిల్లల యొక్క ఆశలను పూర్తి చేస్తారు మరియు పిల్లలు బాబా యొక్క ఆశలను పూర్తి చేస్తారు. బాబాకి పిల్లలపై ఉన్న శుభ ఆశలు ఏమిటో తెలుసు కదా? ప్రతి ఒక బ్రాహ్మణాత్మ బాబా యొక్క ఆశలదీపం. దీపం అంటే సదా వెలుగుతూ ఉండే జ్యోతి. సదా వెలుగుతూ ఉండే దీపం ప్రియంగా అనిపిస్తుంది.

Created by Universal Document Converter

మాటిమాటికి రెపరెపలాడే దీపం ఎలా అనిపిస్తుంది? బాబా యొక్క సర్వ ఆశలను పూర్తి చేసేవారు అంటే వెలుగుతూ ఉండే దీపాలు, అటువంటి వారిని చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు.

ఈరోజు బాప్‌దాదాలు పరస్పరం ఆత్మిక సంభాషణ చేసుకుంటున్నారు. బాప్‌దాదా ఎదురుగా సదా ఎవరు ఉంటారు? పిల్లలే ఉంటారు కదా! కనుక ఆత్మిక సంభాషణ కూడా పిల్లల గురించే చేసుకుంటారు కదా! శివబాబా, బ్రహ్మాబాబాని అడుగుతున్నారు - పిల్లల గురించి ఇప్పటి వరకు ఏమైనా శుభ ఆశలు ఉన్నాయా? అప్పుడు బ్రహ్మాబాబా అన్నారు - పిల్లలు నెంబర్‌వారీగా తమ తమ శక్తిననుసరించి, స్నేహాన్ని అనుసరించి, ధ్యాసననుసరించి సదా బాబా యొక్క శుభ ఆశలను పూర్తి చేయటంలో తప్పకుండా నిమగ్నమై ఉన్నారు. బాబా మా యొక్క సర్వ ఆశలను పూర్తి చేసారు కనుక మేము కూడా బాబా యొక్క సర్వ ఆశలను పూర్తి చేసే చూపిస్తాము అని ప్రతి ఒక్కరి మనస్సులో ఉత్సాహ,ఉల్లాసాలు తప్పక ఉన్నాయి. కానీ చేసి చూపించటంలో నెంబర్‌వారి అయిపోతున్నారు. ఆలోచించటం మరియు చేసి చూపించటంలో తేడా వచ్చేస్తుంది. కొంతమంది పిల్లలు ఆలోచించటం మరియు చేసి చూపించటంలో సమానంగా ఉన్నారు, కానీ అందరు అలా లేరు. ఏ సమయంలో బాబా యొక్క స్నేహం లేదా బాబా ద్వారా లభించిన ప్రాప్తులను స్మృతిలోకి తీసుకువస్తారో అంటే బాబా ఏవిధంగా తయారుచేసారు మరియు ఏమి ఇచ్చారు అని అనుకున్నప్పుడు బాబా ఏది చెప్పారో అది నేనే చేసి చూపిస్తాను అని స్నేహస్వరూపంలో చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో ఎగురుతున్నారు. కానీ ఎప్పుడైతే సేవ యొక్క లేదా సంఘటన యొక్క సంపర్కంలోకి వస్తున్నారో అంటే ప్రత్యక్షంగా చేయడానికి కర్మలోకి రావలసి వచ్చినప్పుడు అక్కడక్కడ సంకల్పం మరియు కర్మ సమానంగా అయిపోతున్నాయి అంటే అవే ఉత్సాహ, ఉల్లాసాలు ఉంటున్నాయి కానీ అప్పుడప్పుడు కర్మలోకి వచ్చే సమయంలో సంఘటనలో సంస్కారాలు లేదా మాయ లేదా ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితుల రూపి పరీక్ష అక్కడక్కడ కష్టాన్ని అనుభవం చేయిస్తుంది. అందువలన స్నేహంతో ఉత్సాహ, ఉల్లాసాలతో ఏదైతే సంకల్పం ఉండేదో అది పరిస్థితులు కారణంగా, సంస్కారాల కారణంగా చేయటంలో తేడా తీసుకువస్తుంది. ఇలా జరగకపోతే చాలా బాగా అయ్యేది అని అనుకుంటున్నారు. ఒకవేళ మరియు కానీ అనే మాటల చక్రంలోకి వచ్చేస్తున్నారు. అంటే ఇది ఇలా అవ్వాలి కానీ ఇలా అయ్యింది అందువలన ఇది అయ్యింది ఇలా ఒకవేళ, కానీ అనే చక్రంలోకి వచ్చేస్తున్నారు. అందువలన ఉత్సాహ, ఉల్లాసాలతో కూడిన సంకల్పం మరియు ప్రత్యక్ష కర్మలో తేడా వచ్చేస్తుంది.

బ్రహ్మాబాబా పిల్లలపై ఉన్న విశేష రెండు శుభ ఆశలు చెప్తున్నారు. ఎందుకంటే బ్రహ్మాబాబా పిల్లలను వెంట తీసుకువెళ్ళాలి కూడా మరియు వెంట ఉండాలి కూడా! శివబాబా అయితే వెంట తీసుకువెళ్ళేవారే కానీ రాజ్యంలో లేదా కల్పమంతటిలో తోడుగా ఉండేవారు కాదు. బ్రహ్మాబాబా అయితే మీతో పాటు ఉండేవారు, శివబాబా అయితే సాక్షిగా చూసేవారు. తేడా ఉంది కదా! బ్రహ్మాబాబాకి అయితే పిల్లలపై సదా సమానంగా అవ్వాలనే శుభ ఆశలు ప్రత్యక్షంగా ఉంటాయి. వాస్తవానికి బాప్‌దాదాలు ఇరువురు బాధ్యులే అయినా కానీ సాకారంలో రచయిత బ్రహ్మ అందువలన సాకార రచయితకు సాకార రచనపై స్వతహాగానే స్నేహం ఉంటుంది. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - పిల్లలకు, తల్లి-తండ్రి ఇద్దరూ ఉన్నా కానీ తల్లికి పిల్లలపై విశేష స్నేహం ఉంటుంది ఎందుకంటే పాలనకు తల్లే నిమిత్తం అవుతుంది. తండ్రి సమానంగా చేయటానికి తల్లే నిమిత్తం

Created by Universal Document Converter

అవుతుంది. అందువలనే తల్లి యొక్క మమతకు మహిమ ఉంది. ఇది శుద్ధమైన మమత, మోహంతో నిండినది కాదు, వికారాలతో నిండినది కాదు. ఎక్కడ మోహం ఉంటుందో అక్కడ అలజడి ఉంటుంది మరియు ఎక్కడైతే ఆత్మిక మమత, స్నేహం ఉంటుందో తల్లికి పిల్లల గురించి గర్వంగా ఉంటుంది కానీ అలజడి ఉండదు. బ్రహ్మను తల్లి అనండి లేదా తండ్రి అనండి ఎలాగైనా కానీ రెండు రూపాలతో పిల్లలపై ఏ శుభ ఆశలు పెట్టుకుంటున్నారు? ఒకటి, బాబా గురించి ఆశ మరియు రెండు, బ్రాహ్మణపరివారం గురించి శుభ ఆశ. బాబా గురించి ఉన్న శుభ ఆశ ఏమిటంటే, ఎలా అయితే బాప్‌దాదా సాక్షి కూడా మరియు సాతీ (తోడు) కూడా అదేవిధంగా బాప్‌దాదా సమానంగా సాక్షి మరియు సాతీ ఈ రెండు పాత్రలు సమయానుసారం అభినయించే మహానాత్మగా అవ్వాలి అని ఆశ. బాబా సమానంగా సాక్షి, సాతీ అవ్వాలి అని బాబా గురించి శుభ ఆశ.

ఒక విషయంలో బాప్‌దాదాలు ఇరువురు పూర్తి సంతుష్టంగా ఉన్నారు, అది ఏమిటి? ప్రతి ఒక బిడ్డకు బాప్‌దాదాపై స్నేహం అయితే బాగా ఉంది. బాప్‌దాదాపై స్నేహం ఎప్పుడూ తెగిపోవటంలేదు మరియు స్నేహం ఉన్న కారణంగానే శక్తిశాలిగా అయినా లేదా శక్తిననుసరించి అయినా నడుస్తున్నారు. బ్రాహ్మణాత్మ రూపి ముత్యంగా అయ్యి స్నేహమనే దారంలో గ్రుచ్చబడి ఉన్నారు. స్నేహం అనే దారం గట్టిగా ఉంది, తెగిపోవటంలేదు. స్నేహ మాల పెద్దది, విజయీమాల చిన్నది. బాప్‌దాదాపై స్నేహంతో సమర్పణ కూడా అవుతున్నారు. బాబా స్నేహం నుండి ఎవరు ఎంత వీడదీయాలని చూసినా కానీ స్నేహంలో ఎంతగా అర్పణ అయిపోయారంటే ఎవరూ వీడదీయలేనంతగా అయిపోయారు. అందరి హృదయం నుండి స్నేహంతో నా బాబా అనే మాట వస్తుంది. స్నేహ మాల గురించి సంతుష్టంగా ఉన్నారు కానీ బాబా సమానంగా శక్తిశాలిగా లేదా ఒకవేళ మరియు కానీ అనే చక్రం నుండి అతీతంగా అవ్వటంలో సదా శక్తిశాలికి బదులు శక్తిననుసరించి ఉంటున్నారు. బాప్‌దాదా ఈ విషయంలో బాబా సమానంగా శక్తిశాలిగా తయారు చేయాలని పిల్లలందరిపై శుభ ఆశ పెట్టుకుంటున్నారు. ఎక్కడ సాక్షిగా అవ్వాలో అక్కడ అప్పుడప్పుడు సాతీగా అయిపోతున్నారు మరియు ఎక్కడ సాతీగా అవ్వాలో అక్కడ సాక్షి అవుతున్నారు. సమయానుసారం రెండు స్వరూపాలను నిలుపుకోవటాన్నే బాబా సమానంగా అవ్వటం అంటారు. స్నేహమాల అయితే తయారైపోయింది కానీ విజయీమాల ఇంత పెద్దది తయారవ్వాలని బాప్‌దాదా శుభ ఆశ పెట్టుకుంటున్నారు. 108 మాల ఏమిటి, బాప్‌దాదా పూర్తి అవకాశం ఇస్తున్నారు, ఎంతమంది విజయీగా అయితే అంత పెద్ద విజయీమాల తయారు చేయవచ్చు. 108 అని హద్దులోకి కూడా రాకండి. 108 మందే కదా మేము దానిలోకి రాలేము అని అనుకోకండి, తయారవ్వండి. విజయీగా అయ్యేటందుకు ఒక విషయంలో సమానత అవసరం. స్మృతి మరియు సేవ యొక్క సమానత గురించి సదా చెప్తూనే ఉంటాను. స్మృతి మరియు సేవ యొక్క సమానత ఉండాలి అనుకుంటున్నా కానీ ఎందుకు ఉండటం లేదు? తెలిసినప్పటికీ కర్మలోకి ఎందుకు రావటంలేదు? దీని కొరకు మరొక సమానత అవసరం, ఆ సమానతయే బ్రహ్మాబాబా యొక్క రెండవ ఆశ. ఒక ఆశ – బాబా గురించి, బాబా సమానంగా అవ్వటం గురించి అని చెప్పాను, రెండవ ఆశ – పరివారం గురించి, అదేమిటంటే ప్రతి బ్రాహ్మణాత్మ పట్ల సదా శుభభావన, శుభకామన కర్మలో ఉండాలి, కేవలం సంకల్పం వరకు లేదా కామన వరకు కాదు. కామన అయితే ఉంది. శుభభావన ఉంచుకోవాలనే అనుకుంటున్నాము కానీ కర్మలో మరిచిపోతుంది అని కొంతమంది

Created by Universal Document Converter

అంటున్నారు. ఈ విషయం యొక్క విస్తారం ఇంతకు ముందు కూడా చెప్పాను. పరివారం పట్ల శుభభావన, శుభకామన ఎందుకు ఉండటం లేదు, కారణం ఏమిటి? ఎలా అయితే బాబాపై మనస్ఫూర్వకమైన స్నేహం, ప్రాణప్రదమైన స్నేహం ఉందో ఆ మనస్ఫూర్వకమైన, ప్రాణప్రద స్నేహానికి గుర్తు – తెగిపోనిదిగా ఉండటం. బాబా గురించి ఎవరు ఎంతగా అపార్థంగా చెప్పినా లేదా ఎవరు వచ్చి ఎటువంటి విషయాలు చెప్పినా లేదా అప్పుడప్పుడు సాకారంలో స్వయం బాబా కూడా కొంతమంది పిల్లలను ముందుకు తీసుకువెళ్ళేటందుకు ఏ సైగ చేసినా లేదా శిక్షణ ఇచ్చినా కానీ ఎక్కడ స్నేహం ఉంటుందో అక్కడ ఆ శిక్షణ లేదా పరివర్తన యొక్క ఏ సైగ అయినా అపార్థ భావాన్ని తీసుకురాదు. బాబా ఏది చెప్తారో దానిలో కళ్యాణం ఉంటుంది అనే భావనయే సదా ఉంటుంది మరియు ఉండేది. స్నేహంలో ఎప్పుడూ లోపం రాలేదు, స్వయాన్ని బాబాకి మరింత సమీపంగా అనుభవం చేసుకునేవారు. దీనినే హృదయపూర్వక, ప్రాణప్రద స్నేహం అని అంటారు, ఇది భావనను కూడా పరివర్తన చేసేస్తుంది. బాబాపై ఇటువంటి స్నేహం
ఉంది కదా? అలాగే బ్రాహ్మణపరివారంపై కూడా మనస్ఫూర్వక స్నేహం ఉండాలి. బాబాపై ఉన్న స్నేహానికి గుర్తు – బాబా చెప్పగానే సదా అలాగే! అని అంటారు అదేవిధంగా బ్రాహ్మణపరివారం పట్ల కూడా సదా ఈవిధమైన హృదయపూర్వక స్నేహం ఉండాలి, భావనను పరివర్తన చేసుకునే విధి రావాలి. అప్పుడే బాబా మరియు పరివారం పట్ల స్నేహం యొక్క సమానత, స్మృతి మరియు సేవ యొక్క సమానత ప్రత్యక్షంలో స్వతహాగానే కనిపిస్తుంది. బాబాపై స్నేహం అనే త్రాసు బావుంది కానీ బ్రాహ్మణ పరివారం అందరిపై స్నేహం అనే త్రాసు మారిపోతూ ఉంటుంది. అప్పుడప్పుడు బరువుగా, అప్పుడప్పుడు తేలికగా ఉంటుంది. ఒకవైపు బరువుగా, ఇంకొకవైపు తేలికగా ఉంటుంది. బాబా మరియు పిల్లల స్నేహం యొక్క సమానత ఉండాలి – ఇదే బ్రహ్మాబాబా యొక్క రెండవ శుభ ఆశ. అర్థమైందా? దీనిలో బాబా సమానంగా అవ్వండి.

స్నేహం ఎంత శ్రేష్ఠమైనదంటే దీనిలో మీరు చేసినా లేదా ఇతరులు చేసినా ఇద్దరు సమానమైన సంతోషాన్ని అనుభవం చేసుకుంటారు. బాప్‌దాదా స్థాపనాకార్యార్థం నిమిత్తమయ్యారు కానీ ఎప్పుడైతే పిల్లలు సేవలో సాతీగా చేశారో అప్పుడు ప్రత్యక్షంలో పిల్లలు, బాబా కంటే ఎక్కువగా సేవ చేసేవారు మరియు చేస్తూ ఉన్నారు, ఇలా పిల్లలు ముందుకి వెళ్తున్నా కానీ స్నేహం కారణంగా బాప్‌దాదా సంతోషిస్తారు. పిల్లలు నా కంటే ఎందుకు ముందుకి వెళ్తున్నారు, నిమిత్తం అయినది నేను, నేనే వీరిని నిమిత్తం చేశాను అని ఇలా స్వప్నమాత్రంగా కూడా ఈ భావన ఉత్పన్నం కాలేదు ఎందుకంటే పిల్లలపై బాబాకి మనస్ఫూర్వక ప్రేమ. దీనినే సత్యమైన స్నేహం, నిస్వార్థ స్నేహం, ఆత్మిక స్నేహం అని అంటారు. పిల్లలను ముందుపెట్టడంలో, నిమిత్తంగా చేయటంలో బాబా సంతోషించేవారు. పిల్లలు చేసారా లేదా బాబా చేసారా ఇలా నాది అనే భావం ఉండేది కాదు. నా పని, నా కర్తవ్యం, నా అధికారం, నా బుద్ధి, నా ప్లాన్ అనేది ఉండేది కాదు. స్నేహమనేది నాది అనే దానిని తొలగిస్తుంది. మీరు చేస్తే నేను చేసినట్లే, నేను చేస్తే మీరు చేసినట్లే అనే శుభభావన మరియు శుభకామన ఉండేది, దీనినే హృదయపూర్వక స్నేహం అని అంటారు. స్నేహంలో ఎప్పుడు నాది, పరాయిది అనే భావం ఉండదు. స్నేహంలో ఎలాంటి సాధారణ మాట మాట్లాడినా, పోట్లాడుతూ మాట్లాడినా కానీ ఫీలింగ్ రాదు. మీరు ఇలా ఎందుకు అన్నారు అనే ఫీలింగ్ రాదు. ఇలా అవుతుందా, ఇది అవుతుందా అని స్నేహి ఆత్మ పట్ల స్నేహికి ఎప్పుడు అనుమానం రాదు.

Created by Universal Document Converter

స్నేహిపై సదా నమ్మకం ఉంటుంది కనుక వారు సరదాగా మాట్లాడినా కానీ వీరిలా అన్నారంటే ఏదో అర్థంతో అన్నారు అనిపిస్తుంది. అర్థంలేని మాటగా, వ్యర్థంగా అనిపించదు. ఎక్కడ స్నేహం ఉంటుందో అక్కడ నమ్మకం తప్పకుండా ఉంటుంది. స్నేహం లేకపోతే నమ్మకం కూడా ఉండదు. బ్రాహ్మణ పరివారంపై ఇటువంటి స్నేహం మరియు నమ్మకం ఉండటమే బ్రహ్మాబాబా యొక్క రెండవ ఆశను పూర్తి చేయటం.ఎలా అయితే బాబాపై స్నేహం గురించి బాప్‌దాదా సర్టిఫికెట్ ఇచ్చారో అలాగే బ్రాహ్మణ పరివారంపై కూడా ఉండాల్సిన స్నేహం యొక్క పరిభాష గురించి ఏదైతే చెప్పానో ఆ విధిని అనుసరించి ప్రత్యక్ష కర్మలోకి రావాలి, ఈ సర్టిఫికెట్ కూడా తీసుకోవాలి. ఈ సమానత ఉండాలి. బాబాతో ఎంత ఉందో పిల్లలతో అంత ఉండాలి, ఈ సమానత లేని కారణంగా సేవలో ముందుకు వెళ్తున్నప్పుడు సేవలో మాయ వస్తుంది అని మీరే అంటున్నారు. అటువంటి వాయుమండలాన్ని చూసి అప్పుడప్పుడు ఇలాంటి సేవ చేయటం కంటే స్మృతిలో ఉండటమే మంచిది, సేవ అంతా మానిపించేసి బట్టీలో కూర్చోపెట్టండి అని అంటున్నారు లేదా సమయానుసారం అటువంటి సంకల్పాలు వస్తున్నాయి.

వాస్తవానికి సేవ మాయాజీత్‌గా తయారుచేసేది కానీ మాయను తీసుకువచ్చేది కాదు. కానీ సేవలో మాయ ఎందుకు వస్తుంది? దీనికి ముఖ్య కారణం, హృదయపూర్వక స్నేహం లేదు, పరివారాన్ని బట్టి స్నేహం ఉంది. హృదయపూర్వక స్నేహం త్యాగభావాన్ని ఉత్పన్నం చేస్తుంది. అది లేని కారణంగా అప్పుడప్పుడు సేవ మాయారూపంగా అయిపోతుంది మరియు అటువంటి సేవను సేవాఖాతాలో జమ చేయలేరు. ఎవరైనా 50 లేదా 60 సేవాకేంద్రాలు తెరవడానికి నిమిత్తమైనా కానీ మాయ నుండి ముక్తులై, యోగయుక్తులై చేసిన సేవయే సేవాఖాతాలో లేదా బాప్‌దాదా హృదయం యొక్క జమఖాతాలో జమ అవుతుంది. ఎవరికైనా రెండు సేవాకేంద్రాలే ఉన్నాయి, వారు ఆ రెండు సేవాకేంద్రాలకే ఇన్‌చార్జ్‌గా కనిపిస్తారు, మరొకరు 50 సేవాకేంద్రాలకు ఇన్‌చార్జ్‌గా కనిపిస్తారు కానీ రెండు సేవాకేంద్రాలే అయినా కానీ ఆ రెండు సేవాకేంద్రాలు నిర్విఘ్నంగా, మాయతో, అలజడులతో, స్వభావ, సంస్కారాల గొడవలతో ముక్తిగా ఉంటే ఆ రెండు సేవాకేంద్రాలు గలవారికి 50 సేవాకేంద్రాలు గలవారి కంటే ఎక్కువ సేవాఖాతా జమ అవుతుంది. నాకు 30 సేవాకేంద్రాలు ఉన్నాయి, 40 సేవాకేంద్రాలు ఉన్నాయి అని సంతోషపడిపోకండి. కానీ మాయ నుండి ముక్తిగా ఎన్ని సేవాకేంద్రాలు ఉన్నాయి? సేవాకేంద్రాలను కూడా పెంచుతూ, మాయను కూడా పెంచుతూ ఉంటే అటువంటి సేవ బాబా రిజిష్టర్‌లో జమ అవ్వదు. మేము చాలా సేవ చేస్తున్నాము, రాత్రి, పగలు నిద్రపోవటంలేదు, భోజనం కూడా రెండు పూటలకు ఒకేసారి తయారుచేసుకుని తింటున్నాము, ఇంత బిజీగా ఉంటున్నాము అని మీరు అనుకుంటారు కానీ సేవతో పాటుగా మాయతో కూడా బిజీగా ఉండటం లేదు కదా? ఇది ఎందుకు జరిగింది, ఇది ఎలా జరిగింది, వీరు ఎందుకు చేసారు, నేను ఎందుకు చేయలేదు, నా హక్కు, నీ హక్కు అని అంటున్నారు కానీ బాబా హక్కు ఎక్కడికి వెళ్ళిపోయింది? అర్థమైందా? సేవ అంటే ఆ సేవలో స్వయం మరియు సర్వుల సహయోగం మరియు సంతుష్టత యొక్క ఫలం ప్రత్యక్షంగా కనిపించాలి. ఒకవేళ సర్వుల శుభబావన, శుభకామన యొక్క సహయోగం మరియు సంతుష్టత ప్రత్యక్షఫల రూపంలో లభించటం లేదంటే పరిశీలన చేసుకోండి - కారణం ఏమిటి? ఫలం ఎందుకు లభించలేదు? ఇలా విధిని పరిశీలన చేసుకుని పరివర్తన చేసుకోండి.

Created by Universal Document Converter

ఇటువంటి సత్యమైన సేవను పెంచటమే సేవను పెంచటం. నేను చాలా మంచి సేవ చేస్తున్నాను అని కేవలం మీ మనస్సుని సంతోషపరుచుకోకండి. బాబా మనస్సుని సంతోషపరచండి మరియు బ్రాహ్మణ పరివారం యొక్క మనస్పూర్వక ఆశీర్వాదాలు తీసుకోండి. దీనినే సత్యమైన సేవ అని అంటారు. పైపైకి చూపించటానికి చేసే సేవ చాలా గొప్పగా ఉంటుంది కానీ ఎక్కడ హృదయపూర్వక సేవ ఉంటుందో అక్కడ హృదయపూర్వక స్నేహం యొక్క సేవ తప్పకుండా ఉంటుంది. దీనినే పరివారం గురించి బ్రహ్మాబాబాకు ఉన్న ఆశను పూర్తి చేయటం అని అంటారు. ఇదీ ఈరోజు జరిగిన ఆత్మిక సంభాషణ! మిగిలినది తర్వాత చెప్తాను. ఈరోజు భారతవాసి పిల్లలకు ఈ సీజనులో చివరి అవకాశం. అందువలన బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో అది చెప్పాను. ఒక విషయంలో పాస్ అయినట్లుగా సర్టిఫికెట్ తీసుకున్నారు, ఇప్పుడు రెండవ సర్టిఫికెట్ తీసుకోవాలి. మంచిది. ఇప్పుడు బాబా యొక్క ఆశాదీపాలను సదా వెలిగిస్తూ ఉండాలి. మంచిది!

**నలువైపుల ఉన్న బ్రాహ్మణ కులదీపాలందరికీ, సదా బాప్‌దాదా యొక్క శుభ ఆశలను పూర్తి చేసేవారికి, సదా బాబా మరియు పరివారం యొక్క హృదయపూర్వక స్నేహాన్ని సమానంగా ఉంచుకునే వారికి, సదా మనస్పూర్వక సేవ ద్వారా ఎక్కువలో ఎక్కువ సేవాఖాతాను జమ చేసుకునే వారికి, బాబా యొక్క శుభ ఆశాదీపాలకు, సత్యమైన మనస్సుతో సేవ చేసే సేవాధారులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## శివరాత్రి ఉత్సవానికి బాబ్‌దాదా ద్వారా ఇవ్వబడిన సూక్తి - సదా ఉత్సాహంలో ఉండండి మరియు ఉత్సవం జరుపుకోండి.....16-2-88

**తన పిల్లలకు ప్రతి ఘడియ ఉత్సహంలో ఉండే విధి చెప్తూ బాప్‌దాదా మాట్లాడుతున్నారు**

ఈరోజు విశ్వేశ్వరుడైన బాబా విశ్వంలో తన యొక్క శ్రేష్టరచన లేదా శ్రేష్ట ఆది రత్నాలను, అతి స్నేహి మరియు సమీప పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. విశ్వంలోని సర్వాత్మలు విశ్వేశ్వరుడైన బాబా పిల్లలే. కానీ బ్రాహ్మణాత్మలు అతి స్నేహి మరియు సమీప ఆత్మలు ఎందుకంటే బ్రాహ్మణాత్మలే ఆది రచన. బాబాతో పాటు బ్రాహ్మణాత్మలు కూడా బ్రాహ్మణజీవితంలో అవతరించి బాబా కార్యంలో సహయోగి ఆత్మలుగా అవుతారు. అందువలన బాప్‌దాదా ఈరోజు పిల్లల బ్రాహ్మణజీవితం యొక్క అవతరణ జన్మదినం జరుపుకునేటందుకు వచ్చారు. పిల్లలు బాబా యొక్క జన్మదినం జరుపుకోవడానికి ఉత్సాహ, ఉల్లాసాలతో సంతోషంలో నాట్యం చేస్తున్నారు కానీ బాప్‌దాదా పిల్లల యొక్క ఈ బ్రాహ్మణ జీవితాన్ని చూసి, సదా స్నేహం మరియు సహయోగంలో, బాబా వెంట ప్రతి కార్యంలో ధైర్యంతో ముందుకు వెళ్ళటం చూసి హర్షిస్తున్నారు. కనుక మీరు బాప్‌దాదా పుట్టినరోజు జరుపుకుంటున్నారు మరియు బాబా పిల్లల పుట్టినరోజు జరుపుకుంటున్నారు. బ్రాహ్మణులైన మీ పుట్టినరోజు కూడా కదా! కనుక అందరికీ బాప్‌దాదా, జగదాంబ మరియు మీ సహయోగి ఎడ్వాన్స్ పార్టీ విశేష శ్రేష్టాత్మలు కూడా మీ అలౌకిక బ్రాహ్మణజన్మ యొక్క స్నేహం అనే స్వర్ణిమ పుష్పాలతో శుభాకాంక్షలు, శుభాకాంక్షలు అని చెప్తున్నారు. ఇవి మనస్సు యొక్క శుభాకాంక్షలు, కేవలం నోటి యొక్క శుభాకాంక్షలు కాదు. మనోభిరాముడైన బాబా యొక్క మనస్సు యొక్క శుభాకాంక్షలు. సర్వ శ్రేష్టాత్మలకు, ఎదురుగా చూస్తున్నా కానీ లేదా మనస్సుతో

Created by Universal Document Converter

బాబా ఎదురుగా ఉన్నా కానీ నలువైపుల ఉన్న పిల్లలందరికీ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఈరోజు భక్తాత్మలకు బాబా బిందు రూపం యొక్క విశేషస్మృతి ఉంటుంది. శివజయంతి లేదా శివరాత్రి ఏ సాకారరూపం యొక్క స్మృతిచిహ్నం కాదు. నిరాకార జ్యోతిబిందు బాబా యొక్క రూపాన్ని శివలింగ రూపంలో పూజిస్తారు ఆరోజు ఆ బిందువుకి గొప్పతనం ఉంటుంది. మీ అందరి మనస్సుల్లో కూడా బాబా యొక్క బిందురూపం యొక్క స్మృతి సదా ఉంటుంది. మీరు కూడా బిందువు మరియు బాబా కూడా బిందువు. కనుక ఈరోజు భారతదేశంలో ప్రతి భక్తాత్మ విశేషంగా బిందురూపానికి గొప్పతనం ఇస్తారు. బిందువు ఎంత సూక్ష్మమైనదో అంత అతి శక్తిశాలి కూడా! అందువలన బిందువైన బాబానే శక్తుల యొక్క, గుణాల యొక్క, జ్ఞానం యొక్క సింధువు అని అంటారు. ఈరోజు పిల్లలందరి మనస్సులో జన్మదినం యొక్క విశేష ఉత్సాహం యొక్క అల బాప్‌దాదా దగ్గరికి అమృతవేళ నుండి చేరుకుంటుంది. ఎలా అయితే పిల్లలైన మీరు విశేష సేవార్థం లేదా స్నేహ స్వరూపంగా అయ్యి బాబా యొక్క జెండా ఎగరవేసారో అలాగే బాబా ఏ జెండా ఎగరవేసారు? మీరందరు శివబాబా యొక్క జెండా ఎగరవేసారు, బాబా అసలు జెండా ఎగరవేస్తారా? సాకార రూపంలో సేవాభాద్యత పిల్లలకు ఇచ్చారు. బాబా కూడా జెండా ఎగరవేసారు కానీ ఏ జెండా మరియు ఎక్కడ ఎగరవేసారు? బాప్‌దాదా తన హృదయంలో పిల్లలందరి విశేషతల యొక్క స్నేహం యొక్క జెండా ఎగరవేసారు. అయితే ఎన్ని జెండాలు ఎగరవేసి ఉంటారు? ఈ ప్రపంచంలో ఇన్ని జెండాలు ఎవరూ ఎగరవేయలేరు. ఆ దృశ్యం ఎంత సుందరంగా ఉంటుంది!

ఒక్కొక్క బిడ్డ యొక్క విశేషత అనే జెండా బాప్‌దాదా హృదయంలో ఎగురుతూ ఉంది. కేవలం మీరే జెండా ఎగరవేయలేదు బాప్‌దాదా కూడా ఎగరవేసారు. జెండా ఎగరవేసినప్పుడు ఆ సమయంలో ఏమి జరుగుతుంది? పూలవర్షం కురుస్తుంది. మరి బాప్‌దాదా కూడా పిల్లల విశేషత యొక్క, స్నేహం యొక్క జెండా ఎగరవేసినప్పుడు ఏ వర్షం పడుతుంది? ప్రతి బిడ్డపై అవినాశి భవ! అమరభవ! అచంచల, స్థిర భవ! అనే వరదానాల వర్షం పడుతుంది. ఈ వరదానాలే బాప్‌దాదా యొక్క అవినాశి, అలౌకిక పుష్పాలు. బాప్‌దాదాకి ఈ అవతరణ దినోత్సవం అంటే శివజయంతి అంటే పిల్లల కంటే ఎక్కువ సంతోషంగా ఉంటుంది సంతోషమే సంతోషం. ఎందుకంటే ఈ అవతరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం స్మృతిచిహ్నంగా జరుపుకుంటారు కానీ ఎప్పుడైతే బాబా సాకార బ్రహ్మ శరీరంలో అవతరిస్తారో అప్పుడు విశేషంగా శివబాబాకి విశేషంగా ఒక విషయం గురించి సంతోషంగా ఉంటంది, అదేమిటంటే చాలా సమయం నుండి తన సమీప స్నేహి పిల్లల నుండి దూరంగా పరంధామంలో ఉంటారు, పరంధామంలో ఇతరాత్మలు కూడా ఉంటాయి కానీ మొదటి రచన యొక్క ఆత్మలు, బాబా సమానంగా అయ్యే సేవా సహయోగి ఆత్మలు, చాలా సమయం తర్వాత బాబా అవతరించినప్పుడు మరలా వచ్చి కలుసుకుంటారు. చాలా సమయం నుండి విడిపోయిన శ్రేష్టాత్మలు మరలా వచ్చి కలుసుకుంటారు. ఒకవేళ చాలా సమయం నుండి విడిపోయిన అతి స్నేహి మరలా కలిస్తే విశేషమైన సంతోషం ఉంటుంది కదా! అవతరణ దినోత్సవం అంటే బాబా తన ఆది రచనతో మరలా కలుసుకోవటం. మాకు బాబా లభించారు అని మీరు అనుకుంటారు, నాకు పిల్లలు లభించారు అని బాబా అంటారు. బాబాకి తన ఆది రచన గురించి గర్వంగా ఉంటుంది. మీరందరు ఆది రచన కదా? తర్వాత రచన కాదు కదా? మిమ్మల్ని మీరు బ్రాహ్మణాత్మలుగా బావిస్తున్నారు కదా? క్షత్రియులు కాదు కదా? అందరూ

Created by Universal Document Converter

సూర్యవంశీ ఆదిరచన. బ్రాహ్మణుల నుండి దేవతగా అవుతున్నారు కదా! బ్రాహ్మణాత్మలు అంటే ఆది రచన. అందరూ అనాది రచనే, మొత్తం విశ్వాత్మలందరు అనాది రచనయే. కానీ మీరు అనాది మరియు ఆది రచన, కనుక డబల్ నషా ఉంది కదా!

ఈరోజు విశేషంగా ఒక సూక్తి ఇస్తున్నారు. ఈరోజుని ఉత్సవం అని అంటారు. శివరాత్రి లేదా శివజయంతి పండుగ చేసుకుంటారు. బ్రాహ్మణజీవితంలో ప్రతి ఘడియ ఉత్సవమే అనే సూక్తిని ఈ పండుగ రోజున స్మృతి ఉంచుకోవాలి. బ్రాహ్మణ జీవితం అంటే సదా ఉత్సవం జరుపుకోవటం, సదా ఉత్సాహంలో ఉండటం మరియు సదా ప్రతి కర్మలో ప్రతి ఆత్మకు ఉత్సాహాన్ని ఇవ్వటం. కనుక ఉత్సవం జరుపుకోవాలి, ఉత్సాహంలో ఉండాలి మరియు ఉత్సాహాన్ని ఇప్పించాలి. ఎక్కడ ఉత్సాహం ఉంటుందో అక్కడ ఎప్పుడు కూడా, ఏ రకమైన విఘ్నం ఉత్సాహంతో ఉండే ఆత్మను ఉత్సాహం నుండి తొలగించలేదు. ఎలా అయితే అల్పకాలిక ఉత్సాహంలో అన్ని విషయాలు మర్చిపోతారు కదా! ఏదైనా ఉత్సవం జరుపుకుంటే ఆ సమయంలో సంతోషం తప్ప మరేదీ గుర్తు ఉండదు. కనుక బ్రాహ్మణ జీవితంలో ప్రతి ఘడియ ఉత్సవం అంతే ప్రతి ఘడియ ఉత్సాహంలో ఉండాలి. అప్పుడిక ఇతర విషయాలేమైనా వస్తాయా? ఏదైనా హద్దు యొక్క ఉత్సవానికి వెళ్తే అక్కడ ఏమి జరుగుతుంది? నాట్యం చేయటం, పాడటం, ఆట చూడటం మరియు తినటం ఇవే ఉంటాయి కదా! మరి బ్రాహ్మణజీవితం యొక్క ఉత్సవంలో మొత్తం రోజంతా ఏమి చేస్తున్నారు? సేవ చేస్తున్నారు కానీ సేవను కూడా ఆటగా భావించి చేస్తున్నారు కదా లేదా బరువుగా అనిపిస్తుందా? ఈరోజుల్లో ప్రపంచంలో అజ్ఞాని ఆత్మలు కొద్దిగా ఏదైనా బుద్ధితో పని చేయవల్సి వస్తే చాలా అలసిపోయాము, బుద్ధిపై పని భారం చాలా ఉంది అని అంటారు కానీ మీరు సేవ చేసి వస్తే సేవ యొక్క మేవా అంటే ఫలం తిని వచ్చాము అంటారు. ఎందుకంటే ఎంత పెద్ద సేవకు నిమిత్తం అవుతారో అంతగా సేవ యొక్క ప్రత్యక్షఫలం చాలా గొప్పగా మరియు చాలా ఎక్కువగా లభిస్తుంది. ప్రత్యక్షఫలం తినటం ద్వారా ఇంకా శక్తి వచ్చేస్తుంది కదా! సంతోషంతో శక్తి పెరిగిపోతుంది. అందువలన శరీరంతో ఎంత కఠిన కార్యం చేసినా లేదా ప్లాన్ తయారుచేసే బుద్ధి యొక్క పని అయినా దానిలో అలసట ఉండదు. అది రాత్రా, పగలా అనేది కూడా తెలియదు కదా! ఒకవేళ మీ దగ్గర గడియారం లేకపోతే ఎంత సమయం అయ్యిందో తెలుస్తుందా? ఇలా ఎందుకు జరుగుతుంది? ఎందుకంటే బ్రాహ్మణజీవితంలో ప్రతి ఘడియ ఉత్సవమే. అది సేవ కాదు కానీ ఉత్సవం జరుపుకుంటున్నారు, అందువలన సేవ ఉత్సాహాన్నిస్తుంది మరియు ఉత్సాహాన్ని అనుభవం చేయిస్తుంది.

బ్రాహ్మణజీవితంలో ఒకటి సేవ, ఇక రెండవది ఏమి ఉంటుంది? మాయ వస్తుంది. మాయ అనే మాట విని నవ్వుతున్నారు ఎందుకంటే మాయకు మాపై చాలా ప్రేమ అని మీకు తెలుసు. మీకు ప్రేమ లేదు కానీ దానికి ప్రేమ ఉంది. ఉత్సవంలో ఆటను కూడా చూస్తారు. ఈరోజుల్లో అందరికీ ఏ ఆట ఇష్టమనిపిస్తుంది? మిక్కీమౌస్ ఆట అందరు ఇష్టపడుతున్నారు. ప్రకటనలు కూడా మిక్కీమౌస్ రూపంలో చూపిస్తున్నారు. క్రికెట్ మ్యాచ్ లేదా మిక్కీమౌస్ ఆట ఇష్టపడుతున్నారు. అలాగే ఇక్కడ కూడా మాయ వస్తే మ్యాచ్ ఆడండి. గురి చూసి కొట్టండి. ఆటలో ఏమి చేస్తారు? వేసిన బంతిని మరోవైపుకి కొడతారు, ఈలోపుగా ఎవరైనా క్యాచ్ చేస్తే విజయీ అయిపోతారు కదా నిని మీరు మరలా వేరే వైపుకి విసురుతాడు మరియు అది క్యాచ్ చేస్తే

Created by Universal Document Converter

విజయీగా అవుతారు. అలాగే ఇది కూడా మాయ యొక్క ఆట. అప్పుడప్పుడు కామం రూపంలో, అప్పుడప్పుడు క్రోధ రూపంలో వస్తుంది, ఇది మాయా ఆట అని క్యాచ్ చేయండి. మాయా ఆటను ఆటగా భావించి ఆడితే ఉత్సాహం పెరుగుతుంది ఒకవేళ మాయను పరిస్థితి రూపి శత్రువుగా చూస్తే భయపడతారు. మిక్కీమౌస్ ఆటలో అప్పుడప్పుడు కోతి వస్తుంది, అప్పుడప్పుడు పిల్లి వస్తుంది, అప్పుడప్పుడు కుక్క వస్తుంది, అప్పుడప్పుడు ఎలుక వస్తుంది కానీ మీరు భయపడతారా? చూస్తే మజా వస్తుంది కదా! అలాగే ఇది కూడా ఉత్సవ రూపంలో మాయ యొక్క రకరకాల పరిస్థితుల ఆటను చూడండి. ఆట చూస్తూ ఎవరైనా భయపడితే ఏమంటారు? ఆట చూస్తూ, చూస్తూ బంతి నా దగ్గరకి వచ్చేస్తుందేమో, నాకు తగులుతుందేమో అనుకుంటే ఆటను చూడగలరా? సంతోషం మరియు మజాతో ఆటను చూడండి కానీ మాయకు భయపడకండి. ఒక మనోరంజనంగా భావించండి. సింహ రూపంలో వచ్చినా భయపడకండి. బ్రాహ్మణజీవితం యొక్క ప్రతి ఘడియ ఉత్సవం మరియు ఉత్సాహాన్నిచ్చేది అని స్మృతి ఉంచుకోండి. దాని మధ్యలో ఈ ఆట కూడా చూస్తున్నారు, సంతోషంతో నాట్యం కూడా చేస్తున్నారు మరియు బాబా యొక్క, బ్రాహ్మణ పరివారం యొక్క విశేషతలను, గుణాల యొక్క పాట పాడుతున్నారు మరియు మజాగా బ్రహ్మభోజనం కూడా తింటున్నారు.

మీకు లభించిన శుద్ధభోజనం, స్మృతి భోజనం విశ్వంలో ఎవరికీ దొరకదు. ఈ భోజనాన్నే దు:ఖాన్ని హరించే భోజనం అని అంటారు. స్మృతి భోజనం దు:ఖాలన్నింటినీ దూరం చేస్తుంది. ఎందుకంటే శుద్ధ అన్నం ద్వారా మనస్సు మరియు తనువు రెండూ శుద్ధం అవుతాయి. ఒకవేళ అశుద్ధ ధనం అయితే ఆ అశుద్ధ ధనం సంతోషాన్ని కూడా మాయం చేసేస్తుంది. చింతను తీసుకువస్తుంది. అశుద్ధ ధనం ఎంతగా వస్తుందో అంటే లక్ష రూపాయలు వచ్చిందనుకోండి దాని ద్వారా కోటానుకోట్ల చింత వస్తుంది. చింతను చితి అని అంటారు. చితిపై కూర్చున్న వారికి సంతోషం ఎలా ఉంటుంది! అశుద్ధ ధనం కూడా అశుద్ధమైన మనస్సు ద్వారా వస్తుంది, మొదట మనస్సులో అశుద్ధ సంకల్పాలు వస్తాయి. శుద్ధఅన్నం మనస్సుని శుద్ధం చేస్తుంది. అందువలన ధనం కూడా శుద్ధం అయిపోతుంది. స్మృతి భోజనానికి గొప్పతనం ఉంది. అందువలన బ్రహ్మభోజనానికి మహిమ ఉంది. ఒకవేళ స్మృతితో తయారుచేయకపోతే మరియు స్మృతిలో తినకపోతే ఆ అన్నం స్థితిని అలజడి చేస్తుంది. స్మృతిలో తయారుచేసి మరియు స్మృతిలో స్వీకరించిన అన్నం మందు వలె పనిచేస్తుంది మరియు ఆశీర్వాదంగా కూడా పనిచేస్తుంది. స్మృతిభోజనం ఎప్పుడు నష్టం చేయదు. అందువలన మాయ ఏ రూపంలో వచ్చినా కానీ ప్రతి ఘడియ ఉత్సవం రుపుకోండి. మంచిది, మోహరూపంలో మాయ వస్తే కనుక కోతి ఆట చూపించడానికి వచ్చింది అనుకోండి. సాక్షిగా అయ్యి ఆటను చూడండి, స్వయం మాయా చక్రంలోకి రాకండి. చక్రంలోకి వస్తే భయపడతారు. ఈరోజుల్లో చిన్న,చిన్న పిల్లలకు చాలా పైకి కూడా ఎక్కిస్తారు మరియు మరలా క్రిందికి కూడా తీసుకువచ్చే ఆట ఆడిస్తారు కదా! ఇది మనోరంజనమైన ఆట. అదేవిధంగా మాయ ఏ రూపంలో వచ్చినా మిక్కీమౌస్ ఆటగా చూడండి. ఏది వస్తే అది వెళ్ళిపోతుంది కూడా! మాయ ఏ రూపంలో వచ్చినా ఇప్పుడిప్పుడే వస్తుంది, మరలా ఇప్పుడిప్పుడే వెళ్ళిపోతుంది. మాయతో పాటు మీరు మీ శ్రేష్టస్థితి నుండి క్రిందికి రాకండి, మాయను వెళ్ళిపోనివ్వండి. మీరు దాని వెంట ఎందుకు వెళ్ళిపోతున్నారు? ఆటలో కొన్ని వస్తాయి, కొన్ని పోతాయి, కొన్ని మారతాయి. ఆట

Created by Universal Document Converter

అంటేనే అంత. దృశ్యం మారకపోతే ఆ ఆట బావుండదు. అలాగే మాయ కూడా ఏ రూపంలో వచ్చినా ఏ దృశ్యం వచ్చినా అది తప్పక మారుతుంది. దృశ్యాలు మారుతూ ఉంటాయి కానీ మీ శ్రేష్టస్థితి మారకూడదు. ఆటలో ఎవరైనా ఏ పాత్ర చేస్తుంటే మీరు కూడా వారితో పాటు అలాగే పరుగుపెట్టటం లేదా తిరగటం చేస్తారా? చూసేవారు కేవలం చూస్తూనే ఉంటారు కదా! మాయ క్రిందికి పడవేయడానికి వచ్చినా లేదా ఏ స్వరూపంలో వచ్చినా కానీ మీరు దాని ఆటను చూడండి. ఎలా పడవేయడానికి వచ్చిందో ఆ రూపాన్ని గ్రహించండి మరియు ఆటగా భావించి ఆ దృశ్యాన్ని సాక్షి అయ్యి చూడండి. ఇక ముందు కొరకు మరియు స్వస్థితిని గట్టిగా చేసుకునే శిక్షణ తీసుకుని ముందుకు వెళ్ళండి. శివరాత్రి ఉత్సవం అంటే ఉత్సాహాన్నిచ్చే ఉత్సవం. కేవలం ఈరోజే కాదు మీకు సదాఉత్సవమే మరియు సదా ఉత్సాహం మీ వెంట ఉంటుంది. ఈ సూక్తి సదా స్మృతి ఉంచుకోవాలి మరియు అనుభవం చేసుకుంటూ ఉండాలి. దానికి విధి రెండు మాటలలో ఉంది. సదా సాక్షి అయ్యి చూడాలి మరియు బాబాకి సాతీగా ఉండాలి. సదా బాబాకి సాతీగా ఉంటే ఎక్కడ బాబా ఉంటారో అక్కడ మాయ రాలేదు. ఒకవేళ మనోరంజనం కొరకు వచ్చినా కానీ సాక్షి అయ్యి చూడటం ద్వారా సహజంగానే మాయాజీత్ అయ్యి అనేక జన్మలకు జగత్‌జీత్‌లుగా అయిపోతారు. ఏమి చేయాలో అర్థమైందా? స్వయం బాబా ప్రతి బిడ్డకు తోడు ఇచ్చేటందుకు స్వర్ణిమ అవకాశం ఇస్తున్నారు. అందువలన సదా వెంట ఉండండి. డబల్ విదేశీయులు ఒంటరిగా ఉండటం ఇష్టపడతారు. వారు ఏ బంధనలో బంధీ అవ్వకూడదు, స్వతంత్రంగా ఉండాలి అని కలిసి ఉండరు. కానీ ఇలా బాబా వెంట ఉండటంలో వెంట ఉంటూ కూడా స్వతంత్రంగా ఉంటారు, బంధనగా అనిపించదు. మంచిది.

ఈరోజు డబల్ ఉత్సవం. జీవితం యొక్క ఉత్సవం కూడా మరియు స్మృతిచిహ్న ఉత్సవం కూడా! బాప్‌దాదా విదేశీ పిల్లలందరిని సదా స్మృతి చేస్తారు మరియు ఈరోజు కూడా విశేషరోజు యొక్క స్మృతి ఇస్తున్నారు. ఎందుకంటే ఎవరు ఎక్కడి నుండి వచ్చినా అందరి స్మృతి ఉత్తరాలు తీసుకువచ్చి ఉంటారు. కార్డులు, ఉత్తరాలు, టోలీ తీసుకువచ్చారు. ఏ పిల్లలైతే మనస్సు యొక్క ఉత్సాహంతో నిండిన ప్రియస్మృతులు లేదా ఏ రూపంలో మీ స్మృతిచిహ్నాన్ని పంపించినా కానీ ఆ పిల్లలందరికీ బాప్‌దాదా కూడా విశేషంగా స్మృతికి బదులు కోటానుకోట్లరెట్లు ఇస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు – ప్రతి బిడ్డకి సేవ చేయాలనే మరియు సదా మాయాజీత్‌గా అవ్వాలనే ఉత్సాహ, ఉల్లాసాలు చాలా బావున్నాయి. ప్రతి ఒక బిడ్డ తన శక్తిని మించి సేవలో ముందుకి వెళ్తున్నారు మరియు వెళ్తూనే ఉంటారు కూడా. ఎవరైతే సత్యమైన మనస్సుతో మనస్సు యొక్క సమాచారం బాబా ముందు పెడతారో సత్యమైన మనస్సుకి బాబా సదా రాజీ అయిపోతారు. అందువలన మనస్సు యొక్క సమాచారంలో ఏవైనా చిన్న లేదా పెద్ద విషయాలు వచ్చినా కానీ అవి బాబా యొక్క విశేష స్మృతి యొక్క వరదానం ద్వారా సమాప్తి అయిపోతాయి. బాబా రాజీ అవ్వటం అంటే సహజంగా బాబా యొక్క సహాయం ద్వారా మాయాజీత్ అవ్వటం. అందువలన ఏది బాబాకి ఇచ్చేసారో సమాచార రూపంలోనైనా, ఉత్తరాల రూపంలోనైనా, ఆత్మికసంభాషణ రూపంలోనైనా ఎప్పుడైతే బాబా ముందు పెట్టారో, ఇచ్చేసారో అలా ఇచ్చేసిన వస్తువు ఎవరికైతే ఇచ్చేసారో ఇక వారిది అవ్వదు, ఇతరులదే అవుతుంది. అలాగే బలహీన సంకల్పాన్ని కూడా బాబా ముందు పెడితే ఆ బలహీనత ఇక మీది కాదు. మీరు ఇచ్చేసారు అంటే దాని నుండి ముక్తి

Created by Universal Document Converter

అయిపోయారు. అందువలన నేను బాబా ముందు పెట్టాశాను అంటే బాబాకి ఇచ్చేసాను అని స్మృతి ఉంచు కోండి. విదేశీయుల ఉత్సాహ, ఉల్లాసాల అల బావుంది. పిల్లలలో నిర్విఘ్నంగా అయ్యే ఉత్సాహం మరియు సేవలో బాబాని ప్రత్యక్షం చేసే ఉత్సాహాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అర్థమైందా? ఎవరైతే ప్రియస్మృతులు తీసుకువచ్చారో వారందరికీ ప్రియస్మృతులు మరియు వెనువెంట వారసత్వానికి అధికారిగా అయ్యే అవినాశి వరదానం సదా బాబా వారు మరియు బాబా వారిగానే ఉంటారు అని ఇస్తున్నారు. మీరు దూరదేశం నుండి వచ్చారు. బాబా అయితే మీ కంటే దూరం నుండి వచ్చారు. కానీ పిల్లలైన మీకు దూరదేశం కూడా సమీపంగా అయిపోయింది. అందువలన దూరం అనిపించటంలేదు. ఖర్చు లేని ఆత్మికరాకెట్ చాలా వేగవంతమైనది. వారైతే ఒక రాకెట్ కొరకు ఎంత ఖర్చు చేస్తారు! మీరు ఏమి ఖర్చు చేసారు మరియు ఎంత సమయంలో చేరుకుంటున్నారు! మీ అందరి ఇల్లు స్వీట్‌హోమ్. అధికారి పిల్లలు కనుక సెకనులో వెళ్ళిపోతారు. మంచిది.

సదా అనాది మరియు ఆది రచన యొక్క ఆత్మిక నషాలో ఉండేవారికి, సదా ప్రతి ఘడియ ఉత్సవం సమానంగా జరుపుకునేవారికి, సదా స్మృతి మరియు సేవ యొక్క ఉత్సాహంలో ఉండేవారికి, సదా మాయ యొక్క ప్రతి పరిస్థితిని ఆటగా భావించి సాక్షిగా చూసేవారికి, సదా బాబాతో పాటు ఉంటూ ప్రతి అడుగులో తోడుగా నడిచేవారికి, ఈవిధమైన సర్వశ్రేష్ఠ బ్రాహ్మణాత్మలకు అలౌకిక జన్మ యొక్క శుభాకాంక్షలతో పాటు ప్రియస్మృతులు మరియు నమస్తే.

## తనువు మరియు మనస్సు యొక్క అలసటను తొలగించే సాధనం - శక్తిశాలి స్మృతి......20-2-88

**తన యొక్క సత్యమైన ఆజ్ఞాకారి పిల్లలకు సేవలో సదా తాజాగా ఉండే యుక్తులు చెప్తూ అవ్యక్త బాప్‌దాదా అన్నారు :-**

ఈరోజు పరదేశీ బాబా తన యొక్క ఆది, అనాది దేశవాసులు మరియు సేవార్థం ఇప్పుడు విదేశాలలో ఉన్న పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. బాప్‌దాదాకి తెలుసు, నా యొక్క ఈ ప్రియ, గారాభ పిల్లలు అనాదిదేశం అనగా పరంధామ నివాసులు మరియు సృష్టి ఆదిలో ఈ భారతభూమిలోనే సత్యయుగి స్వదేశంలో మీ రాజ్యం ఉండేది దానినే ఇప్పుడు భారతదేశం అని అంటున్నారు. కనుక ఆదిలో మీరు ఈ భారతదేశవాసులే. ఈ భారతభూమిలోనే బ్రహ్మాబాబాతో పాటు కలిసి రాజ్యం చేసారు. మీ రాజ్యంలో అనేక జన్మలు సుఖ, శాంతి, సంపన్నమైన జీవితాన్ని గడిపారు. ఆదిలో ఈ దేశవాసులే కనుకనే భారతభూమిపై మనస్సులో స్నేహం ఉంది. భారతదేశం ఇప్పుడు అంతిమంలో ఎంత బీదదేశంగా, మట్టిగా అయిపోయింది అయినా కానీ మీ దేశం మీదే! ఆత్మలైన మీ అందరి యొక్క స్వ దేశం లేదా శరీరధారిగా దేవతాజీవితంలో ఉన్నప్పటి మీ దేశం ఏది? భారతదేశమే కదా! ఎన్ని జన్మలు భారతదేశంలో ఉన్నారో జ్ఞాపకం ఉందా? 21 జన్మల వారసత్వాన్ని అందరు బాబా నుండి పొందారు అందువలన 21 జన్మలైతే గ్యారంటీగా తీసుకుంటారు ఆ తర్వాత కూడా ప్రతి ఆత్మ కొన్ని జన్మలు భారతదేశంలోనే తీసుకుంటుంది.

Created by Universal Document Converter

ఎందుకంటే బ్రహ్మాబాబాకి సమీప ఆత్మలు, సమాన ఆత్మలు ఎవరైతే ఉన్నారో, వారు బ్రహ్మాబాబాతో పాటు స్వయమే పూజ్యులు మరియు స్వయమే పూజారులయ్యే పాత్రను కూడా కలిసి అభినయిస్తారు. ద్వాపరయుగంలో ఆది భక్తులుగా కూడా బ్రాహ్మణాత్మలైన మీరే అవుతారు. ఆది స్వర్గంలో మీరు ఈ దేశవాసులే మరియు అనేకసార్లు భారతదేశవాసులు అయ్యారు. అందువలనే బ్రాహ్మణుల అలౌకిక ప్రపంచం అయిన మధువనంతో చాలా ప్రేమ ఉంటుంది. ఈ మధువనం బ్రాహ్మణుల చిన్న ప్రపంచం. ఈ ప్రపంచం చాలా ఇష్టంగా అనిపిస్తుంది కదా! ఇక్కడి నుండి వెళ్ళాలని అనిపించదు కదా! మధువననివాసీగా అయిపోండి అని ఇప్పుడే ఆజ్ఞాపిస్తే సంతోషం అయిపోతారు కదా! లేదా సేవ ఎవరు చేస్తారు? అనే సంకల్పం వస్తుందా? సేవ కోసం అయితే వెళ్ళవలసిందే. ఇక్కడే ఉండిపోండి అని బాప్‌దాదా చెప్పినా సేవ స్మృతి వస్తుందా? సేవ చేయించేవారు ఎవరు? బాబా ఆజ్ఞ, శ్రీమతం ఎలా లభిస్తుందో దానిని ఆ రూపంగానే పాటించాలి అటువంటి వారినే సత్యమైన ఆజ్ఞాకారి బిడ్డ అని అంటారు. మధువనంలో ఉంచాలో లేదా సేవ కోసం పంపించాలో బాప్‌దాదాకి తెలుసు. బ్రాహ్మణ పిల్లలు ప్రతి విషయంలో ఎవరెడీగా ఉండాలి. ఇప్పుడిప్పుడే ఏ ఆజ్ఞ లభించినా కానీ ఎవరెడీగా ఉండాలి. సంకల్ప మాత్రంగా కూడా మన్మతం కలవకూడదు. వీరినే శ్రీమతంపై నడిచే శ్రేష్ఠాత్మ అని అంటారు.

సేవ యొక్క బాధ్యత బాప్‌దాదాది అని మీకు తెలుసు కదా? లేక మీదా? ఈ బాధ్యత నుండి కూడా మీరు తేలికగా ఉన్నారు కదా లేదా కొద్దికొద్దిగా బరువు ఉందా? ఇంత పెద్ద ప్రోగ్రామ్ చేయాలి, ఇది చేయాలి, అది చేయాల అని బరువుగా అనుభవం చేసుకోవటం లేదు కదా! చేయించేవారు చేయిస్తున్నారు. చేయించే బాబా ఒక్కరే, ఎవరొకరి బుద్ధికి ప్రేరణ ఇచ్చి విశ్వసేవాకార్యం చేయిస్తున్నారు మరియు చేయిస్తూ ఉంటారు. కానీ ఎవరు చేస్తే వారు పొందుతారు అందువలనే పిల్లలను నిమిత్తంగా చేస్తారు. పొందేవారు పిల్లలు, బాబా అయితే పొందరు. ప్రాలబ్ధం పొందటం లేదా సేవాఫలాన్ని అనుభవం చేసుకోవటం ఆత్మల పని. అందువలనే పిల్లలను నిమిత్తం చేస్తారు. సాకారరూపంలో కూడా సేవ చేయించటం చూసారు మరియు ఇప్పుడు అవ్యక్తరూపంలో కూడా చేయించే శివబాబా అవ్యక్త బ్రహ్మ ద్వారా ఎలా సేవ చేయిస్తున్నారో ఇది కూడా చూస్తున్నారు. అవ్యక్తరూపం యొక్క సేవావేగం చాలా తీవ్రమైనది. చేయించేవారు చేయిస్తున్నారు మరియు మీరు తోలుబొమ్మల వలె నాట్యమాడుతున్నారు. సేవ కూడా ఒక ఆట. చేయించేవారు చేయిస్తున్నారు మరియు మీరు నిమిత్తంగా అయ్యి ఒక అడుగుకి కోటానుకోట్ల ప్రాలబ్ధాన్ని తయారుచేసుకుంటున్నారు. మరయితే బాధ్యత ఎవరిపై ఉంది? చేయించేవారిపైనా లేక చేసేవారిపైనా? ఇది కూడా భారం కాదు అని బాబాకి తెలుసు కానీ మీరు భారం అంటున్నారు కనుక బాబా కూడా భారం అనే మాట అంటున్నారు. బాబా కొరకు అయితే అన్నీ జరిగే ఉన్నాయి. కేవలం గీత గీస్తున్నారు అంతే, గీత గీయటం కష్టమనిపిస్తుందా? ఇలా బాప్‌దాదా సేవ చేయిస్తున్నారు. సేవ కూడా కేవలం గీత గీసినంత సహజం, రిపీట్ చేస్తున్నారు, నిమిత్తంగా అయ్యి ఆట ఆడుతున్నారు.

ఎలా అయితే మాయా విఘ్నాలు ఆటయో అలాగే సేవ కూడా శ్రమ కాదు; ఒక ఆట. ఇలా అనుకోవటం ద్వారా సేవలో సదా తాజాదనాన్ని అనుభవం చేసుకుంటారు. ఎవరైనా ఏ ఆట అయినా ఎందుకు ఆడతారు? అలసిపోవటానికి కాదు, ఫ్రెష్ అవ్వటానికి ఆడతారు. ఎంత పెద్ద

Created by Universal Document Converter

కార్యమైనా కానీ అది ఆట కనుక ఆట ఆడటం ద్వారా తాజా అయిపోతారు. ఎంత అలసటను తీసుకువచ్చే ఆట అయినా కానీ అలసట అనిపించదు ఎందుకంటే మనస్సు యొక్క ఆసక్తితో ఆట ఆడతారు. ఆ ఆటలో ఎంత కష్టపడవలసి వచ్చినా కానీ అది కూడా ఉల్లాసంగా అనిపిస్తుంది ఎందుకంటే ఇష్టంతో ఆడుతున్నారు. అదే లౌకిక కార్యం ఏదైనా కానీ భారంగా అనిపిస్తుంది ఎందుకంటే భాద్యత అని భావించి చేస్తారు, సంతోషంగా చేయరు, శరీరనిర్వహణార్ధం ఇది చేయాలి తప్పదు కదా అని చేస్తారు. భాద్యత అని అనుకుని చేస్తారు కనుక శ్రమగా అనిపిస్తుంది. శారీరకంగా లేదా బుద్ధితో శ్రమ చేసే పని ఏదైనా కానీ భాద్యత అని భావించి చేయటం ద్వారా అలసటను అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే మనస్సు యొక్క సంతోషంతో చేయరు, చేయాలి తప్పదు అనుకుంటారు. కానీ ఈ సేవాకార్యం అయితే స్వయంగా చేస్తున్నారు కనుక తేడా ఉంటుంది కదా! మనస్సు యొక్క ఉత్సాహంతో, సంతోషంతో చేసే పనిలో అలసట ఉండదు మరియు భారంగా అనిపించదు. అక్కడక్కడ పిల్లలపై సేవార్ధం చాలా పనుల భారం పడుతుంది. అందువలన అప్పుడప్పుడు అలసటను అనుభవం చేసుకుంటున్నారు. అయినా కానీ కొంతమంది పిల్లలు అలసిపోనివారిగా అయ్యి సేవ చేయాలనే ఉత్సాహ ఉల్లాసాలల్లోనే ఉంటున్నారు అని బాప్‌దాదాకి తెలుసు. కానీ అలా ఎక్కువ సమయం చేస్తే దాని యొక్క ప్రభావం కూడా పడుతుంది. అయినా కానీ ధైర్యం పెట్టుకుని ముందుకి వెళ్ళటం చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. కానీ బుద్ధిని సదా తేలికగా ఉంచుకోండి.

బాప్‌దాదా పిల్లల యొక్క ప్లాన్స్ మరియు ప్రోగ్రామ్స్ వతనంలో కూర్చుని చూస్తుంటారు. ప్రతి బిడ్డ యొక్క ప్రతి సమయం స్మృతి మరియు సేవ యొక్క రికార్డ్ బాప్‌దాదా దగ్గర ఉంటుంది. మీ ప్రపంచంలో రికార్డ్‌లు పెట్టుకోవడానికి అనేక సాధనాలు ఉంటాయి; బాబా దగ్గరైతే విజ్ఞాన సాధనాల కంటే పరిశుద్ధమైన సాధనాలు ఉంటాయి అవి స్వతహాగానే పని చేస్తూ ఉంటాయి. విజ్ఞానసాధనాలన్నీ కరెంట్ (లైట్) ఆధారంగానే పనిచేస్తాయి. సూక్ష్మవతనం అంటేనే లైట్. సాకారవతనంలో కరెంట్‌తో పనిచేసే సాధనలన్నీ ప్రకృతి సాధనాలు. కానీ అవ్యక్త వతనం యొక్క సాధనాలు ప్రకృతి సాధనాలు కాదు. ప్రకృతి అయితే రూపాన్ని మారుస్తుంటుంది. సతో, రజో, తమోలోకి మారుతూ ఉంటుంది. ఈ సమయంలో అయితే తమోగుణి ప్రకృతి అందువలన ఈ సాధనాలు ఈరోజు పనిచేస్తాయి, రేపు పనిచేయవు. కానీ అవ్యక్తవతనం యొక్క సాధనాలు ప్రకృతికి అతీతమైనవి అందువలన అవి పరివర్తన అవ్వవు. ఎప్పుడు కావాలంటే, ఎలా కావాలంటే అలా ఈ సూక్ష్మసాధనాలు సదా తమ పనిని చేస్తూ ఉంటాయి. అందువలన అందరి రికార్డ్ చూడటం బాప్‌దాదాకి కష్టమేమీ కాదు. మీకైతే సాధనాలను సంభాళించడమే కష్టమైపోతుంది కదా! బాప్‌దాదా స్మృతి మరియు సేవ రెండింటి రికార్డ్ చూస్తారు ఎందుకంటే రెండింటి సమానత ఎగ్రస్ట్రా ఆశీర్వాదాలను ఇప్పిస్తుంది.

సేవ కోసం ఎలా అయితే సమయం తీస్తున్నారో; దీనిలో అయితే అప్పుడప్పుడు నియమం కంటే ఎక్కువ సమయాన్ని ఉపయోగిస్తున్నారు. సమయాన్ని సేవ కోసం ఉపయో గించటం మంచి విషయమే మరియు సేవ ద్వారా శక్తి కూడా లభిస్తుంది. సేవలో విజయీ అయిన కారణంగా చిన్న చిన్న విషయాల నుండి కూడా రక్షించబడతారు. పిల్లల సేవ గురించి బాప్‌దాదాకి సంతోషంగా ఉంది మరియు పిల్లల ధైర్యానికి బాప్‌దాదా బలిహారం అయిపోతున్నారు కూడా. కానీ ఏ సేవ

Created by Universal Document Converter

అయితే స్మృతిలో, ఉన్నతిలో విఘ్నం వేయడానికి నిమిత్తమవుతుందో అటువంటి సేవా సమయాన్ని తగ్గించ వలసి ఉంటుంది. అంటే రాత్రి 12 లేదా 1 గంట వరకు మెలకువగా ఉండి సేవ చేస్తే అమృతవేళ తాజాగా ఉండలేరు. యోగంలో కూర్చున్నా కానీ నియమప్రమాణంగా కూర్చుంటారు. ఇలా అమృతవేళ శక్తిశాలిగా లేకపోతే రోజంతటి స్మృతి మరియు సేవలో తేడా వచ్చేస్తుంది. సేవాప్లాన్స్ తయారు చేయటంలో లేదా సేవను ప్రత్యక్షంలోకి తీసుకురావటంలో సమయం పట్టవచ్చు కానీ రాత్రి సమయాన్ని తగ్గించి 12 గంటలకి బదులు 11 గంటలకే నిద్రపోండి. ఆ ఒక్క గంట పనిచేయడానికి బదులు శరీరానికి విశ్రాంతినిస్తే అమృతవేళ బావుంటుంది. బుద్ధి కూడా తాజాగా ఉంటుంది. లేకపోతే సేవ అయితే చేస్తున్నాం కానీ స్మృతి చార్ట్ ఎంత ఉండాలో అంత ఉండటం లేదు అని మనస్సు తింటూ ఉంటుంది. ఇది ఇలా అవ్వాలి కానీ అవ్వటం లేదు అని ఇలా ఏ సంకల్పం అయినా మనస్సులో మాటిమాటికి వస్తుందంటే ఆ సంకల్పం కారణంగా బుద్ధి కూడా తాజాగా ఉండదు; బుద్ధి తాజాగా ఉంటే తాజా బుద్ధి ద్వారా రెండు, మూడు గంటల్లో పూర్తయ్యే పనిని ఒక గంటలో చేసేయగలరు. అలసిపోయిన బుద్ధితో పని చేస్తే సమయం ఎక్కువ పడుతుంది. బుద్ధి ఎంత తాజాగా ఉంటుందో అంటే శరీరం యొక్క లెక్కప్రకారంగా కూడా తాజాగా మరియు ఆత్మిక ఉన్నతి రూపంలో కూడా తాజాగా ఇలా డబల్ తాజాదనం ఉంటే గంటలో చేసే పనిని అరగంటలో చేసేస్తారు. అందువలన సదా మీ దినచర్యలో బుద్ధిని తాజాగా ఉంచుకునే ధ్యాస పెట్టుకోండి. అలాగని ఎక్కువగా నిద్రపోయే అలవాటు కూడా ఉండకూడదు. శరీరం యొక్క లెక్కప్రకారం ఎంత సమయం విశ్రాంతి అవసరమో ఆ లెక్కప్రకారం విశ్రాంతి తీసుకునే ధ్యాస పెట్టుకోండి.

అప్పుడప్పుడు కొన్నిసార్లు సేవా అవకాశాలు ఉంటాయి. ఒక నెల లేదా రెండు నెలల్లో ఒకటి రెండుసార్లు నిద్రించడానికి ఆలశ్యం అవ్వటం అనేది వేరేవిషయం; కానీ అదేపనిగా శరీరం అలసిపోతే స్మృతిలో తేడా వచ్చేస్తుంది. ఎలాగైతే సేవ కోసం కార్యక్రమాలు తయారు చేసుకుంటారో; దీని కోసం నాలుగు గంటల సమయం తీయాలంటే తీస్తున్నారో అదేవిధంగా స్మృతి కోసం కూడా సమయాన్ని నిర్ణయించుకోవలసిందే. ఇది కూడా అవసరం అని భావించి ఈ విధి ద్వారా మీ కార్యక్రమాన్ని తయారు చేసుకోండి. శరీరానికి విశ్రాంతిని ఇవ్వాలే కానీ సోమరిగా కాకూడదు – ఈవిధంగా నడవండి. ఎందుకంటే రోజురోజుకీ సేవలో మరింత తీవ్రవేగంతో వెళ్ళే సమయం వస్తూ ఉంది. ఈ సంవత్సరంలో సేవ అంతా పూర్తి అయిపోతుంది ఆ తర్వాత విశ్రాంతి తీసుకోవచ్చు, సరికోవచ్చు, స్మృతిని పెంచుకోవచ్చు అని మీరు అనుకుంటారు కానీ రోజురోజుకి సేవాకార్యం క్రొత్తక్రొత్తగా మరియు పెద్దపెద్దగా జరగనున్నదే. అందువలన సదా సమానత పెట్టుకోండి. అమృతవేళ తాజా అయ్యి, అదేపనిని రోజంతా సమయానుసారం చేస్తే బాబా యొక్క ఆశీర్వాదాలు కూడా మరిన్ని లభిస్తాయి మరియు బుద్ధి కూడా తాజాగా ఉన్న కారణంగా చాలా త్వరగా మరియు సఫలతాపూర్వకంగా కార్యం చేయగలరు. అర్థమైందా?

బాప్‌దాదా చూస్తున్నారు – పిల్లలలో ఉల్లాసం చాలా ఉంది, అందువలన శరీరం గురించి కూడా ఆలోచించటం లేదు, ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి వెళ్తున్నారు. ముందుకి వెళ్ళటం బాప్‌దాదా కూడా మంచిగా అనిపిస్తుంది అయినా కానీ సమానత తప్పక కావాలి. చేస్తూ ఉంటున్నారు, నడుస్తూ ఉంటున్నారు కానీ అప్పుడప్పుడు పని ఎక్కువ అయిపోతే ఆ పని భారం కారణంగా బుద్ధి

Created by Universal Document Converter

అలసిపోతుంది దాని కారణంగా ఎంత చేయాలనుకుంటున్నారో అంత చేయలేకపోతున్నారు. మరియు పని ఎక్కువ అయిన కారణంగా ఎవరి ద్వారానైనా కొద్దిగా అలజడి జరిగితే అలసట కారణంగా చిటపటలు వచ్చేస్తున్నాయి, దీని వలన సంతోషం తగ్గిపోతుంది. సేవ ద్వారా శక్తి లభిస్తుంది, సంతోషం వస్తుంది అని లోపల బాగానే ఉంటు న్నారు అయినా కానీ శరీరం పాతది కదా అందువలన అతిలోకి వెళ్ళకండి. సమానత ఉంచుకోండి. స్మృతి చార్ట్‌లో అలసట యొక్క ప్రభావం ఉండకూడదు. సేవలో ఎంత బిజీగా ఉన్నా కానీ అలసటను తొలగించే విశేష సాధనం – ప్రతి గంటకి లేదా రెండు గంటలకి ఒకసారి అయినా ఒక నిమిషం అయినా శక్తిశాలి స్మృతి కొరకు సమయం తీయండి. శరీరంలో బలహీనత వస్తే శక్తినిచ్చేటందుకు రెండు గంటలకొకసారి బలానిచ్చే మందు వేసుకోమని వైద్యులు ఇస్తారు కదా! అప్పుడు సమయం తీసి మందు వేసుకోవలసి ఉంటుంది కదా! అదేవిధంగా మధ్యమధ్యలో ఒక నిమిషం అయినా శక్తిశాలి స్మృతి కోసం తీస్తే దానిలో ఎ, బి, సి... విటమిన్స్ అన్నీ వచ్చేస్తాయి. శక్తిశాలి స్మృతి సదా ఎందుకు ఉండటం లేదో చెప్పాను కదా! మీరు బాబా వారు మరియు బాబా మీవారు, సర్వసంబంధాలు బాబాతో ఉన్నాయి, మనస్ఫూర్వక స్నేహం ఉంది, జ్ఞానసాగరులు, ప్రాప్తి యొక్క అనుభవీలు అయినా కానీ శక్తిశాలి స్మృతి సదా ఎందుకు ఉండటం లేదు, దానికి కారణం ఏమిటి? స్మృతి యొక్క లింక్ ఉండటంలేదు, తెగిపోతుంది. అందువలన తిరిగి జోడించటంలో సమయం పడుతుంది, శ్రమ అనిపిస్తుంది మరియు శక్తిశాలికి బదులు బలహీనం అయిపోతున్నారు. బాబాని మర్చిపోవటంలేదు, స్మృతి ఉంటుంది కానీ సదా శక్తిశాలిస్మృతి స్వతహాగా ఉండాలంటే లింక్ తెగిపోకూడదు. ప్రతి సమయము బుద్ధిలో స్మృతి అనే లింక్ జోడించబడి ఉండాలి.ఇదే విధి. దీనిని కూడా అవసరంగా భావించండి. ఈ ప్లాన్ పూర్తి చేసే తీరాలి అని ఇతర పనులు అవసరంగా భావిస్తున్నారు అందువలన సమయం తీస్తున్నారు, శక్తిని ఉపయోగిస్తున్నారు అదేవిధంగా ఇది కూడా అవసరం. మొదట ఈ పనిని పూర్తి చేసేసి ఆ తర్వాత స్మృతి చేస్తాం అని దీనిని వెనుక పెట్టకండి. మీ కార్యక్రమంలో దీని కోసం సమయం తీయటాన్ని కలుపుకోండి. సేవా ప్లాన్ కోసం రెండు గంటల సమయాన్ని తీసి మీటింగ్ చేస్తున్నారు లేదా ప్రత్యక్షంలోకి తీసుకువస్తున్నారు.ఆ రెండు గంటలతో పాటు మధ్యమధ్యలో ఇది కూడా చేయాలి.ఇప్పుడు దీనిని కలపండి. అప్పుడు ఒక గంట కోసం ప్లాన్ చేసుకున్నది అరగంటలో పూర్తయిపోతుంది, చేసి చూడండి. తాజాదనంతో మీకు మీరే లేవటం అనేది వేరే విషయం, కానీ పని కోసం మేల్కొనవలసి వస్తే దాని ప్రభావం శరీరంపై పడుతుంది. అందువలన సమానతపై సదా ధ్యాస పెట్టుకోండి.

పిల్లలు ఇంత బిజీగా ఉండటం చూసి బాప్‌దాదా అనుకుంటున్నారు – వీరు తలకి మర్ధనా చేయాలి అని. కానీ స్మృతి కొరకు ఈవిధంగా సమయం తీస్తే వతనంలో బాప్‌దాదా మర్ధన చేస్తారు. మర్ధన అంటే లౌకికమైనది కాదు, అలౌకికమైనది. దీని ద్వారా ఒక్కసారిగా తాజాగా అయిపోతారు. ఒక్క సెకను యొక్క శక్తిశాలి స్మృతి తనువు మరియు మనస్సు రెండింటినీ తాజా చేసేస్తుంది. బాప్‌దాదా యొక్క వతనానికి వచ్చేయండి, అప్పుడు ఏ సంకల్పం చేస్తే అది పూర్తయిపోతుంది. శరీరం యొక్క అలసట అయినా, బుద్ధి యొక్క అలసట అయినా లేదా స్థితి యొక్క అలసట అయినా కానీ బాబా వచ్చిందే మీ అలసటను తీర్చేటందుకు. ఈరోజు డబల్ విదేశీయులతో వ్యక్తిగత ఆత్మిక సంభాషణ చేస్తున్నాను. చాలా మంచిగా సేవ చేశారు మరియు

Created by Universal Document Converter

చేస్తూనే ఉండాలి. సేవ పెరగటం అనేది డ్రామాలో నిర్ణయం అయిపోయింది. ఇప్పుడు చాలా సేవ అయిపోయింది అని మీరు ఎంతగా అనుకున్నా కానీ డ్రామా యొక్క నిర్ణయం అనుసరించి ఇంకా సేవాప్లాన్స్ తయారుచేయవలసిందే, నిమిత్తంగా అయ్యి మీరందరు చేయవలసిందే. ఈ నిర్ణయాన్ని ఎవరూ మార్చలేరు. ఒక సంవత్సరం సేవ తర్వాత విశ్రాంతి ఇవ్వాలని బాబా అనుకున్నా కానీ ఇవ్వలేరు. సేవ నుండి ముక్తులై తీరికగా కూర్చోగలరా? స్మృతి అనేది బ్రాహ్మణ జీవితానికి భోజనం అదేవిధంగా సేవ కూడా భోజనమే. భోజనం చేయకుండా ఎవరైనా ఉండగలరా? కానీ సమానత తప్పనిసరి. బుద్ధిపై భారం పడేటంత ఎక్కువగా సేవ చేయకండి, సోమరిగా ఉండేలా కూడా అవ్వకండి. భారం ఉండకూడదు మరియు సోమరితనం ఉండకూడదు; దీనినే సమానత అని అంటారు. డబల్ విదేశీయులలో సేవ యొక్క ఉల్లాసం బాగా ఉంది. అందువలన బాగా వృద్ధి చేస్తున్నారు. 14 సం॥లలో విదేశీ సేవలో చాలా బాగా వృద్ధి చేశారు. లౌకికం మరియు అలౌకికం డబల్ కార్యం చేస్తూ ముందుకి వెళ్తున్నారు. డబల్ కార్యంలో సమయం ఉపయోగిస్తున్నారు మరియు బుద్ధి యొక్క, శరీరం యొక్క శక్తిని కూడా ఉపయోగిస్తున్నారు. ఇది కూడా బుద్ధి యొక్క అద్భుతం. లౌకిక కార్యం చేస్తూ సేవలో ముందుకి వెళ్ళటం అనేది సాహసవంతమైన కార్యం. ఇటువంటి ధైర్యం గల వారికి ప్రతి సమయం బాప్‌దాదా సహయోగిగా ఉంటారు. ఎంత ధైర్యమో అంత కోటానుకోట్ల రెట్లు బాబా సహాయకారిగా ఉంటారు. రెండు పాత్రలు అభినయిస్తూ ఉన్నతిని పొందుతున్నారు. ఇది చూసి పిల్లల గురించి బాప్‌దాదా సదా హర్షిస్తున్నారు. మాయ నుండి అయితే ముక్తులే కదా! యోగయుక్తులు అయితే స్వతహాగానే మాయ నుండి ముక్తులుగా ఉంటారు. యోగయుక్తంగా లేకపోతే మాయ నుండి కూడా ముక్తులు కాలేరు. బ్రాహ్మణాత్మలు మాయకి కూడా ప్రియంగా అనిపిస్తారు. బలశాలులు ఎవరైతే ఉంటారో అటువంటి బలశాలితో పోరాడటంలోనే మజా వస్తుంది. మాయ కూడా శక్తిశాలి. మీరు సర్వశక్తివంతులు కనుక మీతో ఆడడం మాయకి ఇష్టం. మాయ అప్పుడప్పుడు కొత్త కొత్త రూపాలతో వస్తుంది అని మాయ గురించి ఇప్పుడు మీకు తెలిసిపోయింది కదా! జ్ఞాన సాగరులు అంటే బాబా గురించి తెలుసుకోవాలి, రచన గురించి తెలుసుకోవాలి మరియు మాయ గురించి కూడా తెలుసుకోవాలి. రచయిత మరియు రచన గురించి తెలుసుకున్నారు కానీ మాయ గురించి తెలుసుకోలేదంటే జ్ఞాన సాగరులు అయినట్లు కాదు.

ఎప్పుడూ కూడా ఏ విషయంలోనైనా అప్పుడప్పుడు తనువు బలహీనంగా ఉండి, పని భారం ఎక్కువగా ఉన్నా కానీ మనస్సుతో మాత్రం ఎప్పుడూ అలసిపోకూడదు. మనస్సు యొక్క సంతోషంతో తనువు యొక్క అలసట సమాప్తి అయిపోతుంది. మనస్సు యొక్క అలసట తనువు యొక్క అలసటను పెంచుతుంది. కనుక మనస్సు ఎప్పుడూ అలసిపోకూడదు. ఒకవేళ అలసిపోతే సెకనులో బాప్‌దాదా యొక్క వతనానికి వచ్చేయండి. ఒకవేళ మనస్సుకి అలసిపోయే అలవాటు అయిపోతే బ్రాహ్మణ జీవితం యొక్క ఉత్సాహ ఉల్లాసాలు ఏవైతే అనుభవం అవ్వాలో అవి అనుభవం అవ్వవు. నడుస్తారు కానీ నడిపించేవారు నడిపిస్తున్నారు అని అనుభవం అవ్వదు. కష్టంగా నడుస్తున్నట్లు అనుభవం అవుతుంది, కష్టం అనిపిస్తే అలసట కూడా అనుభవం అవుతుంది. అందువలన సదా చేయించేవారు చేయిస్తున్నారు, నడిపించేవారు నడిపిస్తున్నారు అని భావించండి.

సమయం మరియు శక్తి రెండింటిని అనుసరించి సేవ చేస్తూ వెళ్ళండి. సేవ ఎప్పుడూ

Created by Universal Document Converter

మిగిలిపోదు, ఈరోజు కాకపోతే రేపు అయినా అవ్వవలసిందే. సత్యమైన మనస్సుతో, మనస్పూర్వక స్నేహంతో ఎంత సేవ చేయగలరో అంత చేస్తే; మీరు ఇంతే ఎందుకు చేశారు, అంత ఎందుకు చేయలేదు అని బాప్‌దాదా ఎప్పుడూ నిందించరు. శభాష్! అని అంటారు. సమయం అనుసరించి, శక్తిననుసరించి సత్యమైన మనస్సుతో సేవ చేస్తే సత్యమైన మనస్సుకి యజమాని రాజీ అయిపోతారు. అప్పుడు ఏదైనా మీ కార్యం మిగిలిపోతే బాబా ఎలాగోలా పూర్తి చేయిస్తారు. ఏ సేవ ఏ సమయంలో అవ్వాలో అది అయ్యి తీరుతుంది, మిగిలిపోదు. ఎవరో ఒక ఆత్మకి ప్రేరణ ఇచ్చి అయినా బాప్‌దాదా తన పిల్లలకు సహయోగిగా చేస్తారు. యోగి పిల్లలకు సమయానుసారం సర్వ సహయోగాలు లభించవలసిందే. కానీ సహయోగం ఎవరికి లభిస్తుంది? సత్యమైన మనస్సు గల సత్యమైన సేవాధారులకి లభిస్తుంది. అందరూ సత్యమైన సేవాధారి పిల్లలేనా? మాపై యజమాని రాజీ అని అనుభవం చేసుకుంటున్నారు కదా? మంచిది.

**స్మృతి మరియు సేవ యొక్క సమానత ద్వారా బాబా యొక్క ఆశీర్వాదాలకు అధికారి అయిన వారికి, సదా బాబా సమానంగా డబల్ లైట్‌గా ఉండేవారికి, సదా నిరంతరం శక్తిశాలి స్మృతి యొక్క లింక్ జోడించేవారికి, సదా శరీరం మరియు ఆత్మను తాజా చేసుకునేవారికి, ప్రతి కర్మ విధిపూర్వకంగా చేసేవారికి, సదా శ్రేష్ఠ సిద్ధిని ప్రాప్తింప చేసుకునేవారికి, ఇటువంటి శ్రేష్ఠ సమీప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## వరదాత ద్వారా ప్రాప్తించిన వరదానాలను వృద్ధి చేసుకునే విధి......24-2-88

**సర్వశక్తులతో సంపన్నభవ! అనే వరదానాన్ని ఇచ్చేటటువంటి, ఆందోళన నుండి ముక్తులు చేసి ధ్యాసను ఇప్పించే సద్గురు బాప్‌దాదా తన యొక్క పిల్లలతో అన్నారు:-**

ఈరోజు బాప్‌దాదా తన యొక్క ఆత్మిక ఛాత్రకులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ బాబా చెప్పింది వినాలని, బాబాని కలుసుకోవాలని మరియు వెనువెంట బాబా సమానంగా అవ్వాలని ఛాత్రకులుగా ఉన్నారు. వినటం ద్వారా జన్మజన్మాంతరాల దాహం తీరిపోతుంది. జ్ఞానామృతం దప్పికతో ఉన్న ఆత్మలను తృప్తి ఆత్మగా చేస్తుంది. వింటూ, వింటూ ఆత్మలు కూడా బాబా సమానంగా జ్ఞానస్వరూపంగా అయిపోతారు; జ్ఞాన మురళీ వింటూ, వింటూ స్వయం కూడా మురళీధరుని పిల్లలుగా అయిపోతారు. ఆత్మిక కలయిక జరుపుకుంటూ బాబా యొక్క స్నేహంలో లీనమైపోతారు. కలుసుకుంటూ లవలీనంగా, మగ్నస్థితిలోకి వెళ్ళిపోతారు. కలయిక జరుపుకుంటూ ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనే అనుభూతిలో లీనమైపోతారు. కలయిక జరుపుకుంటూ నిర్విఘ్నంగా, సదా బాబా యొక్క సాంగత్యమనే రంగులో ఎరుపుగా అయిపోతారు. ఇలా స్నేహంలో ఇమిడిపోయి, లవలీనం అయిపోయినప్పుడు ఏ ఆశ ఉంటుంది? బాబా సమానంగా అవ్వాలనే ఆశ ఉంటుంది. బాబా యొక్క ప్రతి అడుగుపై అడుగు వేసేవారు అంటే సమానంగా అయ్యేవారు. బాబాకి సదా సర్వశక్తివాన్ స్వరూపం ఎలాగైతే ఉంటుందో అలాగే పిల్లలు కూడా సదా మాస్టర్ సర్వశక్తివాన్ స్వరూపంగా అయిపోతున్నారు. బాబా యొక్క స్వరూపం - సదా

Created by Universal Document Converter

శక్తిశాలి, సదా లైట్, ఈవిధంగా సమానంగా అయిపోతున్నారు. సమానంగా అవ్వటం అంటే ఏయే విషయాలలో సమానంగా అవ్వాలో ఆ విశేష విషయాలన్నీ తెలుసు కదా! తయారవుతున్నారు మరియు తయారయ్యారు కూడా! బాబా పేరు ఏదైతే ఉందో అదే పిల్లల పేరు. మీ అందరి పేరు కూడా విశ్వకళ్యాణకారి కదా! బాబా యొక్క రూపమే పిల్లల రూపం. బాబా యొక్క గుణాలే పిల్లల గుణాలు. బాబా యొక్క ప్రతి గుణాన్ని ధారణ చేసేవారే బాబా సమానంగా అవుతారు. బాబా యొక్క కార్యమే పిల్లల కార్యం. ఇలా అన్ని విషయాలలో బాబా సమానంగా అవ్వాలి. అందరి లక్ష్యమైతే ఇదే కదా! సన్ముఖంగా ఉండేవారు కాదు, సమానంగా అయ్యేవారు. ఇటువంటి వారినే తండ్రిని అనుసరించేవారు అని అంటారు. కనుక అన్ని విషయాలలో ఎంత వరకు బాబా సమానంగా అయ్యాను? అని మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి, సమానంగా అయ్యే వరదానం ఆదిలోనే బాబా పిల్లలకు ఇచ్చారు. ఆది వరదానం ఏమిటంటే సర్వశక్తులతో సంపన్నభవ! లౌకికజీవితంలో అయితే తండ్రి లేదా గురువు వరదానం ఇస్తారు, ధనవాన్‌భవ! పుత్రవాన్‌భవ! దీర్ఘాయుష్మాన్‌భవ! మరియు సుఖీభవ! అనే వరదానాలను ఇస్తారు. అయితే బాప్‌దాదా ఏ వరదానం ఇచ్చారు? సదా జ్ఞానధనం, శక్తుల ధనంతో సంపన్న భవ! ఇవే బ్రాహ్మణజీవితం యొక్క ఖజానాలు.

ఎప్పుడైతే బ్రాహ్మణజన్మ తీసుకున్నారో అప్పటినుండి సంగమయుగం యొక్క స్థాపనాకార్యంలో అంతిమం వరకు జీవించండి అంటే దీర్ఘాయుష్మాన్‌భవ! మధ్యలో బ్రాహ్మణజీవితం నుండి తొలగిపోయి పాత సంస్కారాలు లేదా పాతప్రపంచంలోకి వెళ్ళిపోతే కనుక జన్మ తీసుకున్నారు కానీ తక్కువ ఆయుష్షు కలిగినవారు అని అంటారు. ఎందుకంటే బ్రాహ్మణజీవితంతో చనిపోయారు. కొంతమంది కోమాలోకి కూడా వెళ్ళిపోతారు, కోమాలో ఉన్నవారు జీవించి ఉన్నా కానీ చనిపోయినట్లే ఉంటారు. అప్పుడప్పుడు లేస్తారు కానీ వారు జీవించి ఉన్నా చనిపోయినవారితోనే సమానం. కనుక దీర్ఘాయుష్మాన్ భవ అంటే సదా ఆది నుండి అంతిమం వరకు బ్రాహ్మణ జీవితం లేదా శ్రేష్ఠ దివ్య జీవితం యొక్క సర్వప్రాప్తులతో జీవించటం. దీర్ఘ ఆయుష్షుతో పాటు నిరోగిభవ! అనే వరదానం కూడా అవసరం. ఆయుష్షు ఎక్కువ ఉంది కానీ మాటిమాటికీ మాయా రోగం బలహీనం చేస్తుంటే అలా జీవించటం కూడా జీవితం కాదు. కనుక దీర్ఘ ఆయుషుతో పాటు సదా ఆరోగ్యంగా ఉండాలి అంటే నిర్విఘ్నంగా ఉండాలి. మాటిమాటికి అలజడి లేదా మానసిక బలహీనత అనే మంచానికి అతుక్కుపోకూడదు. రోగం వచ్చిన వారు మంచానికి అత్కుకుపోతారు కదా! చిన్న,చిన్న అలజడులనైతే నడుస్తూ,తిరుగుతూ కూడా సమాప్తి చేసుకుంటున్నారు కానీ ఏదైనా పెద్ద సమస్య వస్తే అలజడిలోకి వచ్చేసి, బలహీనంగా అయిపోతే మానసిక స్థితి ఏవిధంగా ఉంటుంది? శరీరం మంచానికి అతుక్కుపోతే లేవాలని లేదా నడవాలని, తినాలని, త్రాగాలని అనిపించదు. అదేవిధంగా ఇక్కడ కూడా యోగం కూర్చోవాలని మనస్సుకి అనిపించదు. జ్ఞానం విన్నా కానీ మనస్సుతో వినరు, సేవ కూడా మనస్సుతో చేయరు. చూపించడానికి లేదా భయంతో, లోక మర్యాదగా చేస్తారు. దీనిని సదా ఆరోగ్యవంతమైన జీవితం అని అనరు. కనుక దీర్ఘాష్షుమాన్‌భవ! నిరోగి భవ! అని దీనినే అంటారు.

పుత్రవాన్‌భవ! లేదా సంతాన ప్రాప్తిరస్తు! అంటే మీకు పిల్లలు ఉన్నారా? ఇద్దరు, నలుగురు పిల్లలు కాదు. సంతానభవ అనే వరదానం ఉంది కదా! ఇద్దరు, ముగ్గురు పిల్లల గురించి కాదు ఈ వరదానం. బాబా సమానంగా మాస్టర్ రచయిత స్థితిలో స్థితులైతే అప్పుడు మీ రచనగా

Created by Universal Document Converter

అనుభవం అవుతుంది. బేహద్ మాస్టర్ రచయితగా అవ్వటం అంటే బేహద్ పుత్రవాన్‌భవ! సంతానభవ! గా అయినట్లు. హద్దులో ఇద్దరు, నలుగురు జిజ్ఞాసువులను తయారుచేసి, వీరు నావారు అని అనుకోవటం కాదు. మాస్టర్ రచయిత స్థితి బేహద్ స్థితి. ఏ ఆత్మనైనా లేదా ప్రకృతి తత్వాన్ని కూడా మీ రచనగా భావించి విశ్వకళ్యాణకారి స్థితితో ప్రతి ఒక్కరి పట్ల కళ్యాణకారి శుభభావన, శుభకామన ఉంటుంది. రచయితకు రచన పట్ల ఇవే శుభభావనలు ఉంటాయి. బేహద్ మాస్టర్ రచయిత అయిపోతే అప్పుడిక ఏ హద్దు యొక్క ఆకర్షణ ఆకర్షితం చేయలేదు. సదా స్వయం ఎక్కడ నిల్చున్నట్లు చూస్తారు? వృక్షానికి రచయిత బీజం, వృక్షం ఎప్పుడైతే అంతిమస్థితికి వస్తుందో అప్పుడు ఆ బీజం పైకి వచ్చేస్తుంది కదా! అలాగే బేహద్ మాస్టర్ రచయితలు సదా స్వయాన్ని కల్పవృక్షంపై నిల్చున్నట్లు అనుభవం చేసుకుంటారు. బాబాతో పాటు వృక్షంపై మాస్టర్ బీజరూపులుగా అయ్యి శక్తుల యొక్క, గుణాల యొక్క, శుభభావన, శుభకామన యొక్క, స్నేహం యొక్క, సహయోగం యొక్క కిరణాలను వెదజల్లుతారు. సూర్యుడు బాగా పైన ఉంటాడు కనుక స్వతహాగానే విశ్వమంతా కిరణాలు వ్యాపిస్తాయి కదా! అలాగే మాస్టర్ రచయిత, మాస్టర్ బీజరూపులుగా అయ్యి వృక్షమంతటికీ కిరణాలు లేదా నీటిని ఇవ్వగలుగుతున్నారా! అయితే మీకు ఎంతమంది సంతానం? విశ్వం అంతా మీ రచన అయిపోయింది కదా! ఈవిధంగా మాస్టర్ విశ్వరచయిత భవ! దీనినే పుత్రవాన్‌భవ! అని అంటారు. ఎన్ని వరదానాలు లభించాయి! బాబా సమానంగా అవ్వటం అంటే ఇదే. జన్మతోనే ఈ వరదానాలన్నీ ప్రతి ఒక బ్రాహ్మణాత్మకు బాబా ఇచ్చేశారు. వరదానాలు లభించాయి కదా! లేదా ఇప్పుడు లభించాలా?

ఎప్పుడైనా ఎవరికైనా ఏదైనా వరదానం ఇస్తే ఆ వరదానంతో పాటు దానిని కార్యంలో ఉపయోగించే విధి కూడా చెప్తారు. ఒకవేళ ఆ విధి తెలియకపోతే వరదానం యొక్క లాభాన్ని పొందలేరు. వరదానం అయితే అందరికీ లభించింది కానీ ప్రతి ఒక్కరు విధి ద్వారా వరదానాల వృద్ధిని పొందగలరు. వృద్ధిని పొందే అతి సహజ మరియు శ్రేష్ట విధి ఏమిటంటే - ఎటువంటి సమయమో అవిధంగా వరదానాలు స్మృతిలోకి రావాలి. స్మృతిలోకి రావటం ద్వారా సమర్థంగా అయిపోతారు మరియు సిద్ధిస్వరూపంగా అయిపోతారు. ఎంతగా సమయానుసారం కార్యంలో ఉపయోగిస్తారో, అంతగా వరదానాలు వృద్ధి అవుతూ ఉంటాయి అంటే సదా వరదానం యొక్క ఫలాన్ని అనుభవం చేసుకుంటూ ఉంటారు. ఇంత శ్రేష్ట శక్తిశాలి వరదానాలు లభించాయి, వీటిని కార్యంలో ఉపయోగించి కేవలం స్వయం ప్రాప్తిని పొందటమే కాదు, ఇతరాత్మలకు కూడా వరదాత బాబా నుండి వరదానాలను పొందే యోగ్యంగా తయారుచేయగలరు. సంగమయుగం యొక్క ఈ వరదానాలు 21 జన్మలు రకరకాల రూపాలతో మీ వెంట ఉంటాయి. ఈ సంగమయుగం యొక్క రూపం వేరు మరియు 21 జన్మలు ఈ వరదానాలే జీవితాంతం వస్తూ ఉంటాయి. కానీ వరదాత మరియు వరదానాలను పొందే సమయం ఇప్పుడే కనుక వరదానాలన్నింటినీ కార్యంలో ఉపయోగించి సహజంగా ముందుకు వెళ్తున్నానా? అని పరిశీలించుకోండి.

ఈ వరదానాల విశేషత ఏమిటంటే, వరదాని ఆత్మకు ఎప్పుడు శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. భక్తి ఆత్మలు కూడా శ్రమ చేసి అలసిపోతే బాబా నుండి వరదానమే అడుగుతారు. మీ దగ్గరకు కూడా ప్రజలు ఎవరైనా వస్తే యోగం చేసే శ్రమ చేయలేకపోతే వారు ఏమంటారు? మాకు వరదానం ఇవ్వండి, తలపై చేయి పెట్టండి బాబా అని అంటారు. బ్రాహ్మణాత్మలైన మీ

Created by Universal Document Converter

తలపై వరదాత బాబా యొక్క చేయి సదా ఉంటుంది. శ్రేష్ఠ మతమే చేయి. స్థూలమైన చేయి అయితే 24 గంటలు పెట్టలేరు కదా, బాబా యొక్క శ్రేష్ఠమతం అనే వరదాన హస్తం అయితే సదా పిల్లలపై ఉంటుంది. అమృతవేళ నుండి రాత్రి నిద్రించే వరకు ప్రతి శ్వాసకు, ప్రతి సంకల్పానికి, ప్రతి కర్మకు శ్రేష్ఠమతం అనే చేయి ఉంది. ఈ వరదానాన్ని విధిపూర్వకంగా ఉపయోగించుకుంటుంటే శ్రమ చేయవలసిన పని ఉండదు.

ఇచ్ఛా మాత్రం అవిద్యా అని దేవతల గురించి మహిమ చేస్తారు కదా! ఫరిస్తా జీవితం యొక్క విశేషత ఇదే. దైవీ జీవితంలో అయితే కోరిక అనే మాటే ఉండదు. బ్రాహ్మణ జీవితం నుండి ఫరిస్తా జీవితం తయారవుతుంది అంటే కర్మాతీతస్థితిని పొందుతారు. ఏవిధమైన శుద్ధకర్మ లేదా వ్యర్ధకర్మ లేదా వికర్మ లేదా వెనుకటి కర్మ ఇలా ఏ బంధనలో అయినా బందీ అయ్యి కర్మ చేయటాన్ని కర్మాతీతస్థితి అని అనరు. 1. కర్మసంబంధం, 2. కర్మ బంధన. కర్మ సంబంధం ఉంటుంది కానీ బంధన ఉండదు అటువంటి వారినే ఫరిస్తా అని అంటారు. హద్దు యొక్క కోరికలతో అవిధ్యా అనే మహిమ ఉంది కదా, అలాగే ఫరిస్తా జీవితం లేదా బ్రాహ్మణ జీవితం అంటే కష్టం అనే మాటతో అవిధ్య, బరువుతో అవిధ్యగా ఉంటారు అంటే అవి ఏమిటో మీకు తెలియనే తెలియవు. వరదాని ఆత్మ అంటే కష్టజీవితం అంటే ఏమిటో తెలియనివారిగా అనుభవం చేసుకోవటం. అటువంటి వారినే వరదాని ఆత్మ అని అంటారు. బాబా సమానంగా అవ్వటం అంటే వరదాత ద్వారా లభించిన వరదానాలతో సదా పాలింపబడటం, సదా నిశ్చింతగా, విజయం నిశ్చితంగా అనుభవం చేసుకోవటం.

కొంతమంది పిల్లలైతే చాలా బాగా పురుషార్థం చేస్తున్నారు. కానీ పురుషార్థం భారంగా అనిపిస్తే అది యదార్థపురుషార్థం కాదు. ధ్యాస పెట్టుకోవటం అనేది బ్రాహ్మణజీవితం యొక్క విధి.కానీ ధ్యాస అనేది ఆందోళనగా మారిపోతుంది. స్వతహా ధ్యాస ఉండటంలేదు. దీనిని కూడా యదార్ధ ధ్యాస అని అనరు. జీవితంలో స్థూలమైన జ్ఞానం ఉంటుంది కదా అంటే ఈ విషయం మంచిది, ఇది చేయాలి, ఇది చేయకూడదు అనే జ్ఞానం ఉంటుంది కదా, ఆ జ్ఞానం ఆధారంగా జ్ఞానస్వరూపులుగా ఉంటారు వారి గుర్తు ఏమిటంటే - ఇది తినాలి, ఇది తినకూడదు, ఇది చేయాలి, ఇది చేయకూడదు అని వారికి స్వతహాగానే ధ్యాస ఉంటుంది. అంతేకానీ ప్రతి అడుగులో ఇది చేయనా, వద్దా, ఇది తిననా, వద్దా, ఇలా నడవనా, వద్దా ? అనే ఆందోళన ఉండదు. జ్ఞానశక్తితో స్వతహాగానే ధ్యాస ఉంటుంది. అదేవిధంగా యదార్ధ పురుషార్థి యొక్క ప్రతి అడుగు, ప్రతి కర్మలో స్వతహాగానే ధ్యాస ఉంటుంది ఎందుకంటే జ్ఞానం యొక్క ప్రకాశం మరియు శక్తి స్వతహాగానే యదార్ధ రూపంలో మరియు యదార్ధ పద్ధతిలో నడిపిస్తుంది. కనుక పురుషార్థం చేయండి, ధ్యాస (అటెంక్షన్) తప్పకుండా పెట్టుకోండి కానీ ఆందోళనగా (టెంక్షన్) కాదు. చాలా పని చేయాలనుకుంటున్నారు లేదా నెంబర్‌వన్ అవ్వాలనుకుంటున్నారు కానీ ఆందోళన అనేది ఎంత చేయాలనుకుంటున్నారో అంత చేయనివ్వటంలేదు, ఎలా అవ్వాలనుకుంటున్నారో అలా అవ్వనివ్వటంలేదు, అంటే ఆందోళన మరింత ఆందోళనను ఉత్పన్నం చేస్తుంది ఎందుకంటే అనుకున్నది చేయలేకపోతే ఆందోళన మరింత పెరుగుతుంది.

పురుషార్థం అయితే అందరు చేస్తున్నారు కానీ కొంతమంది పురుషార్థాన్ని బాగా భారంగా చేసేసుకుంటున్నారు మరి కొందరు బాగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఏది జరగాలో అది జరిగిపోతుంది,

Created by Universal Document Converter

చూద్దాంలే, ఎవరు చూస్తున్నారు, ఎవరు వింటున్నారు...ఇలా నిర్లక్ష్యంగా అవ్వటం మంచిది కాదు మరియు ఆందోళన పడటం కూడా మంచిది కాదు. అందువలన సమానత ద్వారా బాబా యొక్క అశీర్వాదాలను, వరదానాలను అనుభవం చేసుకోండి. బాబా చేయి నాపై ఉంది అనే అనుభవాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. తలపై వరదాన హస్తం ఉన్నట్లు ఉన్న చిత్రాన్ని భక్తాత్మలు ఎదురుగా పెట్టుకుంటారు కదా! అలాగే మీరు కూడా నడుస్తూ, తిరుగుతూ బుద్ధిలో ఈ అనుభవం యొక్క చిత్రాన్ని స్మృతిలో ఉంచుకోండి. అర్థమైందా? చాలా పురుషార్థం చేసారు, ఇప్పుడు వరదానాలతో పాలింపబడుతూ ఎగురుతూ ఉండండి. బాబాని జ్ఞానదాతగా, విధాతగా అయితే అనుభవం చేసుకున్నారు ఇప్పుడు వరదాతగా అనుభవం చేసుకోండి.

**సదా ప్రతి అడుగులో బాబాని అనుసరించేవారికి, సదా స్వయాన్ని వరదాత యొక్క వరదాని శ్రేష్టాత్మగా అనుభవం చేసుకునేవారికి, సదా ప్రతి అడుగు సహజంగా దాటేవారికి, సదా వరదానాలన్నింటినీ సమయానికి కార్యంలో ఉపయోగించేవారికి, ఇలా బాబా సమానంగా అయ్యే శ్రేష్టాత్మలకు వరదాత రూపంలో బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## డబల్‌విదేశీ బ్రాహ్మణపిల్లల యొక్క విశేషతలు.....28-2-88

**స్వచ్ఛమైన హృదయం కలిగిన డబల్ విదేశీ పిల్లలకు దివ్యగుణాల ధారణ యొక్క విధి చెప్తూ బాప్‌దాదా అన్నారు :-**

ఈరోజు భాగ్యవిధాత బాప్‌దాదా తన శ్రేష్ట భాగ్యవంతులైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క భాగ్యం శ్రేష్టమైనదే కానీ నెంబర్‌వారీ. ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాలతో కూడిన దృఢసంకల్పాన్ని వింటున్నారు. సంకల్పం ద్వారా అందరు ఏదైతే ఆత్మిక సంభాషణ చేసారో అది మీరు సంకల్పం చేయగానే బాప్‌దాదా దగ్గరికి చేరిపోయింది. సంకల్పశక్తి వాచాశక్తి కంటే అతి సూక్ష్మం అయిన కారణంగా చాలా తీవ్రవేగంతో పనిచేస్తుంది మరియు చేరుతుంది కూడా! ఆత్మికసంభాషణ యొక్క భాష అంటే సంకల్ప భాష. వైజ్ఞానికులు ధ్వనిని గ్రహిస్తున్నారు కానీ సంకల్పాన్ని గ్రహించేటందుకు సూక్ష్మ సాధనం కావాలి. బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క సంకల్పభాషను సదా వింటూ ఉంటారు అంటే సంకల్పాన్ని గ్రహిస్తారు. దీని కొరకు బుద్ధి అతి సూక్ష్మంగా, స్వచ్ఛంగా మరియు స్పష్టంగా తప్పక ఉండాలి. అప్పుడే బాబాతో చేసిన ఆత్మికసంభాషణకు జవాబుని అర్థం చేసుకోగలరు.

బాప్‌దాదా దగ్గరికి అందరి సంతుష్టత యొక్క, సదా సంతోషంగా ఉండాలని, నిర్విఘ్నంగా ఉండాలని మరియు సదా బాబా సమానంగా అవ్వాలనే శ్రేష్టసంకల్పం చేరుకుంది మరియు దృఢసంకల్పం ద్వారా సదా సఫలత పొందాలని పిల్లలకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే ఎక్కడ దృఢత ఉంటుందో అక్కడ సఫలత ఉండనే ఉంటుంది ఇదే శ్రేష్టభాగ్యవంతులుగా అయిన దానికి గుర్తు. సదా దృఢత, శ్రేష్టత ఉండాలి, సంకల్పంలో కూడా బలహీనత ఉండకూడదు దీనినే శ్రేష్టత అని అంటారు. పిల్లల విశాలహృదయం చూసి పిల్లలకు సదా విశాలహృదయులు,

Created by Universal Document Converter

విశాలబుద్ధి, విశాలసేవ మరియు విశాల సంస్కారాలు - ఇలా సదా విశాలభవ! అనే వరదానం వరదాత అయిన బాబా ఇస్తున్నారు. విశాలహృదయం అంటే బేహద్ స్మృతిస్వరూపం. ప్రతి విషయంలో బేహద్ అంటే విశాలం. ఎక్కడ బేహద్ ఉంటుందో అక్కడ ఏవిధమైన హద్దు తన వైపు ఆకర్షితం చేయదు. దీనినే బాబా సమానమైన కర్మాతీత ఫరిస్తా జీవితం అని అంటారు. కర్మాతీతం అంటే అర్ధమే - అన్ని రకాలైన హద్దు యొక్క స్వభావ, సంస్కారాలకు అతీతం. హద్దు అనేది బంధన, బేహద్ అనేది నిర్బంధన. సదా ఈ విధి ద్వారా సిద్ధిని పొందుతారు. అందరు స్వయంతో ఏదైతే సంకల్పం చేసారో అది సదా అమరంగా, స్థిరంగా, అఖండంగా అంటే ఖండితం కాకుండా ఉండేవిధంగా చేశారు కదా!. మధువనం యొక్క పరిధి వరకే సంకల్పం చేయలేదు కదా? సదా ఉంటుంది కదా?

మురళీలైతే చాలా విన్నారు. ఇప్పుడు ఏది విన్నారో అది చేయాలి. ఎందుకంటే ఈ సాకారసృష్టిలో సంకల్పం, మాట మరియు కర్మ మూడింటికీ గొప్పతనం ఉంది మరియు మూడింటిలో మహానత ఉండాలి దీనినే సంపన్నస్థితి అని అంటారు. ఈ సాకార సృష్టిలో మూడింటిలో పూర్తి మార్కులు తీసుకోవటం చాలా అవసరం. ఒకవేళ ఎవరైనా నా సంకల్పమైతే చాలా శ్రేష్ఠంగా ఉంది కానీ కర్మ మరియు మాటలో తేడా కనిపిస్తుంది అంటే ఎవరైనా ఒప్పుకుంటారా? ఎందుకంటే సంకల్పానికి స్థూల అద్దం - మాట మరియు కర్మ. శ్రేష్ఠసంకల్పం ఉన్నవారి మాట స్వతహాగానే శ్రేష్ఠంగా ఉంటుంది. అందువలన మూడు విశేషతలు కలిగి ఉండటమే నెంబర్‌వన్‌గా అవ్వటం.

బాప్‌దాదా డబల్‌విదేశీ పిల్లలను చూసి పిల్లల విశేషత గురించి సదా సంతోషిస్తారు. ఆ విశేషత ఏమిటి? ఎలా అయితే బ్రహ్మాబాబా యొక్క శ్రేష్ఠ సంకల్పం ద్వారా లేదా శ్రేష్ఠ సంకల్పం యొక్క ఆహ్వానం ద్వారా దివ్యజన్మను పొందారో అదేవిధంగా శ్రేష్ఠ సంకల్పం యొక్క విశేష రచన అయిన కారణంగా తమ సంకల్పాలను శ్రేష్ఠంగా చేసుకునే విశేష ధ్యాసలో ఉంటారు. సంకల్పంపై ధ్యాస ఉన్న కారణంగా ఏ రకమైన సూక్ష్మ మాయా యుద్ధాన్ని అయినా త్వరగా తెలుసుకుంటున్నారు కూడా మరియు పరివర్తన చేసుకోవడానికి లేదా విజయీగా అవ్వటానికి పురుషార్ధం చేసి దానిని త్వరగా సమాప్తి చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. సంకల్పశక్తిని సదా శుద్ధంగా చేసుకోవాలనే ధ్యాస బావుంటుంది. స్వయాన్ని పరిశీలించుకునే అభ్యాసం బావుంటుంది. సూక్ష్మ పరిశీలన ఉన్న కారణంగా చిన్న పొరపాటుని కూడా అనుభవం చేసుకుని బాబా ముందు, నిమిత్తంగా అయిన పిల్లల ముందు పెట్టడంలో స్వచ్ఛమైన హృదయంతో ఉంటారు. అందువలన ఈ విధి ద్వారా బుద్ధిలో చెత్త ప్రోగవ్వదు. ఎక్కువమంది స్వచ్ఛమైన హృదయంతో మాట్లాడడానికి సంకోచించరు. అందువలన ఎక్కడ స్వచ్ఛత ఉంటుందో అక్కడ దైవీగుణాలు సహజంగానే ధారణ అవుతాయి. దివ్యగుణాల ధారణ అంటే దివ్యగుణాలను ఆహ్వానించే విధి - స్వచ్ఛత. భక్తిలో కూడా లక్ష్మీదేవిని లేదా ఏ దేవిని అహ్వానిస్తున్నప్పుడు అయినా ఆహ్వానించే విధిగా స్వచ్ఛతనే పాటిస్తారు. కనుక స్వచ్ఛత యొక్క శ్రేష్ఠ స్వభావం దైవీ స్వభావాన్ని స్వతహాగానే ఆహ్వానిస్తుంది. ఈ విశేషత ఎక్కువగా డబల్‌విదేశీ పిల్లలలో ఉంది. అందువలన తీవ్రవేగంతో ముందుకు వెళ్ళే స్వర్ణిమ అవకాశం డ్రామానుసారం లభించింది. వీరినే లాస్ట్ సో ఫాస్ట్ అని అంటారు. విశేషంగా మొదటగా వెళ్ళే విశేషత డ్రామానుసారం లభించింది. ఈ విశేషతను సదా స్మృతిలో ఉంచుకుని లాభం పొందండి. వచ్చింది, స్పష్టం చేసుకున్నారు మరియు వెళ్ళిపోయారు. దీనినే పర్వతాన్ని యాదిగా చేసుకోవటం

Created by Universal Document Converter

అని అంటారు. దూది సెకనులో ఎగిరిపోతుంది కదా! మరియు పర్వతానికి ఎంత సమయం పడుతుంది? స్పష్టం చేసుకున్నారు, బాబా ముందు పెట్టారు మరియు స్వచ్ఛత యొక్క విధి ద్వారా ఫరిస్తా అయ్యి ఎగిరిపోయారు, చివర వచ్చినా తీవ్రవేగంతో ఎగిరిపోవటం అని దీనినే అంటారు. డ్రామానుసారం ఈ విశేషత లభించే ఉంది. బాప్‌దాదా చూస్తున్నారు కూడా - కొంతమంది పిల్లలు పరిశీలన కూడా చేసుకుంటున్నారు మరియు తమని తాము పరివర్తన కూడా చేసుకుంటూ ఉంటున్నారు ఎందుకంటే మేము విజయీగా అవ్వవల్సిందే అనే లక్ష్యం ఉంది. ఎక్కువమందికి ఈ నెంబర్‌వన్ లక్ష్యం ఉంది.

రెండవ విశేషత - జన్మ తీసుకుంటూనే, వారసత్వాన్ని పొందుతూనే సేవ యొక్క ఉల్లాసాలు స్వతహాగానే ఉంటున్నాయి. సేవలో లీనమవ్వటం ద్వారా సేవకి ప్రత్యక్షఫలంగా సంతోషం కూడా లభిస్తుంది మరియు సేవ ద్వారా విశేషబలం కూడా లభిస్తుంది, సేవలో బిజీగా ఉండటం వలన నిర్విఘ్నంగా అవ్వటంలో కూడా సహయోగం లభిస్తుంది. సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు స్వతహాగా ఉండటం, సమయం తీయటం మరియు తమ తనువు, మనస్సు, ధనాలను సఫలం చేసుకోవటం - ఈ విశేషత డ్రామానుసారం బాబా సహాయంగా లభించే ఉంది. మీ విశేషతలు ఏమిటో తెలుసు కదా! ఈ విశేషతల ద్వారా స్వయం ఎంత ముందుకి వెళ్ళాలనుకుంటే అంత ముందుకు వెళ్ళగలరు. మేము వెనుక వచ్చాము అందువలన ముందుకు వెళ్ళలేకపోతున్నాము అనే నింద వేసే అవకాశం డ్రామానుసారం ఎవరికీ ఉండదు, డబల్ విదేశీ పిల్లలకు తమ విశేషతల యొక్క స్వర్ణిమ అవకాశం ఉంది. భారతవాసీయులకు కూడా తమ స్వర్ణిమ అవకాశం ఉంది. కానీ ఈరోజు డబల్‌విదేశీ పిల్లలను కలుసుకుంటున్నాను. డ్రామాలో విశేషంగా నిర్ణయం అయి ఉన్న కారణంగా చివర వచ్చిన ఏ ఆత్మ కూడా నిందించే అవకాశం లేదు. ఎందుకంటే డ్రామా యదార్థంగా తయారై ఉంది. ఈ విశేషతలతో సదా తీవ్రవేగంతో ఎగురుతూ ఉండండి. అర్థమైందా? స్పష్టం అయ్యిందా లేదా ఇప్పుడు కూడా ఏదైనా నింద ఉందా? దిల్ ఖుష్ మిఠాయి అయితే బాబాకి తినిపించారు ధృఢసంకల్పం చేసారు అంటే బాబాకి దిల్‌ఖుష్ మిఠాయి తినిపించారు. ఇది అవినాశి మిఠాయి. సదా పిల్లల నోరు కూడా మధురంగా ఉండాలి మరియు బాబా నోరు కూడా మధురంగానే ఉంటుంది. దిల్‌ఖుష్‌మిఠాయినే భోగ్ చేయండి ఇక ఏ భోగ్ చేయకండి. స్థూల భోగ్ అయితే ఏది కావాలంటే అది చేయండి కానీ మనస్సు యొక్క సంకల్పాల భోగ్‌లో మాత్రం సదా దిల్‌ఖుష్ మిఠాయినే భోగ్ చేయండి.

బాప్‌దాదా సదా చెప్తారు, ఉత్తరాలు వ్రాసినప్పుడు కూడా కేవలం రెండు అక్షరాల ఉత్తరం బాబాకి వ్రాయండి. ఆ రెండు మాటలు ఏవి? ఓ.కె. దీనికి ఇన్ని కాగితాలు పట్టవు, సిరా పట్టదు మరియు సమయం వ్యర్థం అవ్వదు. పొదుపు అవుతాయి. ఓ.కె అంటే బాబా కూడా స్మృతి వస్తారు మరియు రాజ్యం కూడా స్మృతి వస్తుంది. ఓ (0) అని వ్రాసినప్పుడు బాబా చిత్రం తయారైపోతుంది కదా! మరియు కె అంటే కింగ్‌డమ్ (రాజ్యం). ఓ.కె అని వ్రాస్తే బాబా మరియు వారసత్వం రెండూ వచ్చేస్తాయి. ఉత్తరం తప్పకుండా వ్రాయండి కానీ రెండు మాటలలో వ్రాయండి. మిగిలిన మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాలైతే బాబాకి తెలుసు. ప్రేమ పూర్వక మనస్సు యొక్క విషయాలు మనోభిరామునికి చేరిపోతాయి. ఈ ఉత్తరం వ్రాయటం అందరికీ వస్తుంది కదా? భాష తెలియని వారు కూడా వ్రాయగలరు. దీనిలో అందరి భాష కూడా ఒకటే. ఈ ఉత్తరం ఇష్టమే

Created by Universal Document Converter

కదా! మంచిది. ఈరోజు మొదటి గ్రూప్ యొక్క చివరి రోజు. సమస్యలన్నీ సమాప్తి అయిపోయాయి ఇక టోలీ తినటం మరియు తినిపించటం మిగిలింది. ఇక ఏమి ఉంది? ఇప్పుడు ఇతరులను ఇలా తయారుచేయాలి. సేవ అయితే చేయాలి కదా! కనుక నిర్విఘ్న సేవాధారిగా అవ్వండి.

సదా బాబా సమానంగా అవ్వాలనే ఉత్సాహ.ఉల్లాసాలతో ఎగిరేవారికి, సదా స్వయాన్ని పరిశీలించుకుని పరివర్తన చేసుకుని సంపూర్ణంగా అయ్యేవారికి, సదా సంకల్పం, మాట మరియు కర్మ మూడింటినీ శ్రేష్ఠంగా చేసుకునేవారికి, సదా స్వచ్ఛత ద్వారా శ్రేష్ఠతను ధారణ చేసేవారికి, ఇలా తీవ్రవేగంతో ఎగిరే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## హోలీ ఏవిధంగా జరుపుకోవాలి లేదా సదాకాలిక పరివర్తన ఏవిధంగా వస్తుంది? 3-3-88

రెండు రకాలైన మహారథి పిల్లలకు సదాకాలిక పరివర్తన అవ్వకపోవటానికి కారణాలు మరియు నివారణ యొక్క యుక్తులు చెప్తూ ఉన్నతమైన, పవిత్రమైన శివబాబా మాట్లాడుతున్నారు

ఈరోజు సర్వుల భాగ్యవిధాత బాబా తన హోలీహంసలతో జ్ఞానరత్నాల హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. జరుపుకోవటం అంటే కలుసుకోవటం. బాప్‌దాదా ప్రతి ఒక అతి స్నేహి, సహజయోగి, బాబా యొక్క కార్యంలో సదా సహయోగి, సదా పావనవృత్తితో, పావన దృష్టితో సృష్టిని పరివర్తన చేసే పవిత్ర పిల్లలను చూసి సదా హర్షిస్తున్నారు. ఈరోజుల్లో ప్రసిద్ధమైన మహాత్మలు కూడా పావనంగా అవుతారు కానీ శ్రేష్టాత్మలైన మీరు అతి పావనంగా అవుతున్నారు అంటే సంకల్పమాత్రంగా, స్వప్నమాత్రంగా కూడా అపవిత్రత అనేది వృత్తిని, దృష్టిని పావన స్థితి నుండి క్రిందికి తీసుకురాలేదు. ప్రతి సంకల్పం అంటే స్మృతి పావనంగా ఉన్న కారణంగా వృత్తి, దృష్టి స్వతహాగానే పావనం అవుతాయి. కేవలం మీరు పావనంగా అవ్వటమే కాదు కానీ ప్రకృతిని కూడా పావనంగా చేస్తున్నారు. ఇలా ప్రకృతిని పావనంగా చేస్తున్న కారణంగానే భవిష్యత్తులో అనేక జన్మలు శరీరం కూడ పావనమైనది లభిస్తుంది. ఇలా హోలీహంసలుగా లేదా సదా పావన సంకల్పధారి శ్రేష్టాత్మలుగా అవుతున్నారు. ఉన్నతోన్నతమైన బాబా ప్రతి విషయంలో శ్రేష్టజీవితం కలవారిగా తయారుచేస్తున్నారు. మీ పవిత్రత కూడా ఉన్నతోన్నమైన పవిత్రత, సాధారణమైనది కాదు. సాధారణ పవిత్రాత్మలు, మహాన్ పవిత్రాత్మలైన మీ ముందు మీ పవిత్రత చాలా శ్రేష్టమైనది అని అంగీకరించి మనస్సుతో నమస్కరిస్తారు. ఈరోజుల్లో గృహస్థీలు తమని తాము అపవిత్రంగా భావిస్తున్న కారణంగా ఆ పవిత్రాత్మలను గొప్పవారిగా భావించి వారికి తల వంచుతారు కానీ ఆ మహానాత్మలుగా పిలవబడేవారు శ్రేష్టపావనాత్మలైన మీ ముందు మీ పవిత్రత మరియు మా పవిత్రతలో చాలా తేడా ఉంది అని అంగీకరిస్తారు.

ఈ హోలీ ఉత్సవం పావనాత్మలైన మీరు పావనంగా అయిన విధికి స్మృతిచిహ్నం. ఎందుకంటే నెంబర్‌వారీ పావనాత్మలైన మీరు స్మృతి యొక్క సంలగ్నత అనే అగ్ని ద్వారా సదాకాలికంగా అపవిత్రతను కాల్చేస్తున్నారు. అందుకనే మొదట కాల్చే (కామదహనం) హోలీ

Created by Universal Document Converter

జరుపుతారు, తర్వాత రంగుల హోలీ మరియు ఆ తర్వాత మంగళ కలయిక ఉంటుంది. కాల్చటం అంటే నామరూపాలు సమాప్తి చేయటం. దేనినైనా నామరూపాలు లేకుండా సమాప్తి చేయాలంటే ఏమి చేస్తారు? కాల్చేస్తారు. అందువలనే రావణుడిని కూడా చంపిన తర్వాత కాల్చేస్తారు. ఇది ఆత్మలైన మీ యొక్క స్మృతిచిహ్నం. అపవిత్రతను కాల్చేసారు అంటే పావనంగా (హోలీ) అయిపోయారు. బాప్‌దాదా సదా చెప్తూ ఉంటారు బ్రాహ్మణులు హోలీ జరుపుకోవటం అంటే హోలీ గా అంటే పవిత్రంగా అవ్వటం. కనుక పరిశీలించుకోండి, అపవిత్రతను కేవలం చంపానా లేదా కాల్చానా? అని. చనిపోయినవారు మరలా బ్రతుకవచ్చు. ఎక్కడోక్కడ శ్వాస మిగిలి ఉండవచ్చు. . కానీ కాల్చటం అంటే నామరూపాలను సమాప్తి చేయటం. కనుక ఎక్కడి వరకు చేరుకున్నాము అని స్వయాన్ని పరిశీలించుకోవలసి ఉంటు ంది.అపవిత్రత యొక్క శ్వాస స్వప్నంలో అయని మిగిలి ఉండి అది మరలా బ్రతకకూడదు. అటువంటి వారినే శ్రేష్టపావనాత్మ అని అంటారు. సంకల్పం ద్వారా స్వప్నాలు కూడా పరివర్తన అవుతాయి.

ఈరోజు వతనంలో బాప్‌దాదా సమయానుసారం పిల్లలు సంకల్పం ద్వారా లేదా వ్రాయటం ద్వారా చేసిన ప్రతిజ్ఞలు చూస్తున్నారు. స్థితిలో మహారథి అయినా, సేవలో మహారథి అయినా – ఇద్దరు సమయానుసారం చాలా మంచి మంచి ప్రతిజ్ఞలు చేసారు. మహారథీలు కూడా రెండు రకాలు. 1. తమ వరదానము లేదా వారసత్వం యొక్క ప్రాప్తి, పురుషార్థం ఆధారంగా మహారథి 2.ఏదోక సేవ యొక్క విశేషత ఆధారంతో మహారథి.ఇద్దరినీ మహారథులు అని అంటారు కానీ స్థితి అధారంతో మహారథి అనబడే మొదటి నెంబర్ వారు సదా మనస్సుతో అతీంద్రియసుఖం యొక్క , సంతుష్టత యొక్క, సర్వుల మనస్సు యొక్క స్నేహం యొక్క ప్రాప్తిస్వరూపం యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. మరియు రెండవవారు, సేవ యొక్క విశేషత ఆధారంగా మహారథి అయినవారు తనువుతో అంటే బాహ్య సేవ యొక్క విశేషత యొక్క ఫల స్వరూపంగా సంతుష్టత కనిపిస్తారు.. సేవ యొక్క విశేషత అధారంగా, సేవ ఆధారంగా మనస్సు యొక్క సంతుష్టత. సేవ యొక్క విశేషత కారణంగా సర్వులకు స్నేహిగా కూడా అవుతారు కానీ మనస్సుతో లేదా హృదయంతో సదా ఉండరు. ఒకొక్కసారి బాహ్యంగా ఉంటారు, ఒకొక్కసారి హృదయంతో ఉంటారు కానీ సేవ యొక్క విశేషత మహారథిగా చేసేస్తుంది. మహారథుల జాబితాలోనే లెక్కించబడతారు.

ఈరోజు బాప్‌దాదా మహారథి మరియు పురుషార్థి – ఇద్దరి ప్రతిజ్ఞలు చూస్తున్నారు. ఇప్పుడిప్పుడే దగ్గరలో చాలా ప్రతిజ్ఞలు చేసారు. ఏమి చూసారు? ప్రతిజ్ఞ ద్వారా లాభమైతే ఉంటుంది ఎందుకంటే ధృఢసంకల్పానికి ఫలంగా ధ్యాస ఉంటుంది. మాటిమాటికి ప్రతిజ్ఞ యొక్క స్మృతి సమర్థతను ఇప్పిస్తుంది. దీని కారణంగా ఎంతోకొంత పరివర్తన కూడా అవుతారు. కానీ బీజం అణిగి ఉంటుంది. అందువలన ఎప్పుడైతే సమయం లేదా సమస్య వస్తుందో ఆ సమస్య లేదా కారణమనే నీరు పడగానే అణిగి ఉన్న బీజం నుండి మరలా ఆకులు రావటం ప్రారంభం అవుతాయి. సదాకాలికంగా సమాప్తి అవ్వదు. బాప్‌దాదా చూస్తున్నారు, కాల్చే హోలీ ఎవరు జరుపుకున్నారు? అని. ఎప్పుడైతే బీజాన్ని కాల్చేస్తారో కాల్చేసిన బీజం మరలా ఫలాన్ని ఇవ్వదు. స్వయం పట్ల లేదా ఇతరుల పట్ల ఏదైతే ఇప్పటి వరకు జరిగిందో అది జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి అన్నింటినీ సమాప్తి చేసుకుని పరివర్తన అవుతాము అని అందరు ప్రతిజ్ఞ చేసారు. అందరు ప్రతిజ్ఞ చేసారు కదా! ఆత్మిక సంభాషణలో కూడా అందరు ప్రతిజ్ఞ
Created by Universal Document Converter

చేసారు కదా! ప్రతి ఒక్కరి రికార్డ్ బాప్‌దాదా దగ్గర ఉంది. చాలా మంచిగా ప్రతిజ్ఞలు చేస్తున్నారు. కొందరు పాటలు, కవితల ద్వారా, కొందరు చిత్రాల ద్వారా చేస్తున్నారు.

బాప్‌దాదా చూస్తున్నారు, పరివర్తన అనేది ఎంతగా కోరుకుంటున్నారో అంతగా ఎందుకు అవ్వటంలేదు?కారణం ఏమిటి, సదాకాలికంగా ఎందుకు సమాప్తి అవ్వటంలేదు? ఏమి చూసారు? స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల సంకల్పమైతే చేస్తున్నారు, ఈ బలహీనత మరలా రానివ్వము అని మరియు ఇతరుల పట్ల ఏ ఆత్మ పట్ల అయినా సంస్కారాల కారణంగా లేదా కర్మలఖాతా పూర్తి అవుతున్న కారణంగా సంకల్పంలో,మాటలో లేదా కర్మలో సంస్కారాల గొడవ వచ్చినా దానిని పరివర్తన చేస్తాము అని. కానీ సమయానికి మరలా ఎందుకు రిపీట్ అవుతుంది? దానికి కారణం ఏమిటి? మొదటి నుండి ఈ ఆత్మ యొక్క ఈ సంస్కారం ఇది అని తెలుసుకుని స్వయాన్ని రక్షించుకుని ఆ ఆత్మపై కూడా శుభభావన, శుభకామన పెట్టుకుంటాము అని అనుకుంటున్నారు కానీ ఇతరుల బలహీనతను చూసే, వినే లేదా గ్రహించే అలవాటు స్వతహాగా మరియు చాలా కాలం అలవాటు అయిపోయిన కారణంగా ఇది చూడకూడదు అని మీరు అనుకుంటున్నారు ఒకవేళ మీరు ఆవిధంగా బలహీనత చూడకపోతే చాలా మంచిది కానీ ఆ బలహీనతలకు బదులు వాటి స్థానంలో ఏమి చూడాలో, ఆ ఆత్మ నుండి ఏమి గ్రహించాలో దానిపై ధ్యాస పెట్టటంలేదు. వీరు ఇలా చేయకూడదు అనేది స్మృతి ఉంటుంది కానీ ఆ ఆత్మల కొరకు ఏమి చేయాలి, ఆలోచించాలి, చూడాలి అనే విషయాలు సహజ ధ్యాసలో ఉండటంలేదు.ఏదైనా స్థానం ఖాళీగా ఉంటే దానిని మంచిగా ఉపయోగించకపోతే ఆ ఖాళీ స్థానంలో చెత్త లేదా దోమలు మొదలైనవి స్వతహాగానే వచ్చేస్తాయి. ఎందుకంటే వాయుమండలంలో మట్టి, మురికి, దోమలు ఇవే ఉన్నాయి కనుక అవి కొద్దికొద్దిగా చేరి పెరిగిపోతాయి. ఆ స్థానం నిండాలి కదా! అలాగే ఎప్పుడైతే ఆత్మల సంపర్కంలోకి వస్తున్నారో, అప్పుడుమొదట సహజ పరివర్తన యొక్క శ్రేష్టసంకల్పం యొక్క స్వరూపం స్మృతిలో రావాలి. ఎందుకంటే జ్ఞానసాగరులే కదా! తెలుసుకదా! అందరి గుణాలు, కర్తవ్యం, సంస్కారం, సేవ, స్వభావాల పరివర్తన యొక్క శుభసంస్కారాలతో స్థానం సదా నిండుగా ఉంటే అశుద్ధత అనేది స్వతహాగానే సమాప్తి అయిపోతుంది.

చెప్పాను కదా, కొంతమంది పిల్లలు స్మృతిలో కూర్చున్నప్పుడు లేదా బ్రాహ్మణజీవితంలో నడుస్తూ, తిరుగుతూ స్మృతి యొక్క అభ్యాసం చేస్తున్నారు కానీ స్మృతిలో శాంతి యొక్క అనుభవం చేసుకుంటున్నారు కానీ సంతోషం యొక్క అనుభవం చేసుకోవటం లేదు. కేవలం శాంతి యొక్క అనుభూతి అప్పుడప్పుడు తల బరువు చేసేస్తుంది మరియు అప్పుడప్పుడు నిద్రలోకి తీసుకువెళ్ళిపోతుంది. శాంతి స్థితితో పాటు సంతోషం ఉండటంలేదు. ఎక్కడ సంతోషం ఉండదో అక్కడ ఉత్సాహ,ఉల్లాసాలు ఉండటంలేదు మరియు యోగం చేస్తున్నా కూడా స్వయంతో సంతుష్టంగా ఉండటంలేదు, అలసిపోతున్నారు. సదా ఆలోచించే మూడ్‌లోనే ఉంటూ ఆలోచిస్తూనే ఉంటున్నారు. సంతోషం ఎందుకు రావటంలేదు దీనికి కూడా కారణం ఉంది. నేను ఆత్మను, బిందువుని, జ్యోతిస్వరూపాన్ని , బాబా కూడా అంతే కేవలం ఇదే ఆలోచిస్తున్నారు. కానీ ఎటువంటి ఆత్మను? నా ఆత్మ యొక్క విశేషత ఏమిటి? నేను కోటానుకోట్ల భాగ్యవాన్ ఆత్మను, నేను ఆదిరచన ఆత్మను, నేను బాబా యొక్క హృదయసింహాసనాధికారి ఆత్మను, అనే ఈ విశేషతలు సంతోషాన్ని ఇస్తాయి. ఇవి ఆలోచించటంలేదు. కేవలం బిందువుని, జ్యోతిని, శాంతి స్వరూపాన్ని ఇలా ఆలోచిస్తూ

Created by Universal Document Converter

ఉంటే శూన్యంలోకి వెళ్ళిపోతున్నారు.అందువలనే తల బరువు అయిపోతుంది. అదేవిధంగా స్వయం పట్ల మరియు ఇతరాత్మల పట్ల పరివర్తన యొక్క ధృఢసంకల్పం ద్వారా లేదా స్వయం పట్ల, ఇతరాత్మల పట్ల శుభ, శ్రేష్ఠసంకల్పం చేయటం ద్వారా లేదా విశేషత యొక్క స్వరూపం సదా ప్రత్యక్షరూపంలో ఉంచుకుంటే పరివర్తన అయిపోతారు.

వీరు ఇంతే, వీరు ఇలానే ఉంటారు, వీరు ఇలానే చేస్తారు ఇలాంటి సంకల్పాలు వస్తున్నాయి కానీ వీటికి బదులు ఈ విశేషత ద్వారా వీరు ఇటువంటి విశేషమైనవారు అని ఆలోచించండి. ఎలా అయితే బలహీనత గురించి ఇలా, అలా అంటున్నారు కదా అలాగే శ్రేష్ఠత మరియు విశేషత గురంచి కూడా ఇలా, అలా అనండి.ఇలా విశేషతను ఎదురుగా తెచ్చుకోండి. స్మృతిని, స్వరూపాన్ని, వృత్తిని, దృష్టిని పరివర్తనలోకి తీసుకురండి. ఈ రూపంతో స్వయాన్ని కూడా చూసుకోండి మరియు ఇతరులను కూడా చూడండి. దీనినే స్థానాన్ని ఖాళీగా ఉంచకుండా నింపటం అని అంటారు. ఈ విధితో కాల్చే హోలీ జరుపుకోండి. స్వయం పట్ల అయినా లేదా ఇతరుల పట్ల అయినా చూసారా, నేను చెప్పాను కదా వీరు మారేవారు కాదు అని ఇలా ఎప్పుడు ఆలోచించకండి. కానీ ఆ సమయంలో మిమ్మల్ని మీరు అడగండి, నేను ఏమి మారాను? అని. స్వ పరివర్తనయే ఇతరుల పరివర్తన కూడా తీసుకువస్తుంది. ప్రతి ఒక్కరు మొదట నేను మారి ఉదాహరణగా అవ్వాలి అని ఆలోచించండి. దీనినే కాల్చే హోలీ అంటారు. కాల్చకుండా హోలీ జరుపుకోరు.. మొదట కాల్చాల్సి ఉంటుంది. ఎందుకంటే ఎప్పుడైతే కాల్చేసారో అప్పుడు స్వచ్ఛంగా అయిపోయారు శ్రేష్ఠ పవిత్రంగా అయిపోయారు. కనుక అటువంటి ఆత్మకు స్వతహాగానే బాబా సాంగత్యమనే రంగు సదా అంటుకునే ఉంటుంది. సదా అటువంటి ఆత్మ బాబాతో మరియు సర్వాత్మలతో మంగళ కలయిక అంటే కళ్యాణకారి శ్రేష్ఠ, శుభ కలయిక జరుపకుంటూనే ఉంటుంది. అర్ధమైందా!

ఈవిధమైన హోలీ జరుపుకున్నారు కదా! ఎక్కడ ఉత్సాహ,ఉల్లాసాల ఉంటాయో అక్కడ ప్రతి ఘడియ ఉత్సవమే. సంతోషంతో బాగా జరుపుకోండి,ఆడుకోండి, తినండి, మజా చేసుకోండి కానీ సదా పవిత్రంగా అయ్యి కలయిక జరుపుకుంటూ ఉండండి.

సదా ప్రతి సెకను బాబా ద్వారా వరదానాల యొక్క శుభాకాంక్షలు తీసుకునేవారికి, సదా ప్రతి బ్రాహ్మణాత్మ ద్వారా శుభభావన యొక్క శుభాకాంక్షలు తీసుకునేవారికి, సదా అతి శ్రేష్ఠపావనాత్మలకు, సదా సాంగత్యమనే రంగులో రంగరించబడి ఉన్న ఆత్మలకు సదా బాబాతో కలయిక జరుపుకునే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# భాగ్యవంతులైన పిల్లల యొక్క శ్రేష్ఠ భాగ్యం యొక్క జాబితా.....7-3-88

అమృతవేళ భగవంతుడైన తండ్రితో మిలనం జరుపుకునేవారు, పరమ శిక్షకుడు, జ్ఞాన సాగరుడు అయిన బాబా ద్వారా చదువు చదువుకునేవారు, కర్మ చేస్తూ కూడా చేసి చేయించే బాబా స్మృతిలో ఉండేవారు, భగవంతుడు తినిపిస్తున్నారు అనే స్మృతిలో బ్రహ్మాభోజనం తినేవారు, బాబా స్మృతి అనే ఒడిలో నిద్రించే శ్రేష్ఠ భాగ్యవాన్ పిల్లల యొక్క శ్రేష్ఠ భాగ్యాన్ని స్మృతి ఇప్పిస్తూ భాగ్యవిధాత బాప్‌దాదా అన్నారు :-

ఈరోజు భాగ్యవిధాత బాప్‌దాదా తన యొక్క భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ యొక్క భాగ్యం ప్రపంచంలోని సాధారణ ఆత్మల కంటే శ్రేష్టం ఎందుకంటే ప్రతి ఒక్క బ్రాహ్మణ ఆత్మ కోట్లలో కొందరిలో ఒకరు. ఎక్కడ 550 కోట్ల ఆత్మలు మరియు మీ బ్రాహ్మణ చిన్న ప్రపంచం ఎక్కడ! ఆ లెక్కతో చూస్తే ఎంత తక్కువ మంది.అందువలన అజ్ఞాని, అమాయక ఆత్మలతో పోలిస్తే బ్రాహ్మణులైన మీరందరు శ్రేష్ఠ భాగ్యవంతులు. బాప్‌దాదా చూస్తున్నారు - ప్రతి ఒక్క బ్రాహ్మణ ఆత్మ యొక్క మస్తకంలో భాగ్యరేఖ చాలా స్పష్టంగా తిలకం వలె మెరుస్తూ కనిపిస్తుంది. హద్దులోని జ్యోతిష్యులు చేతి రేఖలను చూస్తారు కానీ ఈ దివ్య ఈశ్వరీయ భాగ్యరేఖ ప్రతి ఒక్కరికి మస్తకంలో కనిపిస్తుంది. ఎంత శ్రేష్ఠ భాగ్యమో అంతగా భాగ్యవంతులైన పిల్లల యొక్క మస్తకం సదా అలౌకిక ప్రకాశంతో మెరుస్తూ ఉంటుంది. భాగ్యవంతులైన పిల్లలలో ఏమి గుర్తులు కనిపిస్తాయి? వారి ముఖంలో సదా ఈశ్వరీయ ఆత్మిక చిరునవ్వు అనుభవం అవుతుంది. భాగ్యవంతుల నయనాలు అనగా దృష్టి ఎవరికైనా కానీ సదా సంతోషం యొక్క అలను ఉత్పన్నం చేయడానికి నిమిత్తమవుతుంది. ఎవరికి ఆ దృష్టి లభిస్తుందో వారికి ఆత్మీయత యొక్క ఆత్మిక తండ్రి యొక్క పరమాత్మ స్మృతి యొక్క అనుభవం అవుతుంది. భాగ్యవాన్ ఆత్మ దగ్గరకు రాగానే ప్రతి ఒక్క ఆత్మకు తేలికతనం అనుభవం అవుతుంది. బ్రాహ్మణాత్మలలో కూడా అంతిమం వరకు నెంబరువారీగానే ఉంటారు అదేవిధంగా ఈ గుర్తులు కూడా నెంబరువారీగా భాగ్యవంతులైన పిల్లలందరికీ ఉంటాయి. ముమ్ముందు ఇంకా కూడా ప్రత్యక్షం అవుతాయి.

ఇప్పుడు కొద్ది సమయం ముందుకి వెళ్ళనివ్వండి, కొద్ది సమయంలో ఇప్పుడు అతి మరియు అంతిమం రెండూ అనుభవం అవుతాయి. నలువైపుల ఉన్న అజ్ఞాని ఆత్మలు హద్దులోని వైరాగ్యవృత్తిలోకి వస్తారు మరియు భాగ్యవంత ఆత్మలైన మీరు బేహద్ వైరాగ్య వృత్తి యొక్క అనుభవంలో ఉంటారు. ఇప్పుడు కొన్ని కొన్ని అటువంటి సంఘటనలు జరుగుతున్నా కానీ అటువంటివి జరుగుతూనే ఉంటాయిలే అనే సోమరితనం యొక్క నిద్రలో ఉన్నారు. కానీ ఎప్పుడైతే అతి మరియు అంతిమం యొక్క దృశ్యాలు ఎదురుగా వస్తాయో అప్పుడు స్వతహాగానే వైరాగ్యవృత్తి ఉత్పన్నం అవుతుంది మరియు అతి భయం కారణంగా అందరి యొక్క ధ్యాస స్వతహాగానే ఒకే బాబా వైపుకి వెళ్తుంది. ఆ సమయంలో సర్వాత్మల మనస్సు నుండి అందరి రచయిత, అందరి తండ్రి ఒక్కరే అనే మాట వస్తుంది మరియు బుద్ధి అనేక వైపుల నుండి తొలగి ఒకేవైపుకి స్వతహాగానే వెళ్తుంది. అటువంటి సమయంలో భాగ్యవంత ఆత్మలైన మీ యొక్క బేహద్ వైరాగ్యవృత్తి యొక్క స్థితి స్వతహాగా మరియు నిరంతరం ఉంటుంది. ప్రతి ఒక్కరి మస్తకం ద్వారా భాగ్యరేఖలు స్పష్టంగా

Created by Universal Document Converter

కనిపిస్తాయి. ఇప్పుడు కూడా శ్రేష్ట భాగ్యవంత ఆత్మల బుద్ధిలో సదా ఏమి ఉంటుంది? భగవంతుడు మరియు భాగ్యం.

అమృతవేళ నుండి మీ భాగ్యం యొక్క జాబితాను తీయండి, భాగ్యవంతులైన పిల్లలను అమృతవేళ బాబా స్వయంగా మేల్కొల్పుతారు మరియు ఆహ్వానిస్తారు కూడా. నిద్రపోదాం అనుకున్నా కానీ ఎవరో నిద్రపోనివ్వకుండా చేస్తున్నట్లు, ఎవరో మేల్కొల్పుతున్నట్లు, పిలుస్తున్నట్లు అతి స్నేహి పిల్లలు కొందరికి అనుభవం కూడా అవుతుంది. ఇలా అనుభవం అవుతుంది కదా! అమృతవేళ నుండి మీ భాగ్యం చూడండి! భక్తిలో దేవతలను భగవంతునిగా భావించి భక్తులు గంటలు కొట్టి మేల్కొల్పుతారు. కానీ మిమ్మల్ని భగవంతుడు మేల్కొల్పుతున్నారంటే ఎంత భాగ్యం! అమృతవేళ నుండి మొదలుకుని బాబా తన పిల్లల యొక్క సేవాధారియై సేవ చేస్తున్నారు మరియు ఆహ్వానిస్తున్నారు – రండి! బాబా సమాన స్థితిని అనుభవం చేస్కోండి, నాతో పాటు కూర్చోండి అని. బాబా ఎక్కడ కూర్చుంటారు? ఉన్నత స్థానంలో ఉన్నత స్థితిలో ఉంటారు. బాబాతో పాటు కూర్చున్నప్పుడు స్థితి ఏవిధంగా ఉటుంది? ఎందుకు శ్రమిస్తున్నారు? బాబాతో పాటు కూర్చోండి అప్పుడు సాంగత్యం యొక్క రంగు స్వతహాగానే అంటుతుంది. స్థానాన్ని అనుసరించి స్థితి స్వతహాగానే ఉంటుంది. మధువనానికి వచ్చినప్పుడు స్థితి ఏవిధంగా ఉంటుంది? యోగం జోడించవలసి వస్తుందా లేక యోగం జోడించబడే ఉంటుందా? అందుకే అందరూ ఇక్కడే ఉండిపోవాలని కోరుకుంటారు కదా! ఇప్పుడు మిమ్మల్ని అందరినీ మరో 15 రోజుల పాటు ఉండిపోమని అంటే సంతోషంతో నాట్యం చేస్తారు కదా! అంటే స్థానం యొక్క ప్రభావం స్థితిపై పడుతుంది. అదేవిధంగా అమృతవేళ పరంధామానికి లేదా సూక్ష్మవతనానికి వెళ్ళండి, బాబాతో పాటు కూర్చోండి. అమృతవేళ శక్తిశాలిగా ఉంటే రోజంతా సహాయం స్వతహాగానే లభిస్తుంది. ఓహో నా భాగ్యం! దినచర్య భగవంతునితో ప్రారంభమయ్యింది! అని మీ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకోండి.

ఇంకా ఏమి భాగ్యమో చూడండి! స్వయంగా బాబా శిక్షకునిగా అయ్యి మిమ్మల్ని చదివించడానికి ఎంత దూరదేశం నుండి వస్తున్నారు! ప్రజలు భగవంతుని దగ్గరకు వెళ్ళడానికి ప్రయత్నిస్తారు కానీ బాబాయే స్వయంగా శిక్షకునిగా అయ్యి చదివించడానికి మీ వద్దకు వస్తున్నారు. మరి ఎంత భాగ్యం! ఎంత సమయం నుండి సేవాపాత్రలను అభినయిస్తున్నారు. ఎప్పుడైనా సోమరి అవుతారా? ఈరోజు తలనొప్పిగా ఉంది. రాత్రి సరిగ్గా నిద్రపట్టలేదు ..... ఇలా ఏ సాకు అయినా చెప్తారా? ఈవిధంగా బాబా ఎలా అయితే అలసిపోని సేవాధారి అయ్యి సేవ చేస్తున్నారో అదేవిధంగా బాబా సమానంగా పిల్లలు కూడా అలసిపోని సేవాధారి అవ్వాలి. మీ దినచర్యను చూడండి ఎంత భాగ్యమో! సదా స్నేహి, గారాభ పిల్లలకు సదా బాబా చెప్తారు – ఏ సేవ చేస్తున్నా, లౌకికం అయినా, అలౌకికం అయినా, కుటుంబంలో ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా ఏ కర్మ అయినా చేయండి, ఏ విధి అయినా నిర్వర్తించండి కానీ సదా చేసిచేయించే బాబా చేయిస్తున్నారు, నేను కేవలం నిమిత్తంగా అయ్యి సేవ చేయడానికి నిమిత్తమయ్యాను, చేయించేవారు చేయిస్తున్నారు అని అనుభవం చేస్కోండి. ఒంటరిగా లేను, చేయించే రూపంలో కర్మ చేసే సమయంలో కూడా బాబా తోడుగా ఉన్నారు. మీరు అయితే కేవలం నిమిత్తులు, భగవంతుడు విశేషంగా చేయించేవారు. అసలు ఒంటరిగా ఎందుకు చేస్తున్నారు? నేను ఒంటరిగా చేస్తున్నాను అనే భావం ఉంటే ఈ నేను అనే భావం మాయకి ద్వారం. ఆ తర్వాత మరలా మాయ వచ్చేసింది అని అంటున్నారు. ద్వారం

Created by Universal Document Converter

తెరిచి అంత మర్యాద చేస్తున్నప్పుడు ఎదురుచూస్తున్న మాయ  ఎందుకు రాదు? ప్రతి కర్మలో చేయించే  బాబా చేయిస్తున్నారు అనే భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుంటే ఏ భారం ఉండదు. చేయించేవారికి తోడుగా ఉన్నవారికి ఏ భారం ఉండదు. యజమానిగా అయిపోతే భారం వచ్చేస్తుంది. నేను బాబా బిడ్డను మరియు యజమాని బాబా, యజమాని తన బిడ్డతో చేయిస్తున్నారు అని అనుకోవాలి  పెద్దవారిగా అయిపోతే పెద్ద దు:ఖం వచ్చేస్తుంది. బిడ్డగా అయ్యి యజమాని అజ్ఞానుసారం చేయండి. ఈ భాగ్యం ఎంత గొప్పది! ప్రతి కార్యంలో  బాబా భాధ్యునిగా అయ్యి తేలికగా చేసి ఎగిరింప చేస్తున్నారు. కానీ జరిగేది ఏమిటంటే ఏదైనా సమస్య వచ్చినప్పుడు అంటున్నారు బాబా ఇది నువ్వే చూస్కో అని, ఆ సమస్య సమాప్తి అయిపోయినప్పుడు మరలా దానిలోనే లీనం అయిపోతున్నారు. కానీ అసలు సమస్య వచ్చే విధంగా చేసుకోవటం దేనికి? చేయించే బాబా అజ్ఞానుసారం ప్రతి కర్మ చేసుకుంటూ వెళ్ళండి; అప్పుడు కర్మ శ్రేష్టంగా ఉంటుంది మరియు శ్రేష్ట కర్మకి ఫలంగా సదా సంతోషం, తేలికతనం, ఫరిస్తాస్థితిని అనుభవం చేసుకుంటారే కానీ కర్మ బంధనలో బంధించబడరు. చేయించేవారు బాబా అని బాబాతో సంబంధం జోడించబడి ఉంది కనుక నిమిత్తభావంలో ఎప్పుడు నేను అనేది రాదు. అప్పుడు నిర్మాణంగా అయ్యి నిర్మాణ కార్యాన్ని చేస్తారు.ఇలా మీకు ఎంత భాగ్యమో!

ఇంకా మీకు బ్రహ్మాభోజనం తినిపించేది ఎవరు? పేరే బ్రహ్మాభోజనం. బ్రహ్మాభోజనం కాదు, బ్రహ్మాభోజనం. బ్రహ్మ యజ్ఞానికి సదా రక్షకుడు. ప్రతి ఒక్క బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులకు బ్రహ్మాబాబా ద్వారా బ్రహ్మాభోజనం లభించవలసిందే. మామూలుగా కూడా ప్రజలు మాకు భగవంతుడు భోజనం పెడుతున్నారు అని అంటారు కానీ భగవంతుడు ఎవరు అనేది వారికి తెలియదు కానీ అలా అంటారు. బ్రాహ్మణ పిల్లలకు బాబా తినిపిస్తున్నారు. లౌకిక సంపాదన చేసుకుంటూ ధనాన్ని ప్రోగు చేసుకుంటున్నా, దాని ద్వారానే భోజనం చేస్తున్నా కానీ మీ సంపాదనను మొదట బాబా భండారాలో వేస్తారు. అప్పుడు మీ భండారా భోళానాధుని భండారా అయిపోతుంది. ఎప్పుడు కూడా ఈ విధిని మర్చిపోకూడదు. లేకపోతే మేము సంపాదించుకుని మేము తింటున్నాము అని అనుకుంటారు. మీరు నిమిత్తులు, నిమిత్తులకు తనదంటూ ఏమీ ఉండదు.కనుక మేము మా సంపాదనతో తింటున్నాము అనే సంకల్పం కూడా రాకూడదు. నిమిత్తులు అంటే అన్నీ బాబాకి అర్పించేసారు. అప్పుడు అది నీది అయిపోయింది. నాది అనేది ఏదీ లేదు. నిమిత్తులు అనగా నీది అనేవారు గృహస్థీలు అనగా నాది అనేవారు. మరి మీరు ఎవరు? గృహస్థీలు అయితే కాదు కదా! భగవంతుడు తినిపిస్తున్నారు, బ్రహ్మాభోజనం లభిస్తుంది -  ఈ నషా బ్రాహ్మణాత్మలకు స్వతహాగానే ఉంటుంది. మరియు బాబా యొక్క గ్యారంటీ ఏమిటంటే 21 జన్మలు బ్రాహ్మణాత్మలు ఎప్పుడూ ఆకలితో ఉండరు. ఈ జన్మలో కూడా పప్పు, రొట్టె ప్రేమతో తింటారు. శ్రమతో కాదు. అందువలన సదా అమృతవేళ నుండి ఏమేమి భాగ్యం లభించింది అనే స్మృతిలో ఉండండి. మీ దినచర్య గురించి ఆలోచించండి.

జోల పాడుతూ మిమ్మల్ని నిద్రింపచేసేది కూడా బాబాయే. బాబా ఒడిలో నిద్రపోండి అప్పుడు అలసట, అనారోగ్యం అన్నీ మర్చిపోతారు మరియు విశ్రాంతిగా ఉంటారు. రండి బాబా (ఆ రామ్) అని ఆహ్వానించండి అప్పుడు విశ్రాంతి స్వతహాగానే వస్తుంది. ఒంటరిగా నిద్రపోతే ఏవేవో సంకల్పాలు వస్తాయి. బాబాతో పాటు స్మృతి అనే ఒడిలో నిద్రపోండి. మధురమైన పిల్లలూ!

Created by Universal Document Converter

ప్రియమైన పిల్లలూ! అనే జోలపాట వింటూ నిద్రపోండి. అప్పుడు చూడండి, ఎంత అలౌకిక అనుభవం అవుతుందో! ఇలా అమృతవేళ నుండి రాత్రి వరకు భగవంతుడు చేయిస్తున్నారు, నడిపించేవారు నడిపిస్తున్నారు, చేయించేవారు చేయిస్తున్నారు - సదా ఇదే భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకోండి. ప్రత్యక్షం చేయండి. హద్దులోని మత్తు కూడా త్రాగనంత వరకు ఎక్కదు, కేవలం సీసాలో ఉంచుకుంటే వచ్చేస్తుందా? అదేవిధంగా ఇవన్నీ బుద్ధిలో ఉన్నాయి కానీ వాటిని ఉపయోగించండి. త్రాగటం లేదా ప్రత్యక్షం చేయటం అంటే స్మృతిలోకి తీసుకురావటమే. దీనినే స్మృతిస్వరూపంగా అవ్వండి అని అంటారు. ఎంత భాగ్యవంతులు! రోజూ మీ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుని సమర్ధంగా అవ్వండి మరియు ఎగురుతూ వెళ్ళండి. ఏమి చేయాలో అర్ధమైందా? డబల్‌విదేశీయులు (మధ్యపానం) హద్దులోని నషా యొక్క అనుభవీలు. ఇప్పుడు ఈ బేహద్ నషాను స్మృతిలో ఉంచుకోండి. అప్పుడు సదా భాగ్యం యొక్క రేఖ మస్తకంపై సదా మెరుస్తూ స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు కొందరికి గుప్తంగా కనిపిస్తుంది, కొందరిది ప్రత్యక్షంగా కనిపిస్తుంది. కానీ సదా భాగ్యం యొక్క స్మృతిలో ఉంటే రేఖ మస్తకంపై మెరుస్తూ కనిపిస్తుంది మరియు ఇతరులకు కూడా అనుభవం చేయిస్తూ ఉంటారు. మంచిది.

సదా భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతిస్వరూప సమర్ధ ఆత్మలకు, సదా ప్రతి కర్మలో చేసేవారిగా అయ్యి కర్మ చేసే శ్రేష్టాత్మలకు, సదా అమృతవేళ బాబాతో పాటు ఉన్నతస్థానం మరియు ఉన్నతస్థితిలో స్థితులయ్యే భాగ్యవంత పిల్లలకు, సదా స్వయం యొక్క మస్తకం ద్వారా శ్రేష్టభాగ్యరేఖను ఇతరులకు అనుభవం చేయించే విశేష బ్రాహ్మణులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మూడు రకాలైన స్నేహం మరియు మనస్పూర్వక స్నేహి పిల్లల యొక్క విశేషతలు ...... 12-3-88

సర్వ సంబంధాల యొక్క అనుభవం చేయించే దివ్యబుద్ధి, బేహద్ బుద్ధి యొక్క దాత బాప్‌దాదా తన యొక్క మనస్పూర్వక స్నేహి పిల్లలతో అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క స్నేహి, సహయోగి మరియు శక్తిశాలి - ఈ మూడు విశేషతలతో సంపన్న పిల్లలను చూస్తున్నారు. ఈ మూడు విశేషతలు ఎవరిలో అయితే సమానంగా ఉంటాయో వారే విశేషాత్మలలో నెంబరువన్ ఆత్మ స్నేహిగా ఉండాలి మరియు సదా ప్రతి కార్యంలో సహయోగిగా కూడా ఉండాలి మరియు వెనువెంట శక్తిశాలిగా కూడా ఉండాలి. అందరూ స్నేహులే కానీ స్నేహంలో 1. మనస్పూర్వక స్నేహం. 2. సమయ ప్రమాణంగా అవసరార్ధం స్నేహం మరియు 3. కష్ట సమయంలో స్నేహం. ఎవరైతే మనస్పూర్వక స్నేహిగా ఉంటారో వారి విశేషత ఏమిటంటే సర్వ సంబంధాలను మరియు సర్వ ప్రాప్తులను సదా సహజంగా, స్వతహాగా అనుభవం చేసుకుంటారు. ఒక్క సంబంధం యొక్క అనుభూతిలో కూడా లోటు ఉండదు. ఎటువంటి సమయమో అటువంటి సంబంధం యొక్క స్నేహాన్ని రకరకాలుగా అనుభవం చేసుకుంటారు. సమయం

Created by Universal Document Converter

గురించి తెలుసుకుంటారు మరియు సమయానుసారంగా జోడించవలసిన సంబంధం కూడా తెలిసినవారిగా ఉంటారు.

బాబా శిక్షకుని రూపంలో శ్రేష్ఠ చదువుని చదివిస్తున్న సమయంలో శిక్షకుని సంబంధం యొక్క అనుభవం చేసుకోకుండా సఖుని రూపం యొక్క అనుభూతిలో కలుసుకుంటూనో లేదా ఆత్మిక సంభాషణ చేయటంలో నిమగ్నం అయిపోతే చదువుపై ధ్యాస ఉండదు కదా! చదువు సమయంలో నేను ధ్వనికి అతీతమైన స్థితిని అనుభవం చేసుకుంటున్నారు అని ఎవరైనా అంటే అది సరైనదా? ఎందుకంటే బాబా శిక్షకుని రూపంలో చదువు ద్వారా శ్రేష్ఠ పదవిని ప్రాప్తింప చేయడానికి వస్తే ఆ సమయంలో టీచర్ ఎదురుగా ఈశ్వరీయ విధ్యార్థిగా ఉండటమే యదార్థం. సమయానుసారంగా సంబంధాన్ని గ్రహించటం మరియు ఆ సంబంధం అనుసారంగా స్నేహం యొక్క ప్రాప్తిని అనుభవం చేసుకోవటం అని దీనినే అంటారు. ఎలా కావాలంటే అలా, ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో అటువంటి స్వరూపాన్ని లేదా స్థితిని అనుభవం చేసుకునే వ్యాయామాన్ని బుద్ధి ద్వారా చేయండి.

శారీరకంగా బరువుగా ఉన్నవారు తమ శరీరాన్ని ఎలా కావాలంటే అలా సహజంగా మలుచుకోలేరు కదా! అదేవిధంగా బుద్ధి భారంగా ఉంటే అంటే ఏదొక రకమైన వ్యర్థ బరువు లేదా వ్యర్థ చెత్త బుద్ధి నిండి ఉంటే లేదా ఏదైనా అశుద్ధత ఉంటే అటువంటి బుద్ధి గల వారు ఏ సమయంలో ఎలా కావాలంటే అలా తమ బుద్ధిని మలుచుకోలేరు. అందువలన చాలా స్వచ్ఛమైన, లోతైన అనగా అతి సూక్ష్మమైన బుద్ధి, దివ్యబుద్ధి, బేహద్ బుద్ధి, విశాల బుద్ధి కావాలి. ఇటువంటి బుద్ధి గల వారే సర్వ సంబంధాల యొక్క అనుభవం ఏ సమయంలో ఏ సంబంధం యొక్క అనుభవం కావాలంటే ఆవిధమైన స్వరూపాన్ని అనుభవం చేసుకోగలరు. అందరూ స్నేహిలే కానీ సమయానుసారం సర్వ సంబంధాల స్నేహాన్ని అనుభవం చేసుకునేవారు సదా ఇదే అనుభవంలో నిమగ్నం అయ్యి ఉంటారు. ప్రతి సంబంధం యొక్క భిన్న భిన్న ప్రాప్తులలో ఎంతగా లవలీనం లేదా నిమగ్నమై ఉంటారంటే ఏ రకమైన విఘ్నం వారిని తనవైపుకి వంచుకోలేదు. అందువలన వారు స్వతహాగానే సహజ యోగి స్థితిని అనుభవం చేసుకుంటారు. ఇటువంటి వారినే మొదటి నెంబర్‌క యదార్థ స్నేహి ఆత్మ అని అంటారు. ఈ స్నేహం కారణంగా ఇటువంటి ఆత్మకి సమయానుసారం బాబా ద్వారా ప్రతి కార్యంలో స్వతహాగానే సహయోగం ప్రాప్తిస్తూ ఉంటుంది. దీని కారణంగా స్నేహం అఖండితంగా, అచంచలంగా, స్థిరంగా, అవినాశిగా అనుభవం అవుతుంది. అర్థమైందా? నెంబర్‌వన్ స్నేహి యొక్క విశేషత ఇది. రెండవ లేదా మూడవవారి గురించి వర్ణించవలసిన అవసరం లేదు ఎందుకంటే అవన్నీ మీకు బాగా తెలుసు. బాప్‌దాదా ఇటువంటి స్నేహి పిల్లలను చూస్తున్నారు. ఆది నుండి ఇప్పటి వరకు స్నేహం ఏకీరసంగా ఉందా లేక సమయానుసారం, సమస్యానుసారం, బ్రాహ్మణాత్మల యొక్క సంపర్కానుసారం మారుతూ ఉందా? దీని ద్వారా కూడా తేడా వస్తుంది కదా?

ఈరోజు స్నేహం గురించి చెప్పాను తర్వాత సహయోగం మరియు శక్తిశాలి మూడు విశేషతలు గల ఆత్మ యొక్క గొప్పతనం చెప్తాను. మూడూ అవసరం. మీరందరు ఇటువంటి స్నేహి ఆత్మలే కదా? అభ్యాసం ఉంది కదా? ఎప్పుడు, ఎక్కడ బుద్ధిని స్థితిని చేయాలనుకుంటే ఆవిధంగా చేయగలుగుతున్నారు కదా? నియంత్రణా శక్తి ఉంది కదా? పరిపాలనా శక్తి ఎప్పుడు

Created by Universal Document Converter

వస్తుంది అంటే ముందు నియంత్రణాశక్తి ఉన్నప్పుడు. ఎవరైతే స్వయాన్నే నియంత్రించుకోలేరో వారు రాజ్యాన్ని ఏమి నియంత్రిస్తారు? అందువలన స్వయాన్ని నియంత్రణతో నడిపించుకునే అభ్యాసం ఇప్పటి నుండి కావాలి, అప్పుడే రాజ్యాధికారిగా అవుతారు. అర్థమైందా? ఈరోజు కలుసుకునేవారి కోటాను పూర్తి చేయాలి. చూడండి! సంగమయుగంలో సంఖ్యను ఎంతగా బంధించాలి అనుకున్నా కానీ బంధించగలుగుతున్నారా? చెప్పిన సంఖ్యకంటే ఎక్కువమందే వస్తున్నారు కదా! అందువలన సమయాన్ని, సంఖ్యను మరియు ఆధారంగా తీసుకున్న శరీరాన్ని చూసి ఆ విధితో నడవాల్సి ఉంటుంది. వతనంలో అయితే ఇవన్నీ చూడనవసరం లేదు ఎందుకంటే సూక్ష్మ శరీరం యొక్క వేగం స్థూల శరీరం యొక్క వేగం కంటే ఎక్కువ. ఒకవైపు సాకార శరీరధారి, రెండవవైపు ఫరిస్తా స్వరూపం రెండింటి కదలికలో ఎంత తేడా ఉంటుంది! ఫరిస్తా ఎంత సమయంలో చేరుకోగలదు మరియు సాకార శరీరధారి ఎంత సమయంలో చేరుకోగలరు? చాలా తేడా ఉంటుంది. బ్రహ్మాబాబా కూడా సూక్ష్మ శరీరధారియై ఎంత తీవ్రవేగంతో నలువైపుల సేవ చేస్తున్నారు! అదే బ్రహ్మా సాకార శరీరధారిగా ఉన్నప్పుడు ఎంత వేగం మరియు సూక్ష్మ శరీరధారి అయిన తర్వాత ఎంత తీవ్రవేగంతో ముందుకి వెళ్తున్నారు మరియు తీసుకువెళ్తున్నారు, దీనిని అనుభవం చేసుకుంటున్నారు కదా!

సూక్ష్మ శరీరం యొక్క వేగం ఈ ప్రపంచంలోని తీవ్ర వేగవంత సాధనాల యొక్క వేగం కంటే ఎక్కువ. అదే సమయంలో ఒక్క సెకనులో అనేకులకు అనుభవం చేయించగలదు. అందువలనే అందరూ అంటారు - నేను ఈ సమయంలో బాబాని చూశాను, బాబాని కలుసుకున్నాను. నేను ఆత్మిక సంభాషణ చేశాను, నేను కలుసుకున్నాను, నాకు సహాయం లభించింది అని ప్రతి ఒక్కరు చెప్తారు. అంటే ఫరిస్తా జీవితం అంటే బంధన్ముక్త జీవితం. సేవ యొక్క బంధన అయితే ఉంటుంది కానీ వేగం ఎంత తీవ్రం అంటే ఎంత చేసినా కానీ అంతా చేస్తూ కూడా తీరికగా ఉంటారు. ఎంత ప్రియమో అంత అతీతం. అందరి ద్వారా చేయిస్తారు, అలా చేయిస్తూ కూడా అశరీరి, ఫరిస్తా అయిన కారణంగా సదా స్వతంత్ర స్థితి అనుభవం ఉంటుంది - ఫరిస్తా స్థితిలో ఏ కర్మ చేసినా కానీ బందన్ముక్తంగా అనగా తేలికతనం అనుభవం చేసుకుంటారు కదా! స్థితియే ఈ విధంగా ఉంటూ నిజంగా ఫరిస్తా, లోకం మరియు శరీరం కూడా అదే అయినప్పుడు అనుభవం ఎలా ఉంటుందో తెలుసుకోగలరు కదా! మంచిది.

**నలువైపుల ఉన్న మనస్పూర్వక స్నేహి పిల్లలకు, సదా దివ్య, విశాల, బేహద్ బుద్ధి గల వారికి, సదా బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తా స్థితిని అనుభవం చేసుకుని తీవ్రవేగంతో సేవలో, స్వ ఉన్నతిలో సఫతలను పొందేవారికి, సదా సహయోగియై బాబా సహయోగం యొక్క అధికారాన్ని అనుభవం చేసుకునేవారికి, ఇటువంటి విశేషాత్మలకు, సమానంగా అయ్యే మహానాత్మలకు బాప్‌దాదాయొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# క్రొత్త ప్రపంచం యొక్క చిత్రానికి ఆధారం - వర్తమాన శ్రేష్ఠబ్రాహ్మణజీవితం.......15-3-88

తన హర్షితమూర్తి ద్వారా సర్వులకి నవ్వటం నేర్పించే వారు, తన శ్రేష్ఠఅదృష్టం యొక్క చిత్రం ద్వారా క్రొత్తప్రపంచం యొక్క చిత్రాన్ని తయారుచేసే తెలివైన చిత్రకారులైన పిల్లలతో విశ్వానికి అధారమూర్తి అయిన బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశ్వరచయిత, విశ్వం యొక్క శ్రేష్ఠఅదృష్టాన్ని తయారుచేసే బాప్‌దాదా తన యొక్క శ్రేష్ఠ అదృష్టం యొక్క చిత్ర స్వరూప పిల్లలను చూస్తున్నారు.బ్రాహ్మణాత్మలైన మీరందరు విశ్వం యొక్క శ్రేష్ఠ అదృష్టాన్ని తయారుచేసే చిత్రాలు. బ్రాహ్మణజీవితం యొక్క చిత్రం ద్వారా భవిష్య శ్రేష్ఠ అదృష్టం స్పష్టంగా కనిపిస్తుంది. బ్రాహ్మణజీవితం యొక్క ప్రతి శ్రేష్ఠకర్మ భవిష్య శ్రేష్ఠ ఫలాన్ని అనుభవం చేయిస్తుంది. బ్రాహ్మణజీవితం యొక్క శ్రేష్ఠసంకల్పం భవిష్య యొక్క శ్రేష్ఠ సంస్కారాన్ని స్పష్టం చేస్తుంది. వర్తమాన బ్రాహ్మణజీవితం యొక్క చిత్రం - భవిష్య అదృష్టవంతమైన ప్రపంచానిది. బాప్‌దాదా ఈవిధమైన భవిష్యత్తు యొక్క చిత్రాలైన పిల్లలను చూసి హర్షిస్తున్నారు. చిత్రాలు కూడా మీరే మరియు భవిష్య అదృష్టం యొక్క ఆధామూర్తులు కూడా మీరే. మీరు శ్రేష్ఠంగా అయినప్పుడే ప్రపంచం కూడా శ్రేష్ఠంగా అవుతుంది. మీరు ఎగిరేకళ యొక్క స్థితిలో ఉన్నప్పుడు విశ్వం కూడా ఎగిరేకళలో ఉంటుంది.బ్రాహ్మణాత్మలైన మీరు సమయానుసారం ఎలాంటి స్థితిని దాటుతూ ఉంటారో అలా విశ్వం యొక్క స్థితులు కూడా పరివర్తన అవుతూ ఉంటాయి. మీరు సత్వప్రధానస్థితిలో ఉన్నప్పుడు విశ్వం కూడా సత్వప్రధానస్థితిలో, స్వర్ణిమయుగంగా ఉండేది. మీరు మారితే ప్రపంచం కూడా మారుతుంది. మీరు ఇంత ఆధారమూర్తులు.

వర్తమాన సమయంలో బాబాతో పాటు ఎంతో శ్రేష్ఠపాత్రను అభినయిస్తున్నారు! మొత్తం కల్పంలో అన్నింటికంటే ఉన్నతోన్నతమైన విశేషపాత్ర ఈ సమయంలో అభినయిస్తున్నారు. బాబాతో పాటు సహయోగి అయ్యి విశ్వం యొక్క ప్రతి ఆత్మ యొక్క అనేక జన్మల ఆశలను పూర్తి చేస్తున్నారు. బాబా ద్వారా ప్రతి ఆత్మకి ముక్తి లేదా జీవన్ముక్తి యొక్క అధికారం ఇవ్వటానికి నిమిత్తంగా అయ్యారు.అందువలనే విశ్వం యొక్క సర్వాత్మల ఎదురుగా శ్రేష్ఠ ఆశాదీపాలు. సర్వుల కోరికలను పూర్తి చేసే బాబా సమాన కామధేనువులు అంటే కోరికలను పూర్తి చేసేవారు. ప్రతి ఆత్మకు ఇచ్ఛా మాత్రం అవిద్యా అంటే కోరికంటే ఏమిటో తెలియని స్థితిని ఎలా అనుభవం చేయిస్తున్నారంటే అర్ధకల్పం అనేక జన్మలు ముక్తాత్మలకు, జీవన్ముక్తి ఆత్మలకు కూడా ఏ కోరిక ఉండదు. ఒక జన్మ యొక్క కోరికలను పూర్తి చేసేవారు కాదు కానీ అనేక జన్మల కొరకు కోరికంటే ఏమిటో తెలియని స్థితిని అనుభవం చేయించేవారు.ఎలా అయితే బాబా యొక్క సర్వ బండారా, సర్వ ఖజానాలు సదా నిండుగా , అప్రాప్తి యొక్క నామరూపాలు ఉండవో అలా బాబా సమానంగా సదా మరియు సర్వ ఖజానాలతో నిండుగా ఉండాలి.

బ్రాహ్మణాత్మ అంటే ప్రాప్తిస్వరూప ఆత్మ, సంపన్నఆత్మ. ఎలా అయితే బాబా సదా లైట్‌హౌస్, మైట్‌హౌస్‌యో అలాగే బ్రాహ్మణాత్మలు కూడా బాబా సమానంగా లైట్,మైట్ హౌస్‌లు. ప్రతి ఆత్మకు తమ గమ్యానికి చేర్చే నిమిత్తులు.ఎలా అయితే బాబా ప్రతి సంకల్పం, ప్రతి మాట, ప్రతి కర్మ ద్వారా దాత, వరదాతయో అలాగే బ్రాహ్మణాత్మలు కూడా దాత, మాస్టర్ వరదాతలు. ఇలా

Created by Universal Document Converter

బ్రాహ్మణజీవితం యొక్క చిత్రాలేనా? ఏదైనా చిత్రం తయారుచేసేటప్పుడు దానిలో అన్ని విశేషతలు చూపిస్తారు కదా! ఇలా వర్తమాన సమయం యొక్క బ్రాహ్మణజీవితం యొక్క చిత్రం యొక్క విశేషతలు మీలో నింపుకున్నారా? మీరు గొప్ప చిత్రకారులు మీ చిత్రాన్ని కూడా తయారు చేసుకుంటున్నారు. మీ చిత్రం తయారవుతూనే విశ్వం యొక్క చిత్రం తయారవుతూ ఉంటుంది. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా!

కొంతమంది అడుగుతారు కదా, క్రొత్త ప్రపంచంలో ఏమి ఉంటాయి? అని. క్రొత్త ప్రపంచం యొక్క చిత్రమే మీరు. మీ జీవితంతో భవిష్యత్తు స్పష్టం అవుతుంది. ఈ సమయంలో కూడా మీ చిత్రంలో చూసుకోండి, ఎవరైనా చూసినా సదాకాలికంగా ప్రసన్నచిత్తులు అవ్వాలి సదా అటువంటి చిత్రం తయారయ్యిందా అని. ఎవరైనా కొద్దిగా అయినా అశాంతి యొక్క అలతో ఉన్నవారు మీ చిత్రాన్ని చూసి అశాంతిని మర్చిపోవాలి, శాంతి యొక్క అలలలో తేలియాడాలి. అప్రాప్తిస్వరూపులు స్వతహాగానే ప్రాప్తిని అనుభవం చేసుకోవాలి. బికారీగా అయి వచ్చినవారు నిండుగా అయి వెళ్ళాలి. మీ నవ్వుతూ ఉండే మూర్తి  చూసి మనస్సు యొక్క లేదా కళ్ళ యొక్క ఏడుపు మర్చిపోయి నవ్వటం నేర్చుకోవాలి. మీరు కూడా బాబాని నవ్వటం నేర్పించారు అంటారు కదా! మీ పనే దు:ఖం నుండి  విడిపించటం మరియు నవ్వటం నేర్పించటం.  ఇటువంటి చిత్రమే బ్రాహ్మణజీవితం. సదా ఇది స్మృతిలో ఉంచుకోండి ,మేము ఆవిధమైన ఆధారమూర్తులం, పునాది అని. వృక్షం యొక్క చిత్రంలో చూడండి, బ్రాహ్మణులు ఎక్కడ కూర్చున్నారు? పునాది వద్ద కూర్చున్నారు కదా! బ్రాహ్మణుల పునాది గట్టిగా ఉంటే అర్ధకల్పం అచంచలంగా, అఢోల్‌గా ఉంటారు. మీరు సాధారణాత్మలు కాదు, ఆధారమూర్తులు, పునాది.

ఈ సమయంలో మీ యొక్క సంపూర్ణస్థితి సత్యయుగం యొక్క 16 కళాసంపూర్ణస్థితికి ఆధారం. ఇప్పటి ఒకే మతం అక్కడి ఒకే రాజ్యానికి ఆధారం. ఇక్కడి సర్వఖజానాల సంపన్నత - జ్ఞానం, గుణాలు, శక్తులు, సర్వఖజానాల సంపన్నత అక్కడి సంపన్నతకి ఆధారం. ఇక్కడి దేహాకర్షణకు అతీతస్థితి అక్కడ తనవు యొక్క ఆరోగ్య ప్రాప్తికి ఆధారం. అశరీరీస్థితి అనేది నిరోగస్థితికి మరియు దీర్ఘాఆయుషుకి ఆధారం. ఇక్కడి నిశ్చింతాచక్రవర్తి యొక్క జీవితం అక్కడ ప్రతి ఘడియ మజాగా ఉండే జీవితానికి ఆధారం అవుతుంది. ఒక బాబా తప్ప మరెవ్వరు  లేరు అనే అఖండ, స్థిర సాధన అక్కడి అఖండ,తరగని, నిర్విఘ్న సాధనాల ప్రాప్తికి ఆధారం అవుతుంది. ఇక్కడి చిన్న సంసారం తల్లి, తండ్రి (బాప్‌దాదా) మరియు సోదరి, సోదరులు అక్కడి చిన్న సంసారానికి ఆధారం అవుతుంది. ఇక్కడి ఒకే తల్లి, తండ్రి యొక్క సంబంధం యొక్క సంస్కారం అక్కడ కూడా ఒకే విశ్వమహారాజు మరియు మహారాణిని తల్లి, తండ్రి రూపంలో అనుభవం చేసుకుంటారు. ఇక్కడి స్నేహపూర్వక పరివారం యొక్క సంబంధం అక్కడ కూడా రాజులైనా, ప్రజలైనా కానీ ప్రజలు కూడా తమని పరివారంగా భావిస్తారు. స్నేహం యొక్క సమీపత పరివారంలో ఉంటుంది. ఎవరి కర్తవ్యం వారికి ఉంటుంది  కానీ స్నేహంతో నిండిన కర్తవ్యాలు ఉంటాయి కానీ సంకోచం మరియు భయం ఉండదు. భవిష్యత్తు యొక్క చిత్రాలు మీరే కదా! ఈ విషయాలనింనటినీ మీ చిత్రంలో పరిశీలన చేసుకోండి - ఎంత వరకు శ్రేష్టచిత్రంగా తయారయ్యాను అని లేదా ఇప్పటి వరకు రేఖలు గీస్తున్నారా?  నైపుణ్య చిత్రకారులు కదా! ప్రతి ఒక్కరు ఎంత వరకు చిత్రాన్ని తయారుచేసుకున్నారు? అని బాప్‌దాదా ఇదే చూస్తూ ఉంటారు. [illegible]

Created by Universal Document Converter

ఇలా అయ్యింది అని ఇతరులను నిందించకండి. మీ చిత్రాన్ని మీరే తయారుచేసుకోవాలి. అన్ని వస్తువులు బాప్‌దాదా నుండి లభిస్తున్నాయి, దానిలో లోపం లేదు కదా! ఇక్కడ కూడా ఆట నేర్చుకుంటున్నారు కదా, దీనిలో కావలసిన వాటిని కొని బిల్డింగ్ తయారుచేస్తున్నారు ఎంత కావాలంటే అంత తీసుకోవచ్చు. తీసుకునేవారు తీసుకోగలగాలి అంతే. తెరిచి ఉన్న బజారు, రెండు తీసుకోవాలి, నాలుగు తీసుకోవాలి అని బాప్‌దాదా లెక్కించటం లేదు. చాలా పెద్ద చిత్రాన్ని తయారుచేసారు కదా! సదా మిమ్మల్ని మీరు మేమే భవిష్యత్తు యొక్క అదృష్టం యొక్క చిత్రాలము అని అనుకోండి. ఇలా భావించి ప్రతి అడుగు వేయండి. స్నేహి అయిన కారణంగా సహయోగం కూడా లభిస్తుంది మరియు సహయోగి అయిన కారణంగా ప్రతి ఆత్మకి బాబా యొక్క సహయోగం లభిస్తుంది. కొంతమంది ఆత్మలకు ఎక్కువ సహయోగం మరియు కొందరికి తక్కువ అనేది ఉండదు. బాబా యొక్క సహయోగమైతే ప్రతి ఆత్మకు ఒకటికి కోటానుకోట్ల రెట్లు లభిస్తుంది. సహయోగి ఆత్మలు ఎవరైతే ఉన్నారో వారందరికీ బాబా యొక్క సహయోగం సదా ప్రాప్తిస్తుంది మరియు ఎంత వరకో అంత వరకు తప్పక లభిస్తుంది.బాబా యొక్క సహయోగం ఉంటే ప్రతి కార్యం జరిగే తీరుతుంది. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కూడా మరియు చేసుకుంటూ ఉండండి. ఏ కష్టం లేదు. ఎందుకంటే భాగ్యవిధాత ద్వారా భాగ్యం యొక్క ప్రాప్తి ఆధారంగా ఉంది. ఎక్కడ భాగ్యం ఉంటుందో, వరదానం ఉంటుందో అక్కడ కష్టమనేది ఉండనే ఉండదు.

ఎవరి చిత్రం అయితే చాలా బావుంటుందో వారికి మొదటి నెంబర్ తప్పక వస్తుంది. అందరు మొదటి తరగతిలోకి వచ్చేవారు కదా! మొదటి నెంబర్ అయితే ఒకరే వస్తారు కానీ మొదటి తరగతి అయితే ఉంది కదా! దేనిలో రావాలి? మొదటి తరగతి అయితే అందరి కొరకు ఉంది. బుకింగ్ చేసుకోవటం మంచిది. బాప్‌దాదా అయితే అందరికీ అవకాశం ఇస్తున్నారు, భారతవాసీయులైనా, డబల్‌విదేశీయులైనా కావచ్చు. ఎందుకంటే ఇప్పుడింకా ఫలితం ప్రకటించబడలేదు. ఫలితం ప్రకటించిన తర్వాత కూడా మంచిమంచి వారు అప్పుడప్పుడు వెళ్ళిపోతున్నారు. ఆ చోటు మీకు దొరకవచ్చు. అందువలన ఏది తీసుకోవాలన్నా ఇప్పుడు అవకాశం ఉంది. తర్వాత ఖాళీ లేదు అని బోర్డ్ పెడతారు. ఈ సీటులు నిండిపోతాయి. అందువలన బాగా ఎగరండి. పరుగుపెట్టటం కాదు, ఎగరండి, పరుగుపెట్టేవారు క్రిందే ఉండిపోతారు, ఎగిరేవారు ఎగిరిపోతారు. ఎగిరిపోండి మరియు ఎగిరింపచేయండి. మంచిది.

**నలువైపుల ఉన్న శ్రేష్టఅదృష్టం యొక్క శ్రేష్టచిత్రస్వరూప మహానాత్మలకు, సదా స్వయాన్ని విశ్వం యొక్క ఆధారమూర్తిగా అనుభవం చేసుకునే ఆత్మలకు, సదా తమ ప్రాప్తిస్వరూప అనుభూతుల ద్వారా ఇతరులకు కూడా ప్రాప్తిస్వరూప అనుభవం చేయించే శ్రేష్టాత్మలకు, సదా బాబా యొక్క స్నేహం మరియు సహయోగం యొక్క కోటానుకోట్ల అధికారాన్ని అనుభవం చేసుకునే పూజ్య బ్రాహ్మణుల నుండి దేవాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# స్మృతిలో రమణీయతను తీసుకువచ్చే యుక్తులు.....19-3-88

తమ శ్రేష్ఠకర్మల విధి ద్వారా విధానాన్ని నిర్మాణం చేసేవారు, సదా సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే పిల్లలకు ఈశ్వరీయసిద్ధాంతాల యొక్క గొప్పతనాన్ని వినిపిస్తూ విధాత అయిన బాప్‌దాదా అన్నారు :-

ఈరోజు విధాత, వరదాత అయిన బాప్‌దాదా తన యొక్క మాస్టర్ విధాత, వరదాతలైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ విధాతగా కూడా అయ్యారు మరియు వరదాతగా కూడా అయ్యారు. దీనితో పాటు బాప్‌దాదా చూస్తున్నారు - పిల్లల యొక్క కర్తవ్యం ఎంత గొప్పది! సంగమయుగి బ్రాహ్మణజీవితం ఎంత గొప్పది! బ్రాహ్మణాత్మలైన మీరు విధాత, వరదాతలతో పాటు విధి-విధాతలు కూడా. మీ యొక్క ప్రతి విధి సత్యయుగంలో ఏవిధంగా పరివర్తన అవుతుందో అది ఇంతకు ముందు చెప్పాను. ఈ సమయంలో చేసిన ప్రతి కర్మ యొక్క విధి భవిష్యత్తులో కూడా నడుస్తుంది కానీ ద్వాపరయుగం తర్వాత కూడా భక్తిమార్గంలో ఈ సమయం యొక్క శ్రేష్ఠకర్మల విధి భక్తిమార్గపు విధి అవుతుంది. పూజ్య రూపంలో కూడా ఈ సమయం యొక్క విధి జీవితం యొక్క శ్రేష్ఠవిధానం రూపంలో నడుస్తుంది మరియు పూజారి మార్గం అంటే భక్తిమార్గంలో కూడా మీ యొక్క ప్రతి విధి నీతి మరియు రీతి రూపంలో నడుస్తూ వస్తుంది. కనుక విధాత, వరదాతలు మరియు విధి - విధాతలు కూడా!

మీ మూల సిద్ధాంతం సిద్ధిని ప్రాప్తింపచేసుకునే సాధనంగా అవుతుంది. మూల సిద్ధాంతం ఏమిటంటే తండ్రి ఒక్కరే. ధర్మాత్మలు, మహానాత్మలు అనేకమంది కానీ పరమాత్మ ఒక్కరే. ఈ మూల సిద్ధాంతం ద్వారానే శ్రేష్ఠాత్మలైన మీకు బాబా ద్వారా ప్రాప్తించిన వారసత్వం సిద్ధి రూపంలో ప్రాప్తిస్తుంది. ప్రాలబ్ధం లభించడం అంటే సిద్ధిస్వరూపంగా అవ్వటం. ఎందుకంటే తండ్రి ఒక్కరే, ఇతర మహానాత్మలు లేదా ధర్మాత్మలు మీకు తండ్రి కాదు, సోదరీసోదరులు. వారసత్వం తండ్రి ద్వారా లభిస్తుంది కానీ సోదరుల ద్వారా లభించదు. ఈ ముఖ్య సిద్ధాంతం ద్వారా అర్ధకల్పం మీకు సిద్ధి ప్రాప్తిస్తుంది మరియు భక్తిలో కూడా భగవంతుడు ఒక్కడే అనే సిద్ధాంతమే సిద్ధిని పొందటానికి ఆధారమవుతుంది. భక్తి యొక్క ఆది ఆధారం కూడా ఒకే బాబా యొక్క శివలింగ రూపంలోనే ప్రారంభం అవుతుంది. దీనినే అవ్యభిచారిభక్తి అని అంటారు. భక్తిమార్గంలో కూడా తండ్రి ఒక్కరే అనే ఈ ఒక సిద్ధాంతం ద్వారానే సిద్ధి లభిస్తుంది. ఈవిధంగా మీ యొక్క మూల సిద్ధాంతాలు ఏవైతే ఉన్నాయో ఆ ఒక్కొక్క సిద్ధాంతం ద్వారా సిద్ధి ప్రాప్తిస్తూ ఉంటుంది. ఈ జీవితం యొక్క మూల సిద్ధాంతం - పవిత్రత. పవిత్రత యొక్క ఈ సిద్ధాంతం ద్వారా ఆత్మలైన మీకు భవిష్యత్తులో సిద్ధిస్వరూప రూపంలో ప్రకాశకిరీటం సదా ప్రాప్తిస్తుంది. దీనికి స్మృతిచిహ్నంగా డబల్‌కిరీటం చూపిస్తారు. మరియు భక్తిలో కూడా ఎప్పుడైతే యదార్ధంగా మరియు మనస్సుతో భక్తి చేసేవారు పవిత్రతను ముఖ్య ఆధార సిద్ధాంతంగా బావిస్తారు. పవిత్రత లేకుండా భక్తి యొక్క సిద్ధి ప్రాప్తించదు అని భావిస్తారు. ఎంత సమయం భక్తి చేస్తారో అంత సమయం అల్పకాలికంగానైనా పవిత్రతను పాటిస్తారు. పవిత్రతయే సిద్ధికి సాధనం అనే సిద్ధాంతాన్ని తప్పక నమ్ముతారు. ఇదేవిధంగా జ్ఞానం యొక్క ప్రతి సిద్ధాంతం లేదా ధారణ యొక్క మూల సిద్ధాంతాల గురించి బుద్ధితో ఆలోచించండి - ప్రతి సిద్ధాంతం సిద్ధికి ఏవిధంగా సాధనం అవుతుంది? దీని గురించి మననం

Created by Universal Document Converter

చేసే పని ఇస్తున్నాను. ఉదాహరణగా రెండింటి గురించి చెప్పాను కదా అదేవిధంగా మిగిలిన వాటి గురించి ఆలోచించండి.

మీరు విధి – విధాతగా కూడా అవుతున్నారు, సిద్ధి దాతగా కూడా అవుతున్నారు. అందువలనే భక్తులకు ఏ సిద్ధి కావాలో ఆ సిద్ధిని భిన్న భిన్న దేవతల ద్వారా పొందేటందుకు ఆయా దేవతను పూజిస్తారు. అంటే సిద్ధిదాత అయిన బాబా ద్వారా మీరు కూడా సిద్ధిదాతగా అవుతున్నారు. ఇలా స్వయాన్ని భావిస్తున్నారు కదా! ఎవరికైతే సర్వసిద్ధులు ప్రాప్తిస్తాయో వారే ఇతరులకు కూడా సిద్ధిని ఇచ్చేటందుకు నిమిత్తం కాగలరు. సిద్ధి అనేది తప్పు కాదు. ఎందుకంటే మీది రిద్ధి – సిద్ధి (మంత్రతంత్రాలు) కాదు. రిద్ధి – సిద్ధి అనేది అల్పకాలికంగా ప్రభావశాలిగా ఉంటుంది. కానీ మీది యదార్ధవిధి ద్వారా లభించే సిద్ధి. ఈశ్వరీయ విధి ద్వారా ఏ సిద్ధి ప్రాప్తిస్తుందో ఆ సిద్ధి కూడా ఈశ్వరీయసిద్ధి. ఎలా అయితే ఈశ్వరుడు అవినాశియో అలాగే ఈశ్వరీయ విధి మరియు సిద్ధి కూడా అవినాశి. రిద్ధి – సిద్ధి చూపించేవారు స్వయం కూడా అల్ప ఆత్మలు కనుక వారి సిద్ధి కూడా అల్పకాలికమైనది. కానీ మీది సిద్ధాంతం యొక్క విధి ద్వారా లభించే సిద్ధి. అందువలన అర్ధకల్పం స్వయం సిద్ధిస్వరూపంగా అవుతున్నారు మరియు మిగతా అర్ధకల్పం మీ సిద్ధాంతాల ద్వారా భక్తి ఆత్మలు శక్తిననుసరించి ఫలం యొక్క ప్రాప్తి లేదా సిద్ధిని పొందుతూ వచ్చారు. ఎందుకంటే భక్తి శక్తి కూడా సమయానుసారంగా తక్కువవుతూ ఉంటుంది. సతోప్రధాన భక్తి యొక్క శక్తి భక్తి ఆత్మలకు సిద్ధి యొక్క అనుభూతిని ఈరోజుల్లో భక్తుల కంటే ఎక్కువగా చేసుకున్నారు. ఈ సమయంలో భక్తి తమోప్రధానంగా అయిపోయిన కారణంగా యదార్ధ సిద్ధాంతం లేదు, సిద్ధి కూడా లేదు.

మేము ఎవరు? అని ఇంత నషా ఉంటుందా! సదా ఈ శ్రేష్టస్వమానం యొక్క స్థితి అనే సీట్‌పై సెట్ అయ్యి ఉంటున్నారా? ఎంత ఉన్నతమైన స్థితి ఇది! ఎప్పుడైతే ఈ స్థితి అనే సీట్‌పై సెట్ అయ్యి ఉంటారో ఇక మాటిమాటికి అప్‌సెట్ (అలజడి) అవ్వరు. విధి – విధాత మరియు సిద్ధిదాత అంటే ఇది ఎంత ఉన్నతమైన పొజిషన్! ఎప్పుడైతే ఈ పొజిషన్‌లో స్థితులవుతారో ఇక మాయ అపోజిషన్ చేయదు (వ్యతిరేకించదు). సదా రక్షణగా ఉంటారు. అప్‌సెట్ అవ్వటానికి కారణం ఏమిటంటే – మీ శ్రేష్టస్థితి అనే సీట్ నుండి సాధారణ స్థితిలోకి వచ్చేస్తున్నారు. స్మృతిలో ఉండటం, సేవ చేయటం అనేది ఒక సాధారణ దినచర్యగా అయిపోతుంది. కానీ స్మృతిలో కూర్చున్నప్పుడు మీ యొక్క ఏదోక శ్రేష్టస్వమానమనే సీట్‌పై కూర్చోండి. మంచం మీద నుంచి లేవగానే లేదా రోజంతా స్మృతి స్థానంలో అంటే యోగం గదిలో లేదా బాబా గదిలో కూర్చోవటమే కాదు.

శరీరానికి యోగ్యమైన స్థానాన్ని ఎలాగైతే ఇస్తున్నారో అలాగే బుద్ధికి స్థితి అనే స్థానం ఇవ్వండి. బుద్ధికి మంచి స్థానాన్ని ఇచ్చారా? అని మొదట పరిశీలించుకోండి. ఈ సీట్ ద్వారా ఈశ్వరీయనషా స్వతహాగానే వస్తుంది. ఈరోజుల్లో కూడా కుర్చీ యొక్క నషా అని అంటారు కదా! మీకైతే మీ శ్రేష్టస్థితియే శ్రేష్ట ఆసనం. అప్పుడప్పుడు మాస్టర్ బీజరూపస్థితి అనే స్థానంలో సీట్‌పై సెట్ అవ్వండి. అప్పుడప్పుడు అవ్యక్తఫరిస్తా అనే సీట్‌పై సెట్ అవ్వండి. అప్పుడప్పుడు విశ్వకళ్యాణకారి స్థితి అనే సీట్‌పై సెట్ అవ్వండి. ఇలా ప్రతి రోజు రకరకాల స్థితులు అనే ఆసనంపై లేదా సీట్‌పై సెట్ అయి కూర్చోండి.

Created by Universal Document Converter

ఒకవేళ ఎవరికైనా సీట్‌లో సెట్ అవ్వకపోతే మాటిమాటికి కదులుతూ ఉంటారు కదా - అప్పుడప్పుడు ఇలా, అప్పుడప్పుడు అలా కదులుతూ ఉంటారు. అలాగే ఇక్కడ కూడా బుద్ధి అలజడిలోకి ఎప్పుడు వస్తుందంటే, సీట్‌పై సెట్ అవ్వలేనప్పుడే. మేము ఇటువంటి వాళ్ళం, అటువంటి వాళ్ళం అని అందరికీ తెలుసు. మీరెవరు? అని ఇప్పుడు అడిగినా కానీ చాలా పెద్ద జాబితా తీస్తారు. కానీ మీరు ఏదైతే తెలుసుకున్నారో ఆవిధంగా ప్రతి సమయం స్వయాన్ని భావించండి. కేవలం తెలుసుకోవటంకాదు, భావించండి. ఎందుకంటే తెలుసుకోవటం ద్వారా నేను ఫలానా అని సూక్ష్మంగా సంతోషం ఉంటుంది కానీ భావించటం ద్వారా శక్తి వస్తుంది మరియు భావించి నడవటం ద్వారా నషా ఉంటుంది. ఏ పదవిలో ఉన్నవారైనా వారి సీట్లో సెట్ అయి ఉన్నంతసేపు వారికి ఆ పదవి యొక్క శక్తి ఉంటుంది కదా! సీట్ నుండి సాధారణస్థానానికి వచ్చేసినప్పుడు సంతోషం ఉంటుంది కానీ శక్తి ఉండదు. కనుక తెలుసుకుంటున్నారు కానీ ఆవిధంగా భావించి నడవండి. సీట్‌పై సెట్ అయి ఉన్నానా లేదా సాధారణస్థితికి క్రిందికి వచ్చేసానా? అని మాటిమాటికీ మిమ్మల్ని మీరు అడగండి లేదా పరిశీలించుకోండి.ఇతరులకు సిద్ధినిచ్చే వారు స్వయం యొక్క ప్రతి సంకల్పం, ప్రతి కర్మలో తప్పక సిద్ధిస్వరూపంగా ఉంటారు, దాతలుగా ఉంటారు. ఎంత పురుషార్ధం చేస్తున్నామో లేదా శ్రమ చేస్తున్నామో అంత సిద్ధి కనిపించటంలేదు లేదా యోగంలో స్మృతి యొక్క అభ్యాసం ఎంత చేస్తున్నామో అంత సిద్ధి అనుభవం అవ్వటంలేదు అని సిద్ధిదాత అయిన వారు ఎప్పుడూ అనరు. ఇలా అవుతుంది అంటే సీట్‌పై సెట్ అయిన విధి యదార్ధంగా లేదు అని అర్ధం అవుతుంది.

ఇది మనోహర జ్ఞానం, మనోహర అనుభూతి స్వతహాగానే బద్ధకాన్ని పోగొడుతుంది. మామూలుగా అయితే నిద్ర రాదు కానీ యోగంలో తప్పకుండా నిద్ర వచ్చేస్తుంది అని కొంతమంది అంటారు కదా! ఎందుకలా జరుగుతుంది? అది అలసట కాదు; మనోహర పద్ధతిలో మరియు స్వతహాగా బుద్ధిని సీట్‌పై సెట్ చేయటంలేదు. కేవలం ఒకే రూపంతో కాదు, రకరకాల రూపాలతో బుద్ధిని సెట్ చేయండి. ఒకే వస్తువుని రకరకాల రూపాలుగా మార్చి ఉపయోగించుకుంటే మనస్సు ఆనందంగా ఉంటుంది. ఎంత గొప్ప వస్తువైనా కానీ ఒకే వస్తువుని మాటిమాటికి తింటూ, చూస్తూ ఉంటే ఏమౌతుంది? అలాగే బీజరూపిగా అవ్వండి కానీ అప్పుడప్పుడు లైట్‌హౌస్ రూపంలో, అప్పుడప్పుడు మైట్‌హౌస్ రూపంలో, అప్పుడప్పుడు వృక్షంపై బీజం రూపంలో, అప్పుడప్పుడు సృష్టిచక్రం టాప్‌పై నిల్చుని అందరికీ శక్తినివ్వండి. రకరకాల బిరుదులు ఏవైతే లభిస్తున్నాయో రోజూ ఆ రకరకాల బిరుదులను అనుభవం చేసుకోండి. అప్పుడప్పుడు కంటి రత్నాలుగా అయి బాబా యొక్క నయనాలలో ఇమిడి ఉన్నాను అనే స్వరూపాన్ని అనుభవం చేసుకోండి. అప్పుడప్పుడు మస్తకమణి అయి, అప్పుడప్పుడు హృదయసింహాసనాధికారి... ఇలా రకరకాల స్వరూపాలను అనుభవం చేసుకోండి. బిన్నవిభిన్నంగా అనుభవం చేసుకుంటే మనోహరంగా అనిపిస్తుంది. బాప్‌దాదా రోజూ మరళీలో రకరకాల బిరుదులు ఇస్తారు; ఎందుకు ఇస్తారు? ఆ సీట్‌పై సెట్ అయిపోండి మరియు మధ్యమధ్యలో తప్పక పరిశీలన చేసుకుంటూ ఉండండి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - మర్చిపోతున్నారు. 6 గంటలు, 8 గంటలు గడిపేస్తున్నారు తర్వాత ఆలోచిస్తారు. అందువలన సగం రోజు గడిచిపోయింది అని ఉదాశీనం అయిపోతున్నారు. ఎప్పుడైనా కానీ విధి విధాత మరియు సిద్ధి దాతగా అయి విశ్వాత్మల కళ్యాణం చేయగల స్వతహా అభ్యాసం అయిపోవాలి. అర్ధమైందా! మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న సేవ యొక్క ఉత్సాహ,ఉల్లాసాలలో ఉండేవారందరికీ, సదా ఒకే బాబా యొక్క స్నేహంలో లీనమై ఉండేవారికి, సదా ప్రతి కర్మలో శ్రేష్టవిధి ద్వారా సిద్ధిని అనుభవం చేసుకునేవారికి, సదా స్వయాన్ని విశ్వకళ్యాణకారిగా అనుభవం చేసుకుని ప్రతి సంకల్పం ద్వారా, మాట ద్వారా శ్రేష్టకళ్యాణం యొక్క భావన మరియు శ్రేష్టకామన ద్వారా సేవలో బిజీగా ఉండేవారికి, ఇలా బాబా సమానంగా సదా అలసిపోని సేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మనోభిరాముడైన బాబా యొక్క హృదయసింహాసనాన్ని జయించిన మనస్సుకి ప్రియమైన పిల్లల యొక్క గుర్తులు.....23-3-88

శ్రేష్టకర్మల యొక్క గతిని చెప్పే మనోభిరాముడైన బాప్‌దాదా తన మనస్సుకి ప్రియమైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు మనోభిరాముడైన బాబా తన మనస్సుకి ప్రియమైన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. మనోభిరాముడైన బాబా ప్రతి ఒక మనస్సుకి ప్రియమైన వారి యొక్క అంటే ఎవరి మనస్సులో సదా మనోభిరాముని యొక్క స్మృతి అనే మధురపాట స్వతహాగానే మ్రోగుతూ ఉంటుందో అటువంటి ప్రియులు మనోభిరాముడైన బాబా యొక్క మనస్సుని తమ స్నేహమనే పాటతో గెలుచుకునేవారు. మనోభిరాముడైన బాబా కూడా అటువంటి పిల్లల గుణాలను పాడతారు. బాబా హృదయాన్ని జయించిన వారు స్వతహాగానే మాయను, విశ్వాన్ని కూడా జయించగలరు. హద్దులోని రాజ్యసంహాసనాన్ని గెలుచుకోవటం అంటే సింహాసనాధికారిగా అవ్వటం. అలాగే ఎవరైతే బాబా యొక్క హృదయసింహాసనాన్ని గెలుచుకంటారో వారు స్వతహాగానే సదా సింహాసనాధికారిగా ఉంటారు. వారి హృదయంలో సదా బాబా ఉంటారు మరియు బాబా హృదయంలో ఆవిధమైన విజయీపిల్లలు ఉంటారు.ఇలా హృదయాన్ని జయించిన పిల్లలు శ్వాస, శ్వాసలో అంటే ప్రతి సెకను బాబా మరియు సేవ తప్ప మరే పాట పాడరు. సదా ఒకే పాట పాడతారు, నా బాబా మరియు నేను బాబా వాడిని. అటువంటి వారినే మనోభిరాముడైన బాబా యొక్క హృదయసింహాసనాన్ని గెలుచుకున్న ప్రియమైన పిల్లలు అని అంటారు.

బాప్‌దాదా ప్రతి ఒక ప్రియపిల్లల మధురపాట వింటూ ఉంటారు, రకరకాల పాటలు పాడుతున్నారా లేదా ఒకే పాట పాడుతున్నారా?అని. అప్పుడప్పుడు కొంతమంది తమ బలహీనతల యొక్క పాట కూడా పాడుతున్నారు మరియు అప్పుడప్పుడు బాబా పాట పాడడానికి బదులు తమ పాటను కూడా పాడుతున్నారు. బాబా యొక్క మహిమతో పాటు తమ మహిమ కూడా చేసుకుంటున్నారు. బాబాలోనే మీరు అంటే బాబా యొక్క మహిమలోనే మీ మహిమ ఉండనే ఉంది. యదార్థమైన పాట అంటే బాబా యొక్క పాట పాడటమే శ్రేష్టమైన పాట. హృదయసింహాసనాన్ని జయించిన పిల్లల యొక్క ప్రతి అడుగులో, దృష్టిలో, మాటలో, సంబంధ, సంపర్కంలో ప్రతి ఒక్కరికీ బాబాయే కనిపిస్తారు. వారు వారిది కానీ శక్తుల స్నేహపూర్వక

Created by Universal Document Converter

మాట స్వతహాగానే బాబాని ప్రత్యక్షం చేస్తుంది. ఈ మాటలు ఈ ఆత్మవి కాదు, కానీ శ్రేష్ట అధికారి అంటే సర్వశక్తివంతుని మాటలు అని. వారి దృష్టి యొక్క ఆత్మీయత ఆత్మలకు బాబా యొక్క అనుభూతిని చేయిస్తుంది, వారి అడుగు పరమాత్మ శ్రేష్టమతం అనే అడుగులో ఉంటుంది, వీరు సాధారణవ్యక్తి కాదు కానీ అవ్యక్తఫరిస్తాలు ఇటువంటి అనుభూతి చేయించేవారినే మనస్సుని జయించి జగత్తుని జయించినవారు అని అంటారు.

వాణీతో అనుభవం చేయించటం అనేది సాధారణమైనవిధి. వాణీ ద్వారా ప్రభావం వేసేవారు ప్రపంచంలో కూడా అనేకమంది ఉన్నారు కానీ మీ మాట యొక్క విశేషత ఏమిటంటే, మీ మాట బాబాతో సంబంధం జోడించే అమూల్య అనుభవం చేయిస్తుంది. మీ యొక్క మాట బాబా యొక్క స్మృతి ఇప్పించాలి, బాబాని ప్రత్యక్షం చేసే సిద్ధి ఆత్మలకు సద్గతి యొక్క మార్గం చూపించాలి. ఇది అతీతస్థితి. ఒకవేళ మీ మహిమ చేస్తే చాలా బాగా చెప్తున్నారు, మాట్లాడే కళ ఉంది మరియు అధికారంతో మాట్లాడుతున్నారు అంటారు ఇలాంటి మహిమైతే ఇతరాత్మలకు కూడా జరుగుతుంది కానీ మీ మాట బాబా యొక్క మహిమను అనుభవం చేయించాలి. ఈ విశేషతయే ప్రత్యక్షతా యొక్క పరదా తెరవటానికి సాధనం. ఎవరి హృదయంలో అయితే సదా మనోభిరాముడు ఉంటారో వారి నోటి ద్వారా కూడా మనస్సు యొక్క ధ్వని మనోభిరాముడుని స్వతహాగానే ప్రత్యక్షం చేస్తారు. ప్రతి అడుగులో, మాటలో నా ద్వారా బాబా యొక్క ప్రత్యక్షత జరుగుతుందా! అని. నా మాటలు బాబాతో సంబంధం జోడించేవిగా ఉన్నాయా? అని పరిశీలన చేసుకోండి. ఎందుకంటే ఇప్పుడు అంతిమసేవ యొక్క పాత్ర ఏమిటంటే, ప్రత్యక్షత యొక్క జెండా ఎగరవేయటం. నా ప్రతి కర్మ శ్రేష్టకర్మ యొక్క గతి చెప్పే బాబాని ప్రత్యక్షం చేసేదిగా ఉందా? అని చూసుకోండి. ఎవరి హృదయంలో సదా బాబా ఉంటారో వారు స్వతహాగానే సన్ షోజ్ ఫాదర్ అంటే తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలుగా సమీప అంటే సమాన పిల్లలుగా ఉంటారు.

నలువైపుల ఇప్పుడు మా బాబా అనే ఈ ధ్వని ప్రతిధ్వనించాలి. బ్రహ్మాకుమారీల బాబా కాదు, మా బాబా అని. ఎప్పుడైతే ఈ ధ్వని ప్రతిధ్వనిస్తుందో అప్పుడే స్వీట్‌హోమ్ అంటే పరంధామం యొక్క ద్వారాలు తెరుచుకుంటుంది. ఎందుకంటే ఎప్పుడైతే మా బాబా అని అన్నారో అప్పుడు ముక్తి యొక్క వారసత్వం లభించింది మరియు మీరు బాబాతో పాటు పెళ్ళికూతురులై వెళ్తారు కానీ అందరు తిరిగి వెళ్ళవలసిందే, తీసుకువెళ్ళవలసిందే, మా బాబా వచ్చేసారు - అనే ఈ మాట కనీసం చెవుల తో వినే, బుద్ధి ద్వారా తెలుసుకునే అధికారి అవ్వాలి, ఎవరు వంచితంగా మిగిలిపోకూడదు. విశ్వానికి తండ్రి, విశ్వాత్మలకు బిందువైనా ఇవ్వాలి కదా! మీరైతే సాగరాన్ని సొంతం చేసుకున్నారు, వారు ఒక బిందువు కోసం దాహంతో ఉన్నారు. వారికి బిందువు ఇస్తారు కదా! దీని కొరకు ఏమి చేయాల్సి ఉంటుంది? ప్రతి అడుగు, ప్రతి మాట బాబాని ప్రత్యక్షం చేసేదిగా ఉండాలి అప్పుడే ఈ ధ్వని వ్యాపిస్తుంది. ఇలా బాబాని ప్రత్యక్షం చేసే పిల్లలనే మనోభిరాముని యొక్క ప్రియమైన పిల్లలు అని అంటారు. వారి మనస్సులో ఒకే బాబా యొక్క పాట మ్రోగుతుంది ఇలా ప్రియమైనవారిగా అయ్యారా?

ఒకే పాట పాడండి, రెండవ పాట స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. కేవలం రెండు మాటలలో శుభవార్త వినిపించండి - ఓ.కె. ఆత్మికసంభాషణ చేయండి. మరియు ఇక ఏ పాట పాడటానికి సమయం ఇవ్వకండి, తీసుకోకండి. శుభవార్త వినిపించటంలో సమయము పట్టదు

Created by Universal Document Converter

కానీ రామకథ వినిపించటంలో సమయం పడుతుంది. బాప్‌దాదా ఇలాంటి విషయాలను రామకథ అంటారు, కృష్ణకథ అనరు. అది 14 కళల వారి కథ, 16 కళల వారిది కాదు. రామకథ చెప్పేవారు కాదు కదా?

ఇప్పుడు చాలా సేవ మిగిలిఉంది.ఇప్పుడు చేసిందేమిటి? ఆలోచించండి, 550 కోట్ల ఆత్మలు ఉన్నారు, వారికి తక్కువలో తక్కువ ఒక బిందువే ఇవ్వండి కానీ ఇవ్వాల్సిందే కదా! వారు మీ భక్తులైనా, ప్రజలైనా కానీ ఒక బిందువైతే ఇవ్వవలసిందే. దేవతగా అవ్వాలన్నా కూడా ఇవ్వవలసిందే. భక్తిలో దేవతగా అయ్యి పూజింపబడతారు కదా! ఇచ్చినప్పుడే దేవత అని భావించి పూజిస్తారు. ఏదోక ప్రాప్తి లభించినప్పుడే ప్రజలు కూడా దేవతగా అంగీకరిస్తారు. మీరు తల్లి, తండ్రి అని మామూలుగా ఒప్పుసుకుంటారు? మీరు రాజులు కూడా తల్లి, తండ్రి కూడా! రెండు రకాలుగా కూడా దాత యొక్క పిల్లలు దాతగా అయ్యి ఇవ్వాలి కానీ ఇస్తూ దాత యొక్క స్మృతి ఇప్పించాలి. ఏమి చేయాలో అర్థమైందా? విదేశంలో మరియు దేశంలో చాలా సేవాకేంద్రాలు తెరిచాము,చాలా సేవ అయిపోయింది అని అనుకోకండి. కానీ దయాహృదయుడైన బాబా పిల్లలు కదా! దాహంతో, భ్రమిస్తూ ఉండే మీ సోదరీ,సోదరులపై దయ చూపించాలి, ఎవరు నిందించకూడదు.

విదేశం నుండి కూడా చాలా మంది ప్రేయసీలు వచ్చారు. చాలా మంది వచ్చినప్పుడు పంచాల్సి ఉంటుంది కదా! సమయం కూడా పంచాల్సి వస్తుంది. రాత్రిని కూడా పగలుగా చేసేసుకుంటున్నారు. ఇంకా ఏం చేస్తారు? దీనిలో కూడా మహాదాని అవ్వండి. బాబా యొక్క స్నేహమనేది మనం నెంబర్‌వారీగా ఉన్నా నెంబర్‌వన్‌గా ఉంటుంది. నాపై బాబాకి ప్రేమ తక్కువ, కొందరిపై ఎక్కువ ఇలా ఎప్పుడు కూడా అనుకోకండి. అందరిపైన ఎక్కువగానే ఉంటుంది. నోటి యొక్క మాటలలో అయితే అప్పుడప్పుడు కొంతమందితో ఎక్కువ మాటలు మాట్లాడతారు, అప్పుడప్పుడు తక్కువగా కూడా మాట్లాడతారు కానీ మనస్సు యొక్క ప్రేమ అనేది మాటలతో పంచిపెట్టేది కాదు. బాబా దృష్టిలో ప్రతి బిడ్డ నెంబర్‌వన్. ఇప్పుడు నెంబర్‌లు ఎక్కడ ప్రకటితం అయ్యాయి? నెంబర్ ప్రకటితం అయ్యేవరకు అందరూ నెంబర్‌వనే. ఎవరైనా కానీ నెంబర్‌వన్ అవ్వవచ్చు. చెప్పాను కదా , నెంబర్‌వన్ అయితే బ్రహ్మాబాబా. కానీ మొదటి తరగతి అంటే బాబాతో పాటు మొదటి నెంబర్‌వన్‌లోకి రావటం. వారిని కూడా నెంబర్‌వన్ అని అంటారు. ఎప్పటి వరకు అంతిమ ఫలితం ప్రకటితం అవ్వదో అంత వరకు వర్తమాన సమయానుసారం ఈ ఆత్మ చివరి నెంబర్ అని బాప్‌దాదాకి తెలిసినా కానీ చివరి వారిగా భావించరు.ఎప్పుడైనా కానీ చివర నుండి మొదటిగా అయ్యే అవకాశం ఉంది. అప్పుడప్పుడు ఏమౌతుంది అంటే వేగంగా నడిచేవారు సమయం దగ్గరికి వచ్చేసరికి అలసిపోతున్నారు, మరియు ఎవరైతే నెమ్మది,నెమ్మదిగా నడుస్తారో వారు ఎక్కడ ఆగరు, పద్ధతిగా నడుస్తారు. వారు ఆగిపోతారు మరియు వారు చేరిపోతారు.. అందువలనే ఇప్పుడు బాబా దృష్టిలో అందరు నెంబర్‌వన్. ఫలితం ప్రకటించిన తర్వాత అప్పుడు వీరు మొదటవారు, వీరు చివరివారు అని అంటారు. ఇప్పుడు అనటంలేదు. అందువలన స్వయంపై నిశ్చయం ఎగరుతూ ఉండండి.

బాప్‌దాదాకి అయితే అందరూ ముందుకు ఎగరాలి అని మనస్పూర్వక ప్రేమ ఉంటుంది. ఎప్పుడైనా ఎవరితోనైనా రెండు మాటలు తక్కువ మాట్లాడితే తక్కువ ప్రేమ ఉన్నట్లు కాదు. ఆ

Created by Universal Document Converter

రెండు మాటలలోనైనా బాబా ప్రేమ యొక్క శ్రేష్ఠ కామనలు సదా నిండి ఉంటాయి. రెండు మాటలు అయినా ఎగురుతూ వెళ్ళండి అని చెప్తాయి.ఆ మాటల్లో కూడా ప్రేమ సాగరం నిండి ఉంది. బాబా నన్నే ఎక్కువ ప్రేమిస్తారు అని ఎవరు అనడానికి సరిపోరు. ఒకవేళ ఎవరైనా అంటే నన్ను మీకంటే ఎక్కువ ప్రేమిస్తారు అని చెప్పండి. బాబా కూడా నిజంగా అలాగే ప్రేమిస్తారు కూడా, ఏదో మామూలుగా చెప్పటం లేదు. ఏదో మీ మనస్సుని సంతోషం పెట్టడానికి చెప్పటం లేదు. ఎందుకంటే బాబాకి తెలుసు - ఎంతగానో భ్రమించి, అలసిపోయి, అలజడి అయిపోయారు అటువంటి వారు మరలా 5000 సంవత్సరాల తర్వాత కలిసారు. బాబా వెతికి వెతికి పట్టుకున్నారు. ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర అన్ని వైపుల నుండి పట్టుకున్నారు. ఇలా వెతికి తీసుకువచ్చినవారిపై ఎంత ప్రేమ ఉంటుంది! ప్రేమ లేకపోతే వెతకనే వెతకరు. అంతే కాదు, సాగరుని దగ్గర ప్రేమ లోటా ఏమిటి? ప్రతి ఒక్క బిడ్డకి ఎంత మనస్పూర్వకమైన ప్రేమ ఉందో మనోభిరామునికే తెలుసు. ఏమైనా కానీ ప్రేమలో అందరు పాస్ అయిపోయారు. బాబాపై ప్రేమ విషయంలో అయితే సర్టిఫికెట్ బాబా ఎప్పుడో ఇచ్చేశారు. మంచిది.

**నలువైపుల అతి స్నేహభరిత మనస్సు యొక్క పాట పాడే మనోభిరాముని యొక్క ప్రియమైన పిల్లలకు, సదా ప్రతి కర్మ ద్వారా తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలుగా అయ్యేవారికి, సదా ప్రతి మాట ద్వారా బాబాతో సంబంధం జోడించేవారికి, సదా స్వయం యొక్క ఆత్మికదృష్టి ద్వారా ఆత్మలకు బాబా యొక్క అనుభూతి చేయించేవారికి, ఇలా బాబాని ప్రత్యక్షం చేసేవారికి, బాబా యొక్క హృదయసింహాసనాన్ని జయించి మాయను, విశ్వాన్ని జయించే పిల్లలకు మనోభిరాముడైన బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సర్వశ్రేష్ఠ సితార సఫలతాసితార......27-3-88

**పిల్లలందరినీ సంతోషపరిచేవారు, జ్ఞానసూర్యుడు మరియు జ్ఞానచంద్రుడు అయిన బాప్‌దాదా తన యొక్క అదృష్ట మరియు ప్రియమైన జ్ఞానసితారలతో మాట్లాడుతున్నారు:-**

ఈరోజు జ్ఞానసూర్యుడు మరియు జ్ఞానచంద్రుడు అలౌకిక నక్షత్ర మండలాన్ని చూస్తున్నారు. ఇది అలౌకికమైన, విచిత్ర నక్షత్రమండలం. దీని యొక్క విశేషత కేవలం బాబా మరియు బ్రాహ్మణపిల్లలకే తెలుసు.ప్రతి ఒక్క సితార తన యొక్క మెరుపుతో ఈ విశ్వానికి వెలుగునిస్తుంది. బాప్‌దాదా ప్రతి ఒక్క సితార యొక్క విశేషతను చూస్తున్నారు. కొందరు శ్రేష్ఠభాగ్యవాన్ అదృష్టసితారలు, కొందరు బాబాకి సమీపసితారలు, మరి కొందరు దూరంగా ఉండే సితారలు. అందరూ సితారలే కానీ భిన్నభిన్న విశేషతల కారణంగా సేవలో లేదా స్వప్రాప్తిలో వేర్వేరు ఫల ప్రాప్తిని అనుభవం చేసుకుంటున్నారు. కొందరు శ్రమ చేసే సితారలు.అది కొంచెమైనా, ఎక్కువైనా కానీ ఎంతో కొంత శ్రమ చేసిన తర్వాతే ఫలప్రాప్తిని అనుభవం చేసుకుంటారు. కొందరు సదా కర్మకి ముందే సఫలత మా జన్మసిద్ధ అధికారం అని అనుభవం చేసుకుంటున్నారు.ఈ నిశ్చయం మరియు నషాతో కర్మ చేయటం వలన కర్మలో సఫలత సహజంగా అనుభవం చేసుకుంటున్నారు.

Created by Universal Document Converter

అటువంటి వారినే సఫలతాసితార అని అంటారు. అన్నింటికంటే శ్రేష్ఠమైనది - సఫలతాసితార. ఎందుకంటే సఫలతాసితార సదా జ్ఞానసూర్యుడు మరియు జ్ఞానచంద్రుని కి సమీపంగా ఉంటుంది. అందువలన శక్తిశాలిగా మరియు సఫలతకు అధికారిగా ఉంటారు. కొందరు శక్తిశాలులే కానీ సదా శక్తిశాలి కాదు. అందువలన సదా ఒకేలాంటి మెరుపు వారికి ఉండదు. భిన్న భిన్న సితారల యొక్క మెరుపు చాలా ప్రియంగా అనిపిస్తుంది. సేవ అయితే సితారలందరూ చేస్తారు కానీ సమీపసితారలు ఇతరులను కూడా సూర్యునికి మరియు చంద్రునికి సమీపంగా తీసుకువచ్చే సేవాధారిగా అవుతారు. ఇప్పుడు ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి - నేను ఎటువంటి సితారను? ప్రియసితారా? అదృష్టసితారా? సదా శక్తిశాలియేనా? శ్రమను అనుభవం చేసుకునేవారా? లేక సఫలతాసితారలేనా? జ్ఞానసూర్యుడైన బాబా సితారలందరికీ బేహద్‌శక్తిని లేదా ప్రకాశాన్ని ఇస్తారు కానీ కొందరు సమీపం మరియు దూరం కారణంగా తేడా వచ్చేస్తుంది. ఎంత సమీప సంబంధం ఉంటుందో అంత ప్రకాశం మరియు శక్తి విశేషంగా ఉంటాయి. ఎందుకంటే సమీప సితారల లక్ష్యమే సమానంగా అవ్వటం.

అందువలన బాప్‌దాదా సితారలందరికీ చేసే సైగ ఏమిటంటే ప్రియమైన మరియు అదృష్టసితారగా అయితే అందరూ అయ్యారు కానీ ఇప్పుడు మిమ్మల్ని మీరు చూసుకోండి, సదా సమీపంగా, సదా సఫలతను అనుభవం చేసుకునే సఫలతా సితారగా ఎంత వరకు అయ్యాను? అని. ఇప్పుడు రాలిపోయే సితారగా కాకూడదు, తోకచుక్కగా కూడా కాకూడదు. తోకచుక్క అని ఎవరిని అంటారంటే వారు సదా అనేకసార్లు స్వయంతో, బాబాతో లేదా నిమిత్తమైన ఆత్మలతో ఇది ఎందుకు? ఇది ఏమిటి? ఇది ఎలా?.... అని అడుగుతూను ఉంటారు. మాటిమాటికి ప్రశ్నలు అడిగేవారే తోకచుక్కలు. ఇటువంటి వారైతే కాదు కదా? సఫలతా సితారల ప్రతి కర్మలో సఫలత ఇమిడి ఉంటుంది.అటువంటి సితారలు సదా బాబాకి సమీపంగా అంటే బాబాతో పాటు ఉంటారు. విశేషతలు విన్నారా? ఇప్పుడు ఈ విశేషతలను స్వయంలో ధారణ చేసి సదా సఫలతా సితారగా అవ్వండి. ఏవిధంగా అవ్వాలో అర్థమైందా? అదృష్ట మరియు ప్రియ సితారతో పాటు సదా సఫలత యొక్క శ్రేష్ఠతను అనుభవం చేసుకోండి.

ఈరోజు అందరినీ కలుసుకోవాలి. బాప్‌దాదా ఈరోజు విశేషంగా కలుసుకోవటానికే వచ్చారు. అందరి లక్ష్యం ఇదే కదా - కలుసుకోవాలి అని. కానీ పిల్లల యొక్క అలను చూసి బాబా పిల్లలందరినీ సంతోషపరచాల్సి ఉంటుంది. ఎందుకంటే పిల్లల సంతోషమే బాబా సంతోషం. ఈరోజుల్లో అందరికీ ప్రత్యేకంగా కలుసుకోవాలని అనిపిస్తుంది అందువలన సాగరుడు కూడా ఆ అలలోకి రావల్సి వస్తుంది. ఈ సీజన్ యొక్క అల ఇది. అందువలన రథానికి కూడా విశేషశక్తినిచ్చి నడిపిస్తున్నాను. మంచిది.

**నలువైపుల ఉన్న అలౌకిక నక్షత్రమండలంలోని అలౌకిక సితారలకు, సదా విశ్వానికి వెలుగునిచ్చి అంధకారాన్ని తొలగించే మెరిసే సితారలకు, సదా బాబాకి సమీపంగా ఉండే సఫలతా సితారలకు, అనేకాత్మల భాగ్యరేఖను పరివర్తన చేసే భాగ్యవాన్ సితారలకు, జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# వాచా మరియు కర్మణా - రెండు శక్తులను జమ చేసుకునే ఈశ్వరీయ పథకం.....31-3-88

తన మనస్సు యొక్క స్నేహి పిల్లలకు బాబా సమానంగా అయ్యే సైగ చేస్తూ ఆత్మికదీపం అయిన బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు ఆత్మికదీపం తన యొక్క ఆత్మిక దీపపుపురుగులను చూస్తున్నారు. నలువైపుల ఉన్న దీపపు పురుగులు దీపానికి బలి అయిపోయారు అంటే అర్పణ అయిపోయారు. అర్పణ లేదా బలి అయ్యే దీపపు పురుగులు అనేకమంది కానీ అర్పణ అయిపోయిన తర్వాత దీపం యొక్క స్నేహంలో దీపం సమానంగా అవ్వటంలో, బలి అవ్వటంలో నెంబర్‌వారీగా ఉన్నారు. వాస్తవానికి మనస్సు యొక్క స్నేహం కారణంగానే బలి అవుతున్నారు. మనస్పూర్వక స్నేహం మరియు స్నేహంలో తేడా ఉంటుంది. స్నేహమైతే అందరికీ ఉంది, స్నేహం కారణంగానే అర్పణ అయ్యారు. మనస్పూర్వక స్నేహి ఆత్మలు బాబా మనస్సులోని విషయాలను మరియు ఆశలను తెలుసుకుంటారు కూడా మరియు పూర్తి చేస్తారు కూడా. మనస్పూర్వక స్నేహిలు మనస్సు యొక్క ఆశలను పూర్తి చేసేవారు. మనస్పూర్వక స్నేహి అనగా బాబా మనస్సులోనిది చెప్పగానే వారి మనస్సులోకి వెళ్ళిపోతుంది. మనస్సులోకి వెళ్ళింది స్వతహాగానే కర్మలోకి వస్తుంది. స్నేహి ఆత్మలకు కొన్ని మనస్సులో నిండుతాయి; కొన్ని బుద్ధిలో నిండుతాయి. మనస్సులో నిండినవి కర్మలోకి తీసుకువస్తారు, బుద్ధిలో నిండిన వాటి గురించి చేయగలమా, లేదా, చేయాల్సిందే, సమయానికి అయిపోతుందిలే... ఇలాంటి ఆలోచనలు నడుస్తాయి. అందువలన అవి ఆలోచన వరకే ఉండిపోతాయి కానీ కర్మ వరకు రావు.

ఈరోజు బాప్‌దాదా చూస్తున్నారు - అందరూ అర్పణ అయ్యేవారే. అర్పణ అవ్వకపోతే బ్రాహ్మణులుగా పిలవబడరు. బాబాపై స్నేహంతో బాబా చెప్పినది చేయటానికి అర్పణ చేయవలసి ఉంటుంది అంటే నాది అనే భావనను త్యాగం చేయాలి. నాది అనే భావనలో అభిమానాన్ని మరియు బలహీనతను రెండింటినీ త్యాగం చేయాల్సి ఉంటుంది. దీనినే బలిహారం అని అంటారు. అర్పణ అయ్యేవారు చాలామంది ఉన్నారు కానీ అర్పణ చేయటానికి ధైర్యం గల వారు నెంబర్‌వారీగా ఉన్నారు.

ఈరోజు బాప్‌దాదా విశేషంగా ఒక నెల యొక్క ఫలితం చూస్తున్నారు. ఈ సీజన్‌లో విశేషంగా బాప్‌దాదా బాబా సమానంగా అయ్యేటందుకు రకరకాల రూపాలతో ఎన్నిసార్లు సైగ చేసారు మరియు బాప్‌దాదా మనస్సు యొక్క విశేష శ్రేష్టఆశ ఇదే. ఇన్ని ఖజానాలు, వరదానాలు లభించాయి! వరదానం కొరకు పరుగుపరుగున వచ్చారు. పిల్లలు స్నేహంతో కలుసుకోవడానికి వస్తున్నారు, వరదానం తీసుకుని సంతోషపడుతున్నారు అని బాబాకి కూడా సంతోషంగా ఉంది. కానీ బాబా మనస్సులోని ఆశను పూర్తి చేసేవారు ఎవరు? బాబా ఏదైతే చెప్పారో దానిని కర్మలోకి ఎంత వరకు తీసుకువచ్చారు? మనసా, వాచా, కర్మణా - మూడింటి ఫలితం ఎంత వరకు వచ్చినట్లు భావిస్తున్నారు? శక్తిశాలి మనస్సు, సంబంధ, సంపర్కాలలోకి ఎంత వరకు వచ్చారు? కూర్చుని మీకు మీరు మననం చేసుకోవటం అనేది స్వఉన్నతి కొరకు చాలా మంచిది మరియు చేయాల్సిందే. కానీ ఏ శ్రేష్టాత్మల యొక్క మనస్సు శ్రేష్టంగా అంటే సంకల్పం శక్తిశాలిగా,

Created by Universal Document Converter

శుభభావన, శుభకామనతో ఉంటుందో ఆ మనసా శక్తికి దర్పణం ఏమిటి? దర్పణం - మాట మరియు కర్మ. అజ్ఞాని ఆత్మలకైనా, జ్ఞాని ఆత్మలకైనా ఇద్దరి సంబంధ, సంపర్కంలో మాట మరియు కర్మయే దర్పణం. ఒకవేళ మాట మరియు కర్మ శుభభావన, శుభకామన కలిగి లేకపోతే కనుక మనస్సు యొక్క శక్తి ప్రత్యక్షంగా ఎలా తెలుస్తుంది? ఎవరి మనస్సు అయితే శక్తిశాలిగా మరియు శుభంగా ఉంటుందో వారి మాట మరియు కర్మ స్వతహాగానే శక్తిశాలిగా, శుద్ధంగా ఉంటాయి మరియు శుభభావనతో ఉంటాయి. మనస్సు శక్తిశాలిగా అంటే స్మృతి శక్తి కూడా శ్రేష్టంగా ఉంటుంది, శక్తిశాలిగా ఉంటుంది, సహజయోగిగా ఉంటారు. కేవలం సహజయోగిగానే కాదు కానీ సహజ కర్మయోగిగా ఉంటారు.

బాప్‌దాదా చూసారు - స్మృతిని శక్తిశాలిగా చేసుకోవటంలో ఎక్కువమంది పిల్లలకు ధ్యాస ఉంది మరియు స్మృతిని నిరంతరం మరియు సహజంగా చేసుకోవాలనే ఉత్సాహ, ఉల్లాసాలు కూడా ఉన్నాయి. ముందుకు వెళ్తున్నారు మరియు వెళ్తూనే ఉంటారు. ఎందుకంటే బాబాపై స్నేహం చాలా ఉంది, అందువలన స్మృతి యొక్క ధ్యాస బావుంది; స్మృతికి ఆధారమే స్నేహం. బాబాతో ఆత్మికసంభాషణ చేయటంలో కూడా అందరు బావున్నారు. అప్పుడప్పుడు కళ్ళు పెద్దవి చేసి పరస్పరంలో కొంచెం కోపగించుకుంటున్నారు. పైగా నీవు ఎందుకు సరి చేయటంలేదు? అని బాబాని నిందిస్తున్నారు. కళ్ళు పెద్దవి చేసినా కానీ అవి స్నేహపూరిత ప్రియ నయనాలు. సంఘటనలోకి వచ్చినప్పుడు, కర్మలోకి వచ్చినప్పుడు, కార్యవ్యవహారంలోకి వచ్చినప్పుడు, పరివారంలోకి వచ్చినప్పుడు సంఘటనలో మాట అనగా వాచా శక్తిలో వ్యర్థం ఎక్కువగా కనిపిస్తుంది.

వాణీ శక్తి వ్యర్థంగా వెళ్తున్న కారణంగా వాణీలో బాబాని ప్రత్యక్షం చేసే మెరుపు లేదా శక్తి ఏదైతే అనుభవం అవ్వాలో అది తక్కువ అవుతుంది. విషయాలు చాలా మంచిగా అనిపిస్తున్నాయి అనటం అనేది వేరే విషయం. ఎందుకంటే బాబా చెప్పిన విషయాలు చెప్తున్నారు కనుక అవి తప్పక మంచిగా అనిపిస్తాయి. కానీ వాచాశక్తి వ్యర్థంగా వెళ్తున్న కారణంగా శక్తి జమ అవ్వటంలేదు. అందువలనే బాబాని ప్రత్యక్షత యొక్క ధ్వని ప్రతిధ్వనించడంలో ఆలశ్యమవుతుంది. సాధారణ మాటలు ఎక్కువగా ఉంటున్నాయి. అలౌకిక మాటలు, ఫరిస్తాల మాటలు ఉండాలి. ఈ సంవత్సరం దీనిపై ధ్యాస పెట్టుకోవాలి. బ్రహ్మాబాబాని చూసారు కదా - ఫరిస్తా వలె మాట్లాడేవారు, తక్కువగా మరియు మధురంగా మాట్లాడేవారు. ఏ మాటలకైతే ఫలం వస్తుందో అవే యదార్ధ మాటలు మరియు ఏ మాటలకైతే ఫలం ఉండదో అవి వ్యర్థమాటలు. కార్యవ్యవహారాల నిమిత్తం మాట్లాడవలసి వస్తుంది కానీ అప్పుడు కూడా ఎక్కువ మాట్లాడకండి. ఇప్పుడు శక్తిని జమ చేసుకోవాలి. ఎలా అయితే స్మృతి ద్వారా మనసాశక్తిని జమ చేసుకుంటున్నారో, శాంతిగా కూర్చోవటం ద్వారా సంకల్పశక్తిని జమ చేసుకుంటున్నారో అలాగే వాణీ శక్తిని కూడా జమ చేసుకోండి.

నవ్వు వచ్చే విషయం ఒకటి చెప్తున్నాను - బాప్‌దాదా యొక్క వతనంలో అందరి జమా భండారీలు ఉన్నాయి. మీ సేవాకేంద్రంలో కూడా భండారిలు (డిబ్బీ) ఉంటాయి కదా! బాబా యొక్క వతనంలో పిల్లల భండారీ ఉంది. ప్రతి ఒక్కరు రోజంతటిలో మనసా, వాచా, కర్మణా మూడు శక్తులను పొదుపు చేసుకుని జమ చేసుకునే దాని యొక్క భండారీ ఉంది. మనసాశక్తిని ఎంత జమ చేసుకున్నారు, వాచాశక్తి మరియు కర్మణా శక్తిని ఎంత జమ చేసుకున్నారో మొత్తం లెక్కాచారం అంతా ఉంటుంది. మీరు కూడా ఖర్చు మరియు పొదుపు యొక్క లెక్కలఖాతా పంపిస్తారు

Created by Universal Document Converter

కదా! బాప్‌దాదా జమ యొక్క ఈ భండారీలను చూసారు. ఫలితం ఏమి వచ్చి ఉంటుంది? జమాఖాతా ఎంత అయ్యి ఉంటుంది? ప్రతి ఒక్కరిదీ ఎవరి ఫలితం వారిది. భండారీలు అయితే చాలా బాగా నిండుగా ఉన్నాయి కానీ చిల్లర ఎక్కువగా ఉంది. చిన్న పిల్లలు భండారీలో చిల్లర జమ చేసుకుంటారు కదా, అప్పుడు ఆ బండారీ ఎంత బరువుగా ఉంటుంది! అలాగే వాచా ఫలితంలో కూడా విశేషంగా ఇదే చూసారు. ఎలా అయితే స్మృతిపై ధ్యాస ఉందో అలా వాచాపై అంత ధ్యాస లేదు. కనుక ఈ సంవత్సరం వాచా మరియు కర్మణా ఈ రెండు శక్తులను జమ చేసుకునే పథకాన్ని తయారుచేసుకోండి. ప్రభుత్వం వారు కూడా రకరకాల పద్ధతిలో పొదుపు యొక్క పథకాలను తయారుచేస్తున్నారు కదా! అదేవిధంగా ముఖ్యమైనది మనస్సు. ఇదైతే అందరికీ తెలుసు. కానీ మనస్సుతో పాటు విశేషంగా వాచా మరియు కర్మణా ఇవి సంబంధ, సంపర్కాలలో స్పష్టంగా కనిపిస్తాయి. మనస్సు అనేది గుప్తం కానీ ఇవి ప్రత్యక్షంగా కనిపించేవి. మాటను జమ చేసుకునే సాధనం – తక్కువగా మాట్లాడండి మరియు మధురంగా మాట్లాడండి, స్వమానంతో మాట్లాడండి. ఎలా అయితే బ్రహ్మాబాబా చిన్నవారిని లేదా పెద్దవారిని కూడా స్వమానం యొక్క మాటలతో తనవారిగా చేసుకున్నారు. ఈ విధితో ఎంత ముందుకు వెళ్తారో అంత త్వరగా విజయీమాల తయారవుతుంది. ఈ సంవత్సరం ఏమి చేయాలి? సేవతో పాటు విశేషంగా ఈ శక్తులను జమ చేసుకుంటూ సేవ చేయాలి.

సేవాప్లాన్స్ అయితే అందరూ చాలా మంచిగా తయారుచేశారు. నలువైపుల అంటే భారతదేశంలో అయినా, విదేశాలలో అయినా ఇప్పటి వరకు ఏ ప్లాన్‌ల ప్రకారంగా అయితే సేవ చేస్తున్నారో అది బాగా చేస్తున్నారు మరియు చేస్తారు కూడా. సేవలో ఒకరికంటే ఒకరు మంచి ఫలితాన్ని తీసుకురావటంలో శుభభావనతో ముందుకి వెళ్తున్నారో అదేవిధంగా సేవలో సంఘటిత రూపంలో సదా సంతుష్టంగా ఉండే మరియు సంతుష్టంగా చేసే విశేష సంకల్పం కూడా వెనువెంట ఉండాలి. ఎందుకంటే ఒకే సమయంలో మూడు రకాలైన సేవ వెనువెంట జరుగుతుంది. 1. మీ సంతుష్టత అంటే స్వ సేవ, 2. సంఘటనలో సంతుష్టత ఇది పరివారం యొక్క సేవ 3. ఉపన్యాసం ద్వారా లేదా ఏ విధి ద్వారానైనా విశ్వాత్మల సేవ. ఇలా ఒకే సమయంలో మూడు సేవలు జరుగుతాయి. ఏ కార్యక్రమం తయారుచేస్తున్నా కానీ ఈ మూడు సేవలు నిండి ఉండాలి. ఎలాగైతే విశ్వసేవ యొక్క ఫలితం మరియు విధి గురించి ధ్యాస ఉంచుకుంటున్నారో అదేవిధంగా రెండు సేవలు అనగా స్వయం మరియు సంఘటన కలిపి మొత్తం మూడూ నిర్విఘ్నంగా ఉండాలి. అప్పుడే సేవలో నెంబర్‌వన్ సఫలత వచ్చినట్లు. మూడు సఫలతలు వెనువెంట పొందటమే నెంబరు పొందటం. ఈ సంవత్సరం మూడు సేవలలో సఫలత వెనువెంట ఉండాలి. ఈ ధ్యాస విశేషంగా ఉండాలి, అప్పుడే ప్రత్యక్షత యొక్క నగాఢా మ్రోగుతుంది. నలువైపుల ఒక్కసారిగా నగాఢా మ్రోగాలి. ఒక మూల నగాఢా మ్రోగితే కుంభకర్ణుల చెవుల వరకు వెళ్ళటం లేదు. నలువైపుల నగాఢా మ్రోగినప్పుడే కుంభకర్ణులు మేల్కొంటారు. ఇప్పుడు ఒకరు మేల్కొంటే మరొకరు నిద్రపోతున్నారు, వారు మేల్కొంటే ఇంకొకరు నిద్రపోతున్నారు. కొంచెం మేల్కొని మంచిది, బావుంది అంటూ మరలా నిద్రపోతున్నారు. కానీ పూర్తిగా మేల్కోవాలి మరియు నోటి ద్వారా, మనస్సు ద్వారా ఓహో ప్రభూ! అని అనాలి, ముక్తి వారసత్వం తీసుకోవాలి అప్పుడు సమాప్తి అవుతుంది. మేల్కొంటేనే ముక్తి వారసత్వం తీసుకుంటారు. ఏమి చేయాలో అర్థమైంది! పొదుపు పథకాన్ని

Created by Universal Document Converter

తయారుచేయండి. మూడు సేవలు వెనువెంట చేసి సర్టిఫికెట్ తీసుకోండి. దీనిలో ఒకరికొకరు సహయోగి అవ్వండి. ఇతరుల పొదుపులోనే మీ పొదుపు ఉంటుంది.

సేవా ప్లాన్‌లో సంపర్కంలో ఎంత సమీపంగా తీసుకువస్తారో అంత ప్రత్యక్ష ఫలితం కనిపిస్తుంది. సందేశం ఇచ్చే సేవ అయితే చేస్తూ వచ్చారు మరియు చేస్తూ ఉండాలి కానీ విశేషంగా ఈ సంవత్సరం కేవలం సందేశం ఇవ్వటమే కాదు, సహయోగిగా తయారుచేయాలి. అంటే సమీప సంపర్కంలోకి తీసుకురావాలి. కేవలం ఫారం నింపటమే కాదు, ఈ సంవత్సరం ఇంకా ముందుకి వెళ్ళండి, ఫారాన్ని నింపించండి కానీ అంతటితో వదిలేయకండి, వారిని సంబంధంలోకి తీసుకురావాలి. ఎటువంటి వ్యక్తియో ఆవిధంగా వారిని సంపర్కంలోకి తీసుకువచ్చే ప్లాన్స్ తయారుచేయండి. చిన్న చిన్న కార్యక్రమాలు చేసినా కానీ ఈ లక్ష్యం పెట్టుకోండి. సహయోగి అంటే కేవలం ఒక గంటకి లేదా ఫారం నింపేటంత వరకు కాదు, సహయోగం ద్వారా వారిని సమీపంగా తీసుకురావాలి. సంబంధ సంపర్కాలలోకి తీసుకురండి. కనుక ఇక ముమ్ముందు సేవ యొక్క రూపం పరివర్తన అయిపోతుంది. మీ కోసం మీరే చేయటమే కాదు, సంబంధంలోకి వచ్చిన వారు మీ తరపున మాట్లాడతారు, మీరు కేవలం ఆశీర్వాదాలు లేదా దృష్టిని ఇవ్వవలసి ఉంటుంది. ఈరోజుల్లో శంకరాచార్యుల వారిని కుర్చీలో కూర్చోబెడుతున్నారు కదా! అదేవిధంగా మిమ్మల్ని వెండి కుర్చీలో కాదు, పూజ్య కుర్చీలో కూర్చోబెడతారు. భూమిని తయారుచేసేటందుకు వారు నిమిత్తమవుతారు మీరు కేవలం దృష్టి ద్వారా బీజం వేయవలసి ఉంటుంది. ఆశీర్వాదాల మాటలు రెండు మాట్లాడవలసి ఉంటుంది. అప్పుడే ప్రత్యక్షత జరుగుతుంది. మీలో బాబా కనిపిస్తారు. బాబా నుండి దృష్టి, స్నేహం యొక్క అనుభూతిని పొంది ప్రత్యక్షత యొక్క ధ్వనిని వ్యాపింపచేయటం ప్రారంభిస్తారు.

ఇప్పుడు సేవ యొక్క స్వర్ణిమ మహోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. ఇప్పుడు ఇక ఇతరులు సేవ చేస్తారు, అది చూసి మీరు హర్షిస్తారు. పోప్ (క్రైస్తవ మతపెద్ద) ఏమి చేస్తారు? పెద్ద సభలో దృష్టినిచ్చి ఆశీర్వాదాల మాటలు చెప్తారు. పెద్ద ఉపన్యాసం చెప్పడానికి వేరొకరు ఉంటారు. మాకు బాబా ఈవిధంగా చెప్పారు అని మీకు అంటారు కానీ దానికి బదులుగా వీరు ఏదైతే చెప్పారో అది బాబా చెప్పినది, ఇంకెవ్వరూ లేరు అని ఇతరులు మీ గురించి చెప్తారు. నెమ్మదినెమ్మదిగా ఇటువంటి సహయోగులు తయారవుతారు. సేవాకేంద్రాలను సంభాళించేటందుకు సహయోగులు తయారయ్యారు కదా! అదేవిధంగా వేదికపై ఇతరులు మీ తరపున మాట్లాడతారు, అంతే కాదు అనుభవం చేసుకుని చెప్తారు,కేవలం మహిమ చేసేవారిగా కాదు. జ్ఞానం యొక్క గుహ్య విషయాలను స్పష్టం చేసేవారిగా, పరమాత్మ జ్ఞానాన్ని రుజువు చేయడానికి నిమిత్తమవుతారు. కానీ వారి కోసం అటువంటి వారికి స్నేహి, సహయోగిగా చేసి సంపర్కంలోకి తీసుకువస్తూ సంబంధంలోకి తీసుకురండి. కార్యక్రమం అంతటి యొక్క లక్ష్యం ఏమిటంటే మీరు మైట్ అవ్వాలి మరియు వారు మైక్ అవ్వాలి అటువంటి సహయోగులను తయారుచేయటం. ఇలా సర్వుల సహయోగం యొక్క సేవాలక్ష్యం ఏమిటంటే మైక్‌ని తయారుచేయాలి. వారు అనుభవం ఆధారంగా మీ బాబా యొక్క జ్ఞానాన్ని ప్రత్యక్షం చేయగలగాలి. ఎవరి ప్రభావం అయితే స్వతహాగానే ఇతరులపై పడుతుందో అటువంటి మైక్‌ను తయారుచేయండి. సేవాఉద్దేశం ఏమిటో అర్థమైందా! ఇన్ని కార్యక్రమాలు తయారుచేశారు, వాటి నుండి ఏ వెన్న వస్తుంది? బాగా సేవ చేయండి కానీ ఈ సంవత్సరం

Created by Universal Document Converter

సందేశం ఇవ్వటంతో పాటు దీనిని జతచేయండి. ఎవరెవరు ఇటువంటి పాత్రులో దృష్టిలో పెట్టుకోండి. మరియు వారిని సమయానుసారం రకరకాల పద్ధతులతో సంపర్కంలోకి తీసుకురండి. ఒక కార్యక్రమం చేశారు, ఆ తర్వాత రెండవది ఆ తర్వాత మూడవది ఇలా చేసుకుంటూ మొదటి కార్యక్రమంలో వచ్చిన వారిని  మూడవ కార్యక్రమం వారు రాగానే వదిలేస్తారు. దీనిలో కూడా జమ చేసుకునే శక్తిని ఉపయోగించవలసి ఉంటుంది. ప్రతి కార్యక్రమంలో జమ చేసుకుంటూ వెళ్ళండి. చివర్లో ఇలా సంబంధ సంపర్కాలల్లోకి వచ్చిన వారి మాల తయారవ్వాలి. అర్థమైందా! ఇంకా ఏమి మిగిలింది.

కలుసుకునే కార్యక్రమం మిగిలింది. ఈ సంవత్సరం బాప్‌దాదా 6 నెలల సేవాఫలితాన్ని చూడాలనుకుంటున్నారు. సేవలో ఏ ప్లాన్స్ తయారుచేసినా కానీ నలువైపుల ఒకరికొకరు సహయోగియై బాగా చుట్టు తిరగండి. చిన్న-పెద్ద అందరినీ ఉత్సాహ ఉల్లాసాలలోకి తీసుకువచ్చి మూడు రకాల సేవలలో ముందుకి తీసుకువెళ్ళండి. అందువలన బాప్‌దాదా ఈ సంవత్సరంలో రాత్రిని కూడా పగలుగా చేసేసి బాగా సేవ ఇచ్చారు. ఇప్పుడు మూడు రకాల యొక్క సేవాఫలాన్ని తినే సంవత్సరం ఇది. ఫలం వచ్చే సమయం కాదు, ఫలం తినే సమయం. ఈ సంవత్సరం ఫలం రావటం కాదు, ఫలం తినే సంవత్సరం. బాబా యొక్క అవ్యక్త శక్తి అయితే సదా తోడుగా ఉంటుంది. డ్రామా నిర్ణయాన్ని చెప్పాను. డ్రామా యొక్క నిర్ణయాన్ని అంగీకరించవలసి ఉంటుంది. బాగా సేవ చేయండి. 6 నెలలల్లోనే ఫలితం తెలిసిపోతుంది. బాబా ఆశలను పూర్తి చేసే ప్లాన్ తయారుచేయండి. ఎక్కడ చూసినా, ఎవరిని చూసినా ప్రతి ఒక్కరి సంకల్పం, మాట మరియు కర్మ బాబా ఆశాదీపాన్ని వెలిగించేదిగా ఉండాలి. మొదట మధువనంలో ఈ ఉదాహరణ చూపించండి. పొదుపు పథకం యొక్క మోడల్‌ని మొదట మధువనంలో తయారుచేయండి. మొదట బ్యాంక్‌లో జమ చేస్కోండి. మధువనం వారికి వరదానం కూడా లభించింది. మిగిలిపోయిన వారికి కూడా ఈ సంవత్సరంలో పూర్తి చేయాలి. ఎందుకంటే బాబా స్నేహం పిల్లలందరితో పాటు ఉంది. ప్రతి ఒక్క బిడ్డకి ప్రతి అడుగులో బాబా యొక్క వరదానం ఉంటుంది. మనస్ఫూర్వక ఆత్మలు ప్రతి అడుగు వేసేది వరదానాలతోనే. బాబా వరదానం కేవలం నోటితో కాదు, మనస్సుతో ఇచ్చారు. మనస్సుతో ఇచ్చిన వరదానం మనస్సుకి సంతోషాన్ని, ఉత్సాహ ఉల్లాసాలను అనుభవం చేయిస్తుంది. మనస్ఫూర్వక వరదానానికి గుర్తు ఇది. మనస్ఫూర్వక వరదానాన్ని ఎవరైతే మనస్సుతో ధారణ చేస్తారో వారి  గుర్తు  ఏమిటంటే వారు సదా సంతోషం మరియు ఉల్లాసంతో ముందుకి వెళ్తారు. ఎప్పుడూ కూడా ఏ విషయంలో కూడా అతుక్కోరు, ఆగరు, వరదానాలతో ఎగురుతూ ఉంటారు. మిగిలిన విషయాలన్నీ క్రింద ఉండిపోతాయి. ఎగిరేవారిని మార్గమధ్య దశ్యాలు ఆపలేవు.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరికీ ఎవరైతే మనస్ఫూర్వకంగా అలసిపోకుండా సేవ చేశారో అటువంటి సేవాధారులు అందరికీ ఈ సీజన్‌లో చేసిన సేవకి శుభాకాంక్షలు ఇస్తున్నాను. మధువనానికి వచ్చి మధువనం యొక్క అలంకరణ అయ్యారు. ఇలా అలంకరణ అయిన పిల్లలకు కూడా బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మరియు నిమిత్తమైన శ్రేష్ఠాత్మలకు కూడా సదా అలసిపోనివారిగా అయ్యి బాబా సమానంగా మీ సేవల ద్వారా సర్వులను తాజా చేస్తున్నందుకు శుభాకాంక్షలు ఇస్తున్నాను. మరియు ఈ రథానికి కూడా శుభాకాంక్షలు. నలువైపుల ఉన్న సేవాధారి పిల్లలకు శుభాకాంక్షలు. నిర్విఘ్నంగా అయ్యి ముందుకి వెళ్తున్నారు మరియు వెళ్తూ ఉంటారు.

Created by Universal Document Converter

దేశ విదేశాల పిల్లలందరు వచ్చినందుకు మరియు తాజా అయినందుకు కూడా శుభాకాంక్షలు. కానీ సదా తాజాగా ఉండాలి, కేవలం 6 నెలల వరకే కాదు. తాజా అయ్యేటందుకు రండి, ఎందుకంటే బాబా ఖజానాపై పిల్లలకు సదా అధికారం ఉంటుంది. బాబా మరియు ఖజానాలు సదా మీ తోడుగా ఉన్నాయి మరియు ఉంటాయి కూడా. కానీ ధ్యాస పెట్టవలసిన విషయం ఏదైతే చెప్పానో దానిలో స్వయాన్ని ఉదాహరణగా తయారుచేసుకుని పరీక్షలో ఎక్కువ మార్కులు పొందాలి. ఇతరులను చూడకూడదు, స్వయాన్ని ఉదాహరణగా తయారుచేసుకోవాలి. దీనిలో ఎవరు చేస్తే వారే అర్జునులు అంటే నెంబర్‌వన్. మరలాసారి బాప్‌దాదా వచ్చినప్పుడు ఫరిస్తాల కర్మ, ఫరిస్తాల మాట, ఫరిస్తాల కర్మను ధారణ చేసేవారిగా ప్రతి ఒక్కరు కనిపించాలి. సంఘటనలో ఇటువంటి పరివర్తన కనిపించాలి. ఈ ఫరిస్తాల మాటలు, కర్మ ఎంత అలౌకికంగా ఉన్నాయో! అని ప్రతి ఒక్కరు అనుభవం చేసుకోవాలి. ఈ పరివర్తనా సమారోహాన్ని బాప్‌దాదా చూడాలనుకుంటున్నారు. రోజంతటిలో మాట్లాడే మాటలను ప్రతి ఒక్కరు రికార్డ్ చేసుకుంటే మీకు బాగా తెలుస్తుంది. పరిశీలించుకుంటే తెలుస్తుంది ఎంత వ్యర్థంగా వెళ్తున్నాయో! మనస్సులో రికార్డ్ చేసుకుని పరిశీలించుకోండి, స్థూలంగా కాదు. సాధారణ మాటలు కూడా వ్యర్థంలో జమ అవుతాయి. 4 మాటలకు బదులు 24 మాటలు మాట్లాడితే 20 మాటలు దేనిలో జమ అవుతాయి? శక్తిని జమ చేసుకోండి. అప్పుడు మీ రెండు మాటలు ఆశీర్వాదాల వలె, ఒక గంట ఉపన్యాసం చెప్పినంత పని చేస్తాయి. మంచిది.

**నలువైపుల ఉన్న బలిహారం అయిపోయే ఆత్మిక దీపపు పురుగులకు, బాబా సమానంగా అవ్వాలనే దృఢ సంకల్పంతో ముందుకి వెళ్ళే విశేషాత్మలందరికీ, సదా ఎగిరేకళతో ఏ రకమైన మార్గమధ్య దృశ్యాన్ని అయినా దాటే డబల్ లైట్ అయిన పిల్లలకు, ఆత్మిక దీపం అయిన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సఫలతకు అయస్కాంతం - కలవటం మరియు మలుచుకోవటం......11-8-88

**తన యొక్క సేవాధారి, స్నేహి పిల్లలకు స్నేహానికి బదులు ఇచ్చేటందుకు బాప్‌దాదా పిల్లల సభలోకి వచ్చి చెప్పిన మహావాక్యాలు :-**

అందరి స్నేహం, స్నేహసాగరంలో కలిసిపోయింది. ఇదేవిధంగా సదా స్నేహంలో లీనమై ఇతరులకు కూడా సదా స్నేహాన్ని అనుభూతి చేయిస్తూ ఉండండి. బాప్‌దాదా పిల్లలందరి ఆలోచనల కలయిక యొక్క సమ్మేళనం చూసి హర్షిస్తున్నారు. ఎగురుతూ వచ్చేవారికి ఎగిరేకళ యొక్క వరదానం సదా స్వతహాగానే ప్రాప్తిస్తుంది. వచ్చిన పిల్లలందరి ఉత్సాహ,ఉల్లాసాలను చూసి బాప్‌దాదా పిల్లలందరిపై స్నేహపుష్పాల వర్షాన్ని కురిపిస్తున్నారు. సంకల్పాల కలయిక మరియు బాబా సమాన సంస్కారాల కలయిక - ఈ కలయికయే బాబా యొక్క కలయిక. బాబా సమానంగా అవ్వటం అంటే ఇదే. సంకల్పాలు మరియు సంస్కారాలు కలవటమే నిర్మాణంగా అయ్యి నిమిత్తంగా అవ్వటం. సమీపంగా వస్తున్నారు మరియు వచ్చేస్తారు. సేవా సఫలత యొక్క గుర్తులు చూసి సంతోషిస్తున్నారు.

Created by Universal Document Converter

స్నేహ కలయికలోకి వచ్చారు సదా స్నేహి అయ్యి స్నేహం యొక్క అల విశ్వంలో వ్యాపింపచేయటానికి. కానీ ప్రతి విషయంలో ఇంటి నుండే ఉద్దరణ ప్రారంభించాలి. మొదట స్వయం; మీ యొక్క అన్నింటికంటే ప్రియమైన ఇల్లు ఇదే అంటే మొదట స్వయంతో తర్వాత బ్రాహ్మణపరివారంతో తర్వాత విశ్వంతో. ప్రతి సంకల్పంలో స్నేహం, నిస్వార్ధమైన, సత్యమైన స్నేహం, మనస్పూర్వకమైన స్నేహం, ప్రతి సంకల్పంలో సహానుభూతి, ప్రతి సంకల్పంలో దయాహృదయం, దాత స్థితి యొక్క సంస్కారం స్వతహాగా సంస్కారంగా అయిపోవాలి - ఇదే స్నేహ కలయిక, సంకల్ప కలయిక, అభిప్రాయాల కలయిక, సంస్కారాల కలయిక. సర్వుల సహయోగం యొక్క కార్యానికి ముందు సదా సర్వశ్రేష్ట బ్రాహ్మణాత్మల సహయోగం విశ్వాన్ని సహయోగిగా సహజంగా మరియు స్వతహాగా తయారుచేసేస్తుంది. అందువలన సఫలత సమీపంగా వస్తుంది. కలవటం మరియు మలచుకోవటం - ఇవే సఫలతకు అయస్కాంతం. ఈ అయస్కాంతానికి సర్వాత్మలు చాలా సహజంగా ఆకర్షితం అయ్యి రావల్సిందే.

మీటింగ్‌కి వచ్చిన పిల్లలకు కూడా బాప్‌దాదా స్నేహం యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. సమీపంగా ఉన్నారు మరియు సదా సమీపంగా ఉంటారు. కేవలం బాబాకే కాదు కానీ పరస్పరం కూడా సమీపంగా ఉండే దృశ్యాన్ని బాప్‌దాదాకి చూపించారు. విశ్వానికి చూపించే ముందు బాప్‌దాదా చూశారు. ఇక ముందు వచ్చే పిల్లలందరు మీ కర్మను చూసి ఏ కర్మ చేయాలి, ఎలా ఉండాలి అనేది సహజంగా అర్ధం చేసుకుంటారు. మీ కర్మయే కర్మ చేసే పద్ధతి.

ప్లాన్స్ అందరు బాగా తయారుచేసారు. ఎలా అయితే ఈ కార్యం ప్రారంభమవుతుందో; వర్గీకరణ సేవ చేయండి అని బాప్‌దాదా విశేషంగా సైగ చేశారు కనుక ఈ మహాకార్యంలో ఏ వర్గం మిగిలిపోకూడదు అనే లక్ష్యం పెట్టుకోండి. సమయానుసారం ఎక్కువగా చేయలేకపోయినా కానీ ఉదాహరణ తప్పక తయారవ్వాలనే ప్రయత్నం లేదా లక్ష్యం తప్పకుండా పెట్టుకోండి, తర్వాత వచ్చిన వారు ఈ కార్యాన్ని ఇంకా ముందుకి తీసుకువెళ్తారు కనుక సమయానుసారం చేస్తూ ఉండాలి. కానీ సమాప్తిని సమీపంగా తీసుకువచ్చేటందుకు సర్వుల సహయోగం కావాలి. కానీ ఇంత మొత్తం ప్రపంచంలోని ఆత్మలందరినీ ఒకే సమయంలో సంపర్కంలోకి తీసుకురాలేరు. అందువలన మీరు నిశ్చయంతో చెప్పవచ్చు - మేము సర్వాత్మలను అంటే సర్వ వర్గాల వారిని సహయోగిగా చేసాము, ఈ లక్ష్యంతో సర్వులకు చేయాలనేది పూర్తి అవుతుంది. వీరు ఏమి చేస్తున్నారో మాకు తెలియనే తెలియదు అని ఏ వర్గం వారు అనకూడదు. బీజం వేయండి. ఇక వృద్ధి అనేది సమయం ఎలా లభిస్తే అలా చేయండి. ఎలా చేయాలి? ఎంత చేయాలి? అని భారంగా అవ్వకూడదు. ఎంత జరగాలంటే అంత జరిగి తీరుతుంది. ఎంత చేసారో అంతగా సఫలతకు సమీపంగా వచ్చినట్లే. ఉదాహరణ తయారుచేయగలరు కదా?

భారతీయ ప్రభుత్వం వారిని సమీపంగా తీసుకురావాలనే శ్రేష్ట సంకల్పం పెట్టుకున్నారు. ఆ సమయం సర్వుల బుద్ధిని సమీపంగా తీసుకువస్తుంది. అందువలన బ్రాహ్మణాత్మలందరు ఈ విశేష కార్యార్ధం ప్రారంభం నుండి అంతిమం వరకు సఫలత లభించవలసిందే అనే శుద్ధ సంకల్పం కలిగి, మరియు బాబా సమానంగా తరంగాలతో వాయుమండలాన్ని తయారు చేయటం ద్వారా విజయం నిశ్చితం అనే ధృడతతో ముందుకి వెళ్ళండి. స్థూలంగా ఏదైనా పెద్ద బరువు మోయాలంటే ఏమి చేస్తారు? అందరి కలిసి సాయం పడతారు. ఒకరికొకరు ధైర్యోల్లాసాలను పెంచుకునే

Created by Universal Document Converter

మాటలు మాట్లాడతారు అదేవిధంగా ఏదైనా పెద్ద కార్యం లేదా శక్తిశాలి కార్యం చేయవలసి వస్తే మొదట ఎవరు నిమిత్తం అయినా కానీ సదా ఆ విశేష కార్యానికి సర్వుల స్నేహం మరియు సహయోగం, శక్తి యొక్క ఉత్సాహ ఉల్లాసాల యొక్క తరంగాలు కుంభకర్ణుల నిద్రను మేల్కొల్పుతాయి. ఈ కార్యంలో ఈ ధ్యాస తప్పక పెట్టుకోవాలి. విశేషంగా స్వయం మరియు బ్రాహ్మణులు మరియు విశ్వంలోని ఆత్మలందరి సహయోగం తీసుకోవటమే సఫలతకు ఆధారం. దీనిలో కొంచెం తేడా వచ్చినా సఫలతలో తేడా వస్తుంది. పిల్లలందరి ధైర్యం యొక్క మాట విని ఆ సమయంలోనే బాప్‌దాదా హర్షిస్తున్నారు మరియు విశేషంగా సంఘటన యొక్క స్నేహం కారణంగా పిల్లలకు బదులు ఇవ్వడానికి వచ్చాను. చాలా మంచిగా ఉన్నారు మరియు బాగా మంచిగా అనేకసార్లు తయారయ్యారు మరియు తయారయ్యేవారే. అందువలన డబల్ విదేశి పిల్లలు దూరం నుండే ఎవరెడీ అయ్యి ఎగరడానికి నిమిత్తమైన విశేష పిల్లలను బాప్‌దాదా తన హృదయహారంలో తనలో లీనం చేసుకుంటున్నారు.

కుమారీలు కన్నయ్యకి (శ్రీ కృష్ణుడు) చెందిన వారు. మీరు కేవలం ఒక విషయం గుర్తు ఉంచుకోవాలి - అన్నింటిలో ఒకటి అంటే ఏకీమతం, ఏకీరసం మరియు ఒకే బాబా. భారతదేశం యొక్క పిల్లలకు కూడా బాప్‌దాదా మనస్సుతో శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎటువంటి లక్ష్యం పెట్టుకున్నారో అటువంటి లక్షణాలను ప్రత్యక్షంలోకి తీసుకువస్తారు. అర్థమైందా?

Created by Universal Document Converter